అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

బుధవారం 28-6-2023

సంపుటి : 9 | సంచిక : 178 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50

షెడ్యూల్ వచ్చేసింది

అక్టోబర్ 15న భారత్, పాక్ మహా పోరు



- అక్టోబర్ 5న ఇంగ్లాండ్, కివీస్ ఢీతో వేట షురూ
- నవంబర్ 19న అహ్మదాబాద్‌లో ఫైనల్
- ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ షెడ్యూల్ విడుదల

వివరాలు 10లో..



ఈ పోరాటం న్యాయమైనది

ప్రభుత్వ భూములపై పేదోడిదే హక్కు

గుంట జాగాలో గుడిసెలు వేస్తే కేసులు.. ఎకరాలు కబ్జాలు పెడితే పట్టాలా..?

- ప్రభుత్వ ద్వంద్వ న్యాయం పనికిరాదు
- ప్రభుత్వ ఆక్రమణలపై సీఎం కేసీఆర్ శ్వేతపత్రం విడుదల చేయాలి
- ఈ పోరాటం ప్రారంభం మాత్రమే: సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు
- తుర్కయంజాల్‌లో ప్రజాసంఘాల ఐక్యపోరాట వేదిక బస్సు యాత్ర ముగింపు బహిరంగసభ

ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని.. ఆ జాగాలకు పట్టాలు ఇవ్వాలని చేస్తున్న పోరాటం న్యాయమైనదని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు అన్నారు. ప్రభుత్వ భూమిలో గుంట జాగాలో గుడిసెలు వేసుకున్న పేదోడు ఆక్రమణదారుగా,, వందల ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాపెట్టిన పెట్టుబడిదారులు నీతిమంతులుగా చిత్రీకరిస్తూ ప్రభుత్వం ద్వంద్వ న్యాయం పాటిస్తోందని విమర్శించారు. రాష్ట్రం ప్రభుత్వం పేదల పక్షమా.. పెట్టుబడుదారుల పక్షామా తేల్చుకోవాలన్నారు. పేదలకు ఇండ్లు, జాగాలు ఇవ్వాలని తెలంగాణ ప్రజాసంఘాల ఐక్యపోరాట వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన బస్సుయాత్ర రాష్ట్ర వ్యాప్తంగా 24 జిల్లాల్లో 66 భూపోరాట కేంద్రాలను సందర్శిస్తూ.. గుడిసె వాసుల్లో చైతన్యాన్ని నింపుతూ మంగళవారం రంగారెడ్డి జిల్లా తుర్కయాంజాల్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యపోరాట వేదిక రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పగడాల యాదయ్య అధ్యక్షతన జరిగిన ముగింపు బహిరంగ సభలో బివి.రాఘవులు ప్రసంగించారు.

నవతెలంగాణ – రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తానన్న సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్లుగా ఇవ్వకపోగా.. పేదలు గుడిసెలు వేస్తే కూల్చే దౌర్భాగ్య స్థితిలో ఉన్నారని బివి.రాఘవులు విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్‌లపై ఆశలేక.. ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారని తెలిపారు. గుడిసె వాసులపై ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు పెట్టినా వెనక్కి తగ్గకుండా జాగాలు ఇచ్చేదాక పోరాడుతున్న పేదలకు ఎర్రజెండా అండగా ఉంటుందని చెప్పారు. ప్రభుత్వ భూములపై పేదోడికే హక్కు ఉందని చాటి చెప్పుతూ ప్రజాసంఘాల ఐక్యపోరాట వేదిక గుడిసె వాసులను చైతన్యపర్చుతూ ఉద్యమాలకు ఊతమిచ్చేలా బస్సు యాత్ర చేసిందన్నారు.

అభివృద్ధిలో భాగస్వామ్యమైన పేద ప్రజలకు గూడు కోసం గుంట జాగా ఇవ్వాలన్న సోయి సర్కారుకు లేకపోయిందన్నారు. నగరంలో భవనాలు నిర్మించేది, రోడ్లు ఊడ్చేది, డ్రైనేజీలు తీసి పరిపాలన సౌలభ్యంలో ఎలాంటి ఆటంకాలూ కలుగ కుండా చేసేది పేదలైతే.. రాజ భోగాలు మాత్రం పెట్టుబడి దారులకా అని ప్రశ్నించారు. పేద ప్రజలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం బతికి బయటపడలేదన్నారు. నగరంలో రూ.లక్ష వేతనం ఉన్న వారు కూడా సొంత ఇల్లు నిర్మించుకునే పరిస్థితి లేదు.. ఇక కూలీనాలి చేసుకునే సామాన్యులు ఇల్లు కొనుగోలు చేసే పరిస్థితి ఎక్కడిదన్నారు. రాష్ట్రంలో వందల ఎకరాల ప్రభుత్వ భూములను కబ్జా పెట్టిన పెట్టుబడిదారులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రభుత్వాన్ని ...2లో



బీజేపీకి పేదల సమస్యల సోయేలేదు

- ప్రజా సంఘాల ఐక్యపోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య

రాష్ట్రంలో అధికారంలోకి వస్తామంటున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కి పేదల ఇంటి జాగాల గురించి పట్టించుకునే సోయి లేదని ప్రజా సంఘాల ఐక్యపోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన్ ...2లో

మేం కాంగ్రెస్‌కు ఏ టీమ్ కాదు.. బీజేపీకి బీ టీమ్ కాదు...

మాది పేదలు, దళితులు, బీసీలు, రైతుల టీమ్ : మహారాష్ట్రలోని సర్కోలి సభలో సీఎం కేసీఆర్

- పని చేయని ప్రభుత్వాలను తరిమికొట్టాలంటూ పిలుపు
- మహారాష్ట్రలోనూ తెలంగాణ పథకాలను అమలు చేస్తామంటూ వ్యాఖ్యలు



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

బీఆర్ఎస్ అనేది కాంగ్రెస్‌కు 'ఏ' టీమ్ కాదు.. బీజేపీకి 'బీ' టీమ్ కాదని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. తమ పార్టీది పేదలు, రైతులు, బీసీలు, దళితుల టీమ్ అంటూ ఆయన వ్యాఖ్యానించారు. దేశ పరివర్తన కోసమే బీఆర్ఎస్‌ను ఏర్పాటు చేశామనీ, అందువల్ల భారత్‌ను తప్పకుండా మారుస్తామని తెలిపారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం మహారాష్ట్రకు వెళ్లిన సీఎం... మంగళవారం అక్కడి పండరీపూర్‌లోని విఠలేశ్వరస్వామిని, రుక్మిణీ దేవిని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్కోలిలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఎన్నికల్లో పార్టీలు కాదు.. ప్రజలు గెలవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. దేశంలో రైతు ప్రభుత్వం రావాలని అన్నారు. తెలంగాణలో మాదిరిగా మహారాష్ట్రతోపాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లో అభివృద్ధి ఎందుకు సాధ్యం కాలేదంటూ ఈ సందర్భంగా కేసీఆర్ ప్రశ్నించారు. దశాబ్దాలపాటు మహారాష్ట్రను పాలించిన కాంగ్రెస్, బీజేపీ ఆ రాష్ట్రానికి ఏం ఒరగబెట్టాయని నిలదీశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు పూర్తయిన క్రమంలో... అభివృద్ధి అనేది ఎక్కడ, ఏ రకంగా ఉందో చూడాలంటూ ప్రజలకు సూచించారు. పని చేయని ప్రభుత్వాలను తరిమికొట్టాలంటూ ఆయన పిలుపునిచ్చారు.

తెలంగాణలో సంక్షేమ పథకాలను అమలు చేస్తోంటే.. దివాళా తీయిస్తున్నామంటూ కొందరు విమర్శిస్తున్నారని కేసీఆర్ ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. కానీ వాస్తవానికి దివాళా తీసేది రాష్ట్రం కాదనీ, కాంగ్రెస్, బీజేపీ నేతలని విమర్శించారు. రైతు సంక్షేమ ...2లో

ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేయాల్సిందే !



- భోపాల్ సభలో ప్రధాని మోడీ
- పాట్నా సమావేశం ఫోటో షూట్‌కేనంటూ వ్యాఖ్యలు

భోపాల్ : దేశంలో ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ)ని అమలుచేయాల్సి వుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. సున్నితమైన ఈ అంశంపై ముస్లింలను రెచ్చగొడుతున్నారని అన్నారు. పాట్నా సమావేశం కేవలం గ్రూపు ఫోటో కోసం జరిగిందేనని విమర్శించారు. సుప్రీం కోర్టు కూడా యూసీసీని అమలు చేయాలని పేర్కొంటుండగా, ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడేవారు మాత్రం దీన్ని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఒక దేశంలో ...2లో

చిత్రవధ చేసి చంపారు

గో రక్షకుల అరాచకం

- అన్సారీ మృతదేహంపై అనేక గాయాలు



(ఫైల్)

నాసిక్ : గో రక్షకుల దాడిలో చనిపోయిన అఫాన్ అబ్దుల్ అన్సారీ మృత దేహాన్ని చూసిన వారి హృదయం ద్రవిస్తోంది. ఆయనను చిత్రహింసలు పెట్టి చంపారని అర్థమైపోతోంది. దాడిలో అన్సారీ ముక్కు పగిలిపోయింది. నుదుటిపై పెద్ద గాయం కన్పిస్తోంది. ఆయన చేతి వేళ్లు వెనక్కి మెలితిప్పి ఉన్నాయి. చేతిపై కూడా గాయాలు ఉన్నాయి. చెవులపై ఏదో ఒక ఆయుధంతో కొట్టినట్లు కన్పించింది. మొత్తంమీద ఆయన శరీరంపై అనేక గాయాలు ఉన్నాయి. అయితే పోస్ట్‌మార్టం నివేదిక మాత్రం ఇందుకు భిన్నంగా ఉంది. పొత్తికడుపు పైన, తల పైన అయిన గాయాల కారణంగా ...2లో

ఉపా రద్దుకు ఐక్య పోరు...

ఉద్యమకారులు, ఉగ్రవాదులపై ఒకే చట్టం ప్రయోగిస్తారా?

- తాడ్వాయిలో 152 మందిపై పెట్టిన కేసులను ఎత్తేయాలి
- ఆ చట్టాన్ని అమలు చేయబోమంటూ పార్టీలు ప్రకటించాలి
- తులసిచందుకు రక్షణ కల్పించాలి : సీపీఐ రౌండ్‌టేబుల్‌లో వక్తల డిమాండ్



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా)ను రద్దు చేసేందుకు ఐక్య ఉద్యమాన్ని నిర్మించాలని రాజకీయ పార్టీల నాయకులు, పలువురు వక్తలు డిమాండ్ చేశారు. తాడ్వాయిలో 152 మందిపై అక్రమంగా నమోదు చేసిన ఉపా కేసులను ఎత్తేయాలని కోరారు. ఒకవైపు ఉద్యమకారులు, ప్రభుత్వాలను ...9లో

ఎన్నికలకు సిద్ధంకండి

పార్టీలో ఎవరేం చేస్తున్నారో నాకు తెలుసు

విభేదాలుంటే నాతో లేదా ఇన్‌చార్జితో చర్చించండి

- క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదు
- కేసీఆర్‌ను ఓడించేందుకు నేతలంతా ఐక్యంగా పనిచేయాలి: తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల వ్యూహ కమిటీ సమావేశంలో రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : తెలంగాణలో ఎన్నికలకు సిద్ధం కావాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. పార్టీ కోసం ఎవరు ఏం చేశారో, ఏం చేస్తున్నారో తనకు తెలుసని అన్నారు. మంగళవారం నాడిక్కడ ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల వ్యూహ కమిటీ సమావేశం జరిగింది. మూడు గంటల పాటు సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో రాహుల్ గాంధీతో పాటు, సంస్థాగత ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ నేతల సూచనలు, సలహాలు విన్న రాహుల్ గాంధీ, నాయకులంతా ఏకతాటిపై నడవాలని కోరారు. కేసీఆర్‌ను ఓడించేందుకు నేతలందరూ విభేదాలను, చిన్న చిన్న గొడవలను పక్కన పెట్టాలని సూచించారు. 'విభేదాలు ఉంటే నాతో లేదా రాష్ట్ర ఇన్‌ఛార్జితో మాట్లాడండి. ఎట్టి పరిస్థితుల్లో బయట మాట్లాడొద్దు. క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు. అభ్యర్థుల ఎంపికపై తుది నిర్ణయం అధిష్టానానిదే. పార్టీ కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలి' అని రాష్ట్ర నేతలకు రాహుల్ గాంధీ సూచించారు. విభేదాల పేరుతో నోటికొచ్చినట్టు బహిరంగంగా వ్యాఖ్యలు చేస్తే అధిష్టానం కఠిన చర్యలు తీసుకుంటుందని రాహుల్ గాంధీ హెచ్చరించారు. పార్టీ ...9లో

పోరాట జెండాతోనే పేదలకు జాగాలు

పాలకుల మెడలొంచి సొంతింటి కల నెరవేరుస్తాం... మహిళా సాధికారత కోసం కృషి చేస్తాం

'నవతెలంగాణ'తో ప్రజాసంఘాల ఐక్యపోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి



"చరిత్రలో మార్పు అనేది ఉద్యమాల ద్వారానే వచ్చింది. కానీ ఇండ్ల స్థలాల కోసం జరుగుతున్న పోరాటంపై జగిత్యాల, హనుమకొండలో పోలీసులు జులుం ప్రదర్శిస్తున్నారు. బైండోవర్ కేసులు పెట్టి జైలులో పెడుతున్నారు. నిర్బంధాలతో పాలకులు ఉద్యమాలను ఆపలేరు.. గతంలో వరంగల్లో 30 వేల కుటుంబాలకు ఇంటి స్థలాలు రావడానికి ఉద్యమాలే కారణం. ఇప్పుడు వారి పిల్లలు కూడా మాకు జాగ కావాలంటూ ఉద్యమాలలో కలిసి వస్తున్నారు. ప్రజా ఉద్యమాల ద్వారానే ప్రభుత్వాల మెడలు వంచి పేదల సొంతింటి కల నెరవేరుస్తాం" అని తెలంగాణ ప్రజాసంఘాల ఐక్యపోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం సాగుతున్న రాష్ట్ర వ్యాప్త బస్సు జాతాలో భాగంగా వారిని నాగర్‌కర్నూల్‌లో 'నవతెలంగాణ' మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి పరిపూర్ణం పలకరించారు. ఈ సందర్భంగా ఇండ్ల స్థలాల కోసం జరుగుతున్న పోరాటాలను ప్రత్యేకంగా వివరించారు.

పేదల పక్షాన పోరాడుతున్న ఎర్రజెండాకు బాధితుల నుంచి వస్తున్న స్పందన ఎలా ఉంది.

కంట కన్నీరు తప్ప గత్యంతరం లేని పేదలు బస్సు జాతాను చూడగానే దండం పెడుతున్నారు. ఇప్పటివరకు మా దగ్గరకు ఎన్నికల సందర్భంగానే వచ్చారు తప్ప మా యోగక్షేమాలు ఎవరూ చూడలేదు అంటున్నారు. కంటకన్నీరు పెడుతున్న పేదలను ఓదార్చుతున్నాం. ఏడ్వడం కాదు.. ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాం. మీ సొంతింటి కల నెరవేరే దాకా ఎర్రజెండా అండగా ఉంటుందని భరోసా ...9లో

బస్సు జాతా సందర్భంగా మహిళలు ఎలా స్పందిస్తున్నారు ?

పట్టణాల్లో, గ్రామాల్లో ఏ మహిళను కదిలించినా కన్నీటి గాదే.. ఏ గుండెను తట్టినా విషాదాలే.. ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు పెట్టినా ఇంటి జాగా కోసం ఉద్యమాలలో కలిసి వస్తాం అంటున్నారు. చేతినిండా పనిలేని, కడుపునిండా బువ్వ లేని పేదలు అనేకమంది ఉన్నారు. ముఖ్యంగా గూడు లేక అనేక అవమానాలకు గురవుతున్నారు. ప్రభుత్వాలు ...9లో



వినికిడి లోపం నివారణకు కృషి చేయాలి

- హెలెన్ కెల్లర్ జయంతి స్మారక సెమినార్‌లో వక్తలు
- పీహెచ్‌సీల్లో పరీక్షలు చేయాలంటూ డిమాండ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వినికిడి లోపం నివారణ కోసం ప్రత్యేక కృషి చేయాలనీ, మానసిక వైకల్యం పెరగకుండా చర్యలు చేపట్టాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో హెలెన్ కెల్లర్ 143వ జయంతి సందర్భంగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో హెలెన్ కెల్లర్ విద్యా సంస్థలు, ఎన్‌పీఆర్‌డీ, టీఏఎస్ఎల్‌పీఏ ఆధ్వర్యంలో 'వినికిడి లోపం, ఆటిజం, మానసిక వైకల్యం తీసుకోవాల్సిన జాగ్రత్తలు' అనే అంశంపై స్మారక సెమినార్‌ను నిర్వహించారు.

వికలాంగుల వాయిస్ మాస పత్రిక ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. హెలెన్ కెల్లర్ విద్యా సంస్థల డైరెక్టర్ ఎం శశిధర్ రెడ్డి, తెలంగాణ ఆడియా లజిస్ట్, స్పీచ్ లాంగ్వేజ్ పథాలజిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె నాగేందర్, ఇమద్ ఖాన్ రుమాని, క్లినికల్ సైకాలజిస్ట్ శ్రీ పూజ సిద్ధంశెట్టి, ప్రముఖ ఆడియలాజిస్ట్ సుజన్, ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె వెంకట్, ఎం అడివయ్య, కేంద్ర కమిటీ సభ్యులు ఆర్ వెంకటేష్, జే రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు యశోద, రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఉపేందర్, దశరథ్, బాలీశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ హెలెన్ కెల్లర్ 1880 జూన్ 27న అమెరికాలో జన్మించారని తెలిపారు. 19నెల్ల వయస్సులోనే ఆమె తీవ్రమైన అనారోగ్యం కారణంగా దృష్టినీ, వినికిడి శక్తిని కోల్పోయిందన్నారు. 1902లోనే "స్టోరీ ఆఫ్ మై లైఫ్" అనే పుస్తకాన్ని ప్రచురించి చరిత్ర సృష్టించిందని చెప్పారు. చూపు లేకపోయినా, మాట వినికిడి లోపం ఉన్నప్పటికీ ఏమాత్రం భయపడకుండా వికలాంగులకు ఉన్న హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించడం కోసం, ఆత్మస్థైర్యం నింపేందుకు 39 దేశాలు పర్యటించారని చెప్పారు.. అమెరికన్ సోషలిస్ట్ పార్టీలో చేరి వికలాంగులు, మహిళలు, బాలలు, కార్మికవర్గ హక్కులు, సంక్షేమపై అనేక పుస్తకాలు, వ్యాసాలు రాశారన్నారు. వినికిడి లోపం కలిగిన వారి పట్ల సమాజంలో తీవ్రమైన వివక్షత కొనసాగుతున్నదని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వినికిడి పరీక్షలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీ పథకంలో వాటిని చేర్చడం ద్వారా ఎక్కువ మందికి వైద్యం అందుబాటులోకి వస్తుందన్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం సామూహిక ప్రాంతాలనేవి బధిరులు వినియోగించుకునే విధంగా ఉండాలని గుర్తుచేశారు. 2018 నాటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో 50 శాతం ప్రాంతాలు వికలాంగుల వినియోగించుకునే విధంగా అందుబాటులోకి తెస్తామని చెప్పినప్పటికీ అది జరగలేదని విమర్శించారు. 2023 నాటికి కూడా నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయకపోవటంలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రభుత్వ లెక్కల ప్రకారం సుమారు 5 లక్షల మంది పిల్లలు ఆటిజంతో బాధపడుతున్నారని చెప్పారు. దాన్ని గుర్తిస్తే నివారించడం సులువవుతుందని తెలిపారు.

ఈ సమస్యతో బాధపడుతున్న వారికి తగిన వైద్యసదుపాయాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. సికింద్రాబాద్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్లీ హ్యాండిక్యాప్డ్(ఎన్ఐఎంహెచ్) ఉన్నప్పటికీ.. అందులో తగిన సిబ్బందీ, పరికరాలు లేవని చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మూడేండ్ల వయస్సు కలిగిన పిల్లలకు ఆటిజం పరీక్షలు నిర్వహించాలని ఈ సందర్భంగా వారు కోరారు. వారికోసం ప్రభుత్వం ఉచితంగా థెరపీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆటిజం సమస్య కలిగిన పిల్లలకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆటిజం స్పెషలిస్టులను నియమించాలనీ, పెరుగుతున్న మానసిక సమస్యలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



లక్ష్యాలను చేరిన వర్ధమాన్ బ్యాంక్

- వార్షిక సాధారణ సమావేశం ఏర్పాటు

హైదరాబాద్: వర్ధమాన్ (మహిళ) కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ 34వ వార్షిక జనరల్ బాడీ సమావేశం మంగళవారం జరిగింది. నగరంలోని కుట్చి భవన్ లో జరిగిన ఈ సమావేశానికి ఆ బ్యాంక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) ఎడిఎన్‌వి ప్రసాద్ సభ్యులకు స్వాగతం పలికారు. ఛైర్మన్ రితేష్ కుమార్ డాగ, డైరెక్టర్లు నిర్మలా డాగ, రాజ్ కుమారి చోర్డియా, తుషార్ సవ్లా, మహేందర్ కుమార్ జైన్ గొలెచా, వాటాదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 2022 -23 ఆర్థిక సంవత్సరానికిగాను ఆ బ్యాంక్ ప్రగతి విషయాలను నిర్మలా డాగ వివరించారు. బ్యాంక్ పెట్టుకున్న డిపాజిట్లు, రుణాల లక్ష్యాలను చేరుకున్నామన్నారు.

రూ.839 కోట్ల రికార్డ్ వ్యాపారాన్ని నమోదు చేశామన్నారు. నికర లాభాలు 45 శాతం పెరిగాయన్నారు. స్థూల నిరర్థక ఆస్తులు రూ.12.58 కోట్ల నుంచి రూ.4.42 కోట్లకు తగ్గాయన్నారు. నికర ఎన్‌పిఎలు కూడా రూ.10.17 కోట్ల నుంచి రూ.1.67 కోట్లకు పరిమితమయ్యాయని తెలిపారు. తమ ఖాతాదారులు సైబర్ దాడులకు గురి కాకుండా అనేక చర్యలు తీసుకుంటున్నామని ఛైర్మన్ రితేష్ కుమార్ పేర్కొన్నారు.



ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేయాల్సిందే !

(మొదటిపేజీ తరువాయి)

రెండు వ్యవస్థలు ఎలా వుంటాయని ఆయన ప్రశ్నించారు. భోపాల్‌లో పార్టీ కార్యకర్తలనుద్దేశించి ప్రధాని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు చేశారు. వారు కేవలం అవినీతికి మాత్రమే 'హామీ' ఇవ్వగలరని అన్నారు. రూ.20లక్షల కోట్ల విలువ చేసే కుంభకోణాల్లో వారు ఇరుక్కున్నారని విమర్శించారు. పాట్నాలో ఈ నెల 23న జరిగిన సమావేశం కేవలం డజనుకుపైగా పార్టీలు ఫోటో షూట్ కోసం జరిపిన సమావేశమంటూ ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. ఓటు బ్యాంక్ రాజకీయాలను, బుజ్జగింపుల పంథాను తమ పార్టీ అనుసరించబోదన్నారు. కేవం ముస్లింలను తప్పు దారి పట్టించి, వారిని రెచ్చగొట్టేందుకే యూసీసీని ప్రతిపక్షం వాడుకుంటోందని మోడీ విమర్శించారు. "మీరు ఒక్క మాట చెప్పండి నాకు, ఒక ఇంట్లో ఒక సభ్యుడికి ఒక చట్టం, మరో సభ్యుడికి మరోచట్టం ఎలా వుంటుంది? అటువంటపుడు ఆ ఇల్లు సరిగా పనిచేస్తుందా? మరి ఇలాంటి ద్వంద్వ వ్యవస్థలు వున్న దేశం ఎలా పనిచేస్తుంది? రాజ్యాంగంలో కూడా అందరికీ సమాన హక్కులు అని ప్రస్తావన వున్న విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి" అని మోడీ అన్నారు. "వీరు (ప్రతిపక్షాలు) మాపై ఆరోపణలు చేస్తున్నారు, కానీ నిజానికి వారు ముసల్మాన్, ముసల్మాన్ అని నినదిస్తున్నారు. ముస్లింల ప్రయోజనాల కోసమే వారు నిజంగా పనిచేస్తున్నట్లతే విద్య, ఉద్యోగాల్లో ముస్లిం కుటుంబాలు వెనకబడరాదు." అని అన్నారు. కొంతమంది ఆచరించే బుజ్జగింపు విధానాలు దేశానికి వినాశకరమని మోడీ వ్యాఖ్యానించారు. భోపాల్‌లో బీజేపీ నిర్వహించిన "మేరా బూత్ సబ్సే మజ్‌బూత్" ప్రచార కార్యక్రమంలో ప్రధాని పార్టీ కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. ముస్లింలో వెనుకబడిన తరగతి అయిన పస్‌మందా ముస్లింలను కనీసం వారితో సమానంగా గుర్తించడం లేదని, ఓటు బ్యాంక్ రాజకీయాలే ఇందుకు కారణమని అన్నారు. వారికి సమాన హక్కులు లేవని, ఎలాంటి ప్రయోజనాలు అందవని, వారిని అంటరానివారుగా చూస్తారని విమర్శిచారు. మూడుసార్లు తలాక్ చెప్పే పద్ధతికి మద్దతివ్వడమంటే ముస్లిం ఆడపిల్లలకు తీవ్రంగా అన్యాయం చేయడమేనని అన్నారు. ఈజిప్ట్‌లో 80,90ఏళ్ళ క్రితమే దీన్ని నిషేధించారని అన్నారు. ఇది అంత అవసరమే అనుకుంటే పాకిస్తాన్, కతార్, ఇతర ముస్లిం దేశాల్లో ఎందుకు నిషేధించారని ప్రశ్నించారు. దీనివల్ల మొత్తంగా కుటుంబాలు నాశనమై పోతాయన్నారు. కుటుంబ రాజకీయాలు, కుటుంబం నడిపే పార్టీలపై ఆయన వ్యంగంగా వ్యాఖ్యలు చేశారు. గాంధీ కుటుంబం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ కు ఓటు వేయాలని, అఖిలేష్‌కు ప్రయోజనం చేకూర్చాలంటే సమాజ్‌వాదీకి ఓటు వేయాలని అన్నారు. కెసిఆర్ కుమార్తె బాగుపడాలంటే బిఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని, కరుణానిధి కుటుంబానికి లబ్ది చేకూరాలంటే డిఎంకె ఓటు వేయాలని కోరారు. ఇలా ఆర్‌జెడి, ఎన్‌సిపి, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలను కూడా ప్రస్తావించారు. ప్రతిపక్షాల ఐక్యతపై కూడా ఆయన తీవ్రంగా వ్యాఖ్యలు చేశారు.

చిత్రవధ చేసి చంపారు

(మొదటిపేజీ తరువాయి)

అధిక రక్తస్రావం జరిగి చనిపోయాడని ఆ నివేదికలో తెలిపారు. ముంబయికి చెందిన 32 సంవత్సరాల అన్సారీ ఇద్దరు ఆడపిల్లల తండ్రి. మహారాష్ట్రలోని నాసిక్‌లో కారులో మాంసాన్ని రవాణా చేస్తుండగా గో సంరక్షకులు అతనిపై దాడి చేసి చంపారు. అతనితో పాటు ప్రయాణిస్తున్న స్నేహితుడు నాసిర్ ఖురేషీపై కూడా దాడి జరిగింది. అతను ఇప్పుడు చావుబతుకుల మధ్య ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే ఇక్కడ ఆశ్చర్యం కలిగించే విషయమేమంటే చట్ట విరుద్ధంగా జంతువును చంపారన్న అభియోగంపై అన్సారీ, ఖురేషీలపై పోలీసులు కేసు పెట్టారు. అది ఏ జంతువో తెలుసుకునేందుకు మాంసాన్ని ఫోరెన్సిక్ లేబొరేటరీకి పంపారు. మహారాష్ట్రలో ఆవులతో పాటు ఎడ్లను చంపడంపై కూడా నిషేధం అమలులో ఉంది. ఇది హిందూ గో రక్షకులు తమపై దాడి చేయడాన్ని ప్రోత్సహిస్తోందని మాంసం వ్యాపారులు, రవాణాదారులు అంటున్నారు. మాంసాన్ని ముక్కలుగా చేసిన తర్వాత అది ఏ జంతువుదో తెలుసుకోవడం కష్టమని వారు చెప్పారు. నాసిక్ ప్రాంతంలో గత పదిహేను రోజులలో ఇలాంటి సంఘటన జరగడం రెండోసారి. ఇలాంటి దాడులు జరిగినప్పుడు తమను ఎవరూ కాపాడడం లేదని రవాణా సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఆసియాలోనే అతిపెద్ద పశు వధశాలకు చెందిన షాహిద్ షేక్ వాపోయారు. మాంసాన్ని రవాణా చేయాలంటే డ్రైవర్లు భయపడుతున్నారని ఆయన అన్నారు.

మెరుగైన ఆదాయం కోసం వచ్చి...

అన్సారీ విషయానికి వస్తే నాలుగు నెలల క్రితం వరకూ ఆయన ముంబయిలో ఎయిర్ కండిషనర్లను మరమ్మతు చేస్తుండేవాడు. ఆ తర్వాత మెరుగైన ఆదాయం కోసం మాంసం రవాణా చేయడం ప్రారంభించాడు. సంఘటన జరిగిన 24వ తేదీన అతనికి ఓ ఆర్డర్ వచ్చింది. అహ్మద్ నగర్ జిల్లాలోని సంగమ్‌నేర్ నగరం నుండి ముంబయికి మాంసాన్ని రవాణా చేయాలని అడిగారు. ఇందుకు అంగీకరించిన అన్సారీ తన స్నేహితుడైన ఖురేషీని వెంట తీసుకొని వెళ్లాడు. కారు టోల్‌ప్లాజా వద్దకు రాగానే కొందరు వ్యక్తులు అటకాయించారు. భయంతో కారును వేగంగా నడుపుతుండగా కార్లు, మోటారు సైకిళ్ల మీద వెంటపడ్డారు. చివరికి వారిద్దరినీ కారు నుండి కిందికి లాగి మరో కారులో ఎక్కించుకొని సమీపంలోని అడవిలోకి తీసికెళ్లారు. అక్కడ వారిని చెట్టుకు కట్టేసి రెండున్నర గంటల పాటు తీవ్రంగా హింసించారు. ఈ దారుణ ఘటనలో అన్సారీ చెంపల ఎముకలు బాగా నలిగిపోయాయి. బూట్లతో అనేక సార్లు అన్సారీ ముఖంపై కొట్టినట్లు అతని శవాన్ని చూసిన వారికి అర్థమవుతోంది. చిత్రహింసల అనంతరం వారిద్దరినీ తాళ్లతో కట్టేసి కారులో వదిలేశారు. ఆ తర్వాత అన్సారీ కుటుంబ సభ్యులకు విషయం తెలిసి అక్కడికి వచ్చేసరికే అతను చనిపోయాడు.

టోల్‌ప్లాజాల వద్ద మాటు వేసి...

మాంసాన్ని రవాణా చేస్తున్న సమాచారం అందుకుంటున్న గో రక్షకులు టోల్‌ప్లాజాల వద్ద మాటు వేస్తున్నారు. టోల్ ఫీజును చెల్లించడానికి వాహనం ఆగగానే వారు తనిఖీలు చేస్తున్నారు. స్థానికులకు వాట్సప్ సందేశాలు పంపుతున్నారు. వారు వెంటనే అక్కడికి చేరుకొని దాడులు చేస్తున్నారు. సరైన పత్రాలు ఉన్నప్పటికీ డ్రైవర్లను కొట్టడం సర్వ సాధారణమై పోయింది. ఒకవేళ అది నిషిద్ధ మాంసమే అయితే పోలీసులు చర్య తీసుకోవచ్చని, కానీ వారి పని గో రక్షకులే చేస్తున్నారని మాంసం రవాణాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ భూములపై పేదోడిదే హక్కు

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నించారు. పేదల గుడిసెలపై ఎందుకు దాడులు చేస్తున్నారని నిలదీశారు. రియల్టర్లు కబ్జాలు పెట్టిన భూములపై కేసులు పెడితే అది సివిల్ కేసు అవుతుంది దాంట్లో పోలీసులు తలదుర్చబోమంటారు.. అదే ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసిన పేదలపై కేసులు పెడితే అది క్రిమినల్ కేసు ఎట్లా అవుతుందని ప్రశ్నించారు. వ్యాపారుల నుంచి వచ్చే వాటాలకు కక్కుర్తిపడి ద్వంద్వ న్యాయం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో వేల ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురయ్యాయని.. వాటిని సర్వే చేసి ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆ లెక్కలు తమ పార్టీ ఆధ్వర్యంలో ఇస్తాం.. వారిపై చర్యలు తీసుకుంటారా అని సవాల్ విసిరారు. తక్షణమే రాష్ట్రంలో ఇల్లు లేని పేదలందరికీ ప్రభుత్వ భూముల్లో స్థలాలు ఇవ్వాలని, లేకపోతే ప్రభుత్వ భూముల్లో రియల్ వ్యాపారులు చేపట్టిన భవనాల్లో పేదలు నివాసం ఉంటారని హెచ్చరించారు.

ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ.. ఇంటి సమస్య మగవారికంటే మహిళలకే ఎక్కువ ఉంటుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలపై నమ్మకం లేక మహిళలు ఈ రోజు రోడ్ల మీదికి వచ్చి తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్నారని తెలిపారు. గుడిసెల పోరాటంలో అగ్రగామి మహిళలు నిల్చారని చెప్పారు. ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న మహిళలపై పోలీసులు దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా దినోత్సవం పేరుతో ఒక పక్కన ఉత్సవాలు నిర్వహిస్తూ.. మరో పక్కన మహిళలపై దాడులు చేయిస్తున్నారన్నారు. ఈ సభలో బస్సుయాత్ర నాయకులతోపాటు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ, జిల్లా కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి పేదల సమస్యల సోయేలేదు

కింద 2022 డిసెంబర్ 31 నాటికి ఇల్లు లేని పేదలందరికీ ఇల్లు కట్టిస్తామని.. ఎక్కడ ఇచ్చిందో బండి సంజయ్, కిషన్ రెడ్డి కేంద్రాన్ని అడగాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ప్రస్తావన పక్కపెట్టి, గృహ లక్ష్మి పథకాన్ని తీసుకొచ్చిందని చెప్పారు. దీనితో పేదల ఇండ్ల సమస్యలు తీరవన్నారు. గృహలక్ష్మి నియమ నిబంధనలు మార్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇండ్లు లేని నిరుపేదలు ప్రభుత్వం లెక్కల ప్రకారం 30 లక్షల మంది ఉన్నారని చెప్పారు. ఇందుల్లో లక్ష మంది ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారన్నారు. వారికి ఇంటి జాగాల పట్టాలు ఇవ్వాలని కోరారు. మిగిలిన 28 లక్షల మందికి కూడా ప్రభుత్వ భూముల్లో స్థలాలు ఇవ్వాలన్నారు.

మేం కాంగ్రెస్‌కు ఏ టీమ్ కాదు.. బీజేపీకి బీ టీమ్ కాదు..

(మొదటిపేజీ తరువాయి)

పథకాలు అమలైతే.. దేశంలోని అన్నదాతలంతా బీఆర్ఎస్ వెంట నడుస్తారని చెప్పారు. ఆ రెండు పార్టీలకు (కాంగ్రెస్, బీజేపీ) ఇప్పుడు ఇదే భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. అందుకే బీఆర్ఎస్‌పై పనిగట్టుకుని విమర్శలు చేస్తున్నారని అన్నారు. దేశంలో అందుబాటులో ఉన్న నీటి వనరులు, యోగ్యమైన భూమి, విద్యుత్ ఉత్పాదకత తదితరాంశాలను ఆయన ఏకరువు పెట్టారు. కేంద్రంలోని బీజేపీకి నిజంగా దమ్ముంటే ప్రతీ ఎకరాకూ నీరివ్వాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే కిసాన్ సర్కార్‌ను ఏర్పాటు చేసి, రైతులకు 24 గంటలపాటు నిరంతర ఉచిత విద్యుత్‌ను అందిస్తామని హామీనిచ్చారు. దేశంలో పండుతున్న మొత్తం ధాన్యాన్ని కేంద్రం ఎందుకు కొనటం లేదని ప్రశ్నించారు. ప్రతీ సంవత్సరం రైతులు ఎందుకు ఆందోళన బాట పట్టాల్సి వస్తోందని ప్రశ్నించారు. ఇలాంటి పరిస్థితుల నుంచి బయటపడాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలంటూ ఆయన పిలుపునిచ్చారు. అక్కడి యువ నాయకుడు భగీరథ్ బాల్కేను సీఎం ఈ సందర్భంగా అభినందించారు. ఆయన పేరులోనే భగీరథుడు ఉన్నాడనీ, ఆ ప్రాంతానికి కచ్చితంగా నీళ్లతెస్తారని వ్యాఖ్యానించారు. ఆయన్ను గెలిపిస్తే మంత్రిని గెలిపిస్తానని హామీనిచ్చారు. మహారాష్ట్రలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే.. తెలంగాణలో అమలవుతున్న ప్రతీ పథకాన్ని అక్కడా అమలు చేస్తామని ప్రకటించారు. బహిరంగ సభ అనంతరం తుల్జాపూర్‌లోని 'తుల్జా భవాని' అమ్మవారి ఆలయానికి చేరుకున్న కేసీఆర్... ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన రెండు రోజుల పర్యటనను ముగించుకున్న ఆయన మహారాష్ట్ర నుంచి బయల్దేరి హైదరాబాద్‌కు చేరుకున్నారు.

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola — Enter a better life

కార్పొరేట్ ఆఫీసు: 1వ అంతస్తు, 'దేర్ హౌస్', నెం.2, ఎన్.ఎస్.సి.బోస్ రోడ్, చెన్నై-600 001
బ్రాంచ్ చిరునామా: 102, 1వ అంతస్తు, మండనా టవర్స్, 7-1-59/2, 59/6, హైదరాబాద్-500 016.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

మీరు, దిగువ పేర్కొన్న రుణగ్రహీత/ తాకట్టుదారునకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద మీపై ప్రొసీడింగ్స్‌ను కంపెనీ ప్రారంభించింది మరియు రుణగ్రహీత/ల కొరకు రిజిష్టర్డు పోస్టు అక్నాలెడ్జ్‌మెంట్ ద్వారా చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద మీకు పంపబడిన నోటీసు చేరకుండానే వెనుదిరిగింది. కావున, మిమ్మల్ని కోరడమేమనగా ఈ ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోపు వడ్డీతో సదరు ఖాతాపై పేర్కొన్న బాకీపడిన రుణం మొత్తాలను చెల్లించుటకు నోటీసు స్వీకరించగలరు, విఫలం చెందిన విషయంలో, వడ్డీ మరియు ఖర్చులతో దీని బకాయిలను రాబట్టుటకు దిగువ పేర్కొన్న సెక్యూరిటీ ఎన్‌ఫోర్సింగ్‌చే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) క్రింద దీని హక్కును వినియోగించుట ద్వారా మీపై కంపెనీ చర్యలను ప్రారంభించును. బ్యాంకుకు అందుబాటులోఉన్న ఏదేని ఇతర అవసరాలకు పక్షపాతం లేకుండా మీకు ఈ నోటీసు పంపబడినదని పేర్కొనడం అవసరం. కంపెనీకి అందుబాటులోఉన్న ఏదేని ఇతర రెమిడీకు దురభిప్రాయం లేకుండా ఈ నోటీసు పంపబడినదని పేర్కొనడం అవసరం.

క్ర. సం.	లోన్ అకౌంట్ నెం.& రుణగ్రహీత/లు యొక్క పేరు మరియు చిరునామా	పొందిన రుణం	డిమాండ్ నోటీసు తేదీ& బకాయి ఉన్న మొత్తం
1.	లోన్ అకౌంట్ నెంబర్లు. X0HEHYD00002066217:1) మధుసూధన రావు ఎల్లాప్రగడ (దరఖాస్తుదారు), ఫ్లాట్ నెం.7 మరియు 8, మొదటి అంతస్తు, స్నేహా ఎన్‌క్లేవ్, మెహిది జంగ్ కాలనీ దగ్గర, సైనిక్‌పురి, హైదరాబాద్, తెలంగాణ-500076. 2) లక్ష్మీప్రియదర్శిని ఎల్లాప్రగడ (సహ-దరఖాస్తుదారురాలు)ఫ్లాట్ నెం.7 మరియు 8, మొదటి అంతస్తు, స్నేహా ఎన్‌క్లేవ్, మెహిది జంగ్ కాలనీ దగ్గర, సైనిక్‌పురి, హైదరాబాద్, తెలంగాణ-500076. 3) మెసర్స్ మధుసూధన్ ఎంటర్‌ప్రైజెస్ (సహ-దరఖాస్తుదారు) ఫ్లాట్ నెం.7 మరియు 8, మొదటి అంతస్తు, స్నేహా ఎన్‌క్లేవ్, మెహిది జంగ్ కాలనీ దగ్గర, సైనిక్‌పురి, హైదరాబాద్, తెలంగాణ-500076. 4)వైఎంఎంఆర్ ఫార్మా కెమికల్స్ (సహ-దరఖాస్తుదారు) ఫ్లాట్ నెం.7 మరియు 8, మొదటి అంతస్తు, స్నేహా ఎన్‌క్లేవ్, మెహిది జంగ్ కాలనీ దగ్గర, సైనిక్‌పురి, హైదరాబాద్, తెలంగాణ-500076.	Rs. 21,50,000/-	16-06-2023 & రూ.20,08,306/- తేది:16-06-2023 నాటికి వడ్డీతో పాటుగా కలుపుకొని
	షెడ్యూల్-ఎ (ఆస్తి యొక్క షెడ్యూల్): ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.7& 8, మొదటి అంతస్తు, స్నేహా అపార్ట్‌మెంట్స్, మున్సిపల్ నెం.42-599/1/ఎఫ్7 మరియు 8, ప్లాట్ నెం.46, సర్వే నెం.357/1 3, విస్తీర్ణం 66.66చ.గ. మొత్తం స్థలం విస్తీర్ణం 1000చ.గ. దీని యొక్క ప్లింత్ ఏరియా విస్తీర్ణం 1530చ.గ. మెహిదీగంజ్ కాలనీ, మౌలాలి, మల్కాజ్‌గిరి జిల్లా మరియు హద్దులు: ఉత్తరం: 06, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర:ఫ్లాట్ నెం.01.		

తేది:28-06-2023
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి,
మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

Piramal Capital & Housing Finance

(గతంలో దీవాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా తెలిసినది)
CIN : L65910MH1984PLC032639

రిజిష్టర్డ్ ఆఫీసు చిరునామా: యూనిట్ నెం.601, 6వ అంతస్తు, పిరామల్ అమితి బిల్డింగ్, పిరామల్ అగస్త్యా కార్పొరేట్ పార్క్, కమాని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబయి-400070.
బ్రాంచ్ చిరునామా: టీరజ్ బాగ్,బిల్డింగ్ "ఎ", గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, యాక్సిస్ బ్యాంక్ పక్కన, మోనాలిసా బిల్డింగ్ ఎదురుగా, ఆగ్రా రోడ్డు, హరినివాస్ సర్కిల్, నౌపాద, థానే(వెస్ట్)-400602.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2)తో పాటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002లోని చదవదగిన సెక్షన్ 3(1) ప్రకారం జారీ చేసిన నోటీసు. ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా క్రింది సంతకందారులు పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (PCHFL) (ఇంతకుముందు దీవాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా తెలిసినది (DHFL) యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్స్ యాక్ట్,2002 (సదరు చట్టం) ద్వారా సంక్రమించిన అధికారాల ద్వారా డిమాండ్ నోటీసును జారీ చేశారు. సదరు చట్టంలోని సెక్షన్13(12)తో పాటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2001 ద్వారా అధీకృత అధికారి బకాయిలను చెల్లించాలని కోరుతూ సెక్షన్ 13(2) కింద రుణగ్రహీతలకు "సదరు రుణగ్రహీతలకు" సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయిల మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కోరుతూ డిమాండ్ నోటీసులు జారీ చేశారు. పై విషయానికి సంబంధించి రుణగ్రహీతలు బకాయిఉన్న మొత్తాన్ని నోటీసు ప్రకటించిన 60రోజుల్లో తిరిగి చెల్లించాలని డిమాండ్ చేస్తూ పిసిహెచ్ఎఫ్ఎల్ మరోసారి డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. బకాయి ఉన్న మొత్తాన్ని వడ్డీతో సహా డిమాండ్ నోటీసులో పేర్కొన్న ప్రకారం దిగువ పేర్కొన్న తేదీల నుంచి చెల్లించాల్సి ఉంటుంది. సదరు రుణగ్రహీతలచే నిర్వహించిన ఇతర పత్రాలు/రైటింగ్స్‌తో చదవగల రుణ ఒప్పందం క్రింద చెల్లించాల్సినకి సంబంధించి రుణాల చెల్లింపునకు సంబంధించి సెక్యూరిటీగా దిగువ పేర్కొన్న ఆస్తులను పిసిహెచ్ఎఫ్ఎల్ వద్ద సదరు రుణగ్రహీతలు తనఖా పెట్టడం జరిగింది.

రుణగ్రహీత(లు)/ హామీదారు(ల) పేరు	డిమాండ్ నోటీసు తేదీ మరియు ఎన్‌పిఏ తేదీతో మొత్తం	సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ (స్థిరాస్తి)
(ఎల్‌సి నెం.08500005845 హైదరాబాద్-కూకట్‌పల్లి బ్రాంచ్) మూసా షేక్ (రుణగ్రహీత), షబ్నం (సహ-రుణగ్రహీత)	(రూ.ఇరవై ఎనిమిది లక్షల యాభైఐదు వేల తొమ్మిది మాత్రమే) ఎన్‌పిఏ (09-02-2023)	ఇ.నెం.10-1-63, ఫ్లాట్ నెం.29, సర్వే నెం.5, జవహర్ నగర్, ఫతేనగర్ గ్రామం, కూకట్‌పల్లి సర్కిల్ హైదరాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500018
(ఎల్‌సి నెం.12600002473 హైదరాబాద్-హిమాయత్‌నగర్ బ్రాంచ్) నరసింహం నీలకురం (రుణగ్రహీత) రాధికా నరసింహం (సహ-రుణగ్రహీత 1)	(రూ.యాభైతొమ్మిది లక్షల తొమ్మిదివేల ఏడువందల ఎనభై మూడు మాత్రమే) ఎన్‌పిఏ (11-03-2023)	ప్లాట్ నెం.192& 193, సర్వే నెం.లు 117, 120, 121, మహదేవ్‌పూర్ గ్రామం, బీబీనగర్, బీబీనగర్ మండలం, నల్గొండ, నల్గొండ, తెలంగాణ-508001
(ఎల్‌సి నెం.08500004712 హైదరాబాద్ మెట్రో బ్రాంచ్), శ్రీ.మేకల రాంరెడ్డి, తండ్రి స్వర్గీయ పెంటారెడ్డి (రుణగ్రహీత), కె.మాధవి మేకల సుహాషిణి యొక్క చట్టబద్ద వారసులు (సహ- రుణగ్రహీత 1), కె.అర్చన మేకల సుహాషిణి యొక్క చట్టబద్ద వారసులు (సహ-రుణగ్రహీత 2)	(రూ.ఒకకోటి డెబ్బైమూడు లక్షల అరవైనాలుగువేల రెండువందల ఇరవైఒకటి మాత్రమే) ఎన్‌పిఏ (10-12-2020)	గ్రీన్‌హిల్స్ కాలనీ, సరూర్‌నగర్ గ్రామం మరియు మండలం మరియు ఎం.పి.పి.ఎల్.బి.నగర్ మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా వద్దగల సర్వే నెం.07లోని 403.83చ.మీ.లకు సమానమైన 483చ.గ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం.22-బి యొక్క సదరన్ పార్ట్ మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: అదే ప్లాట్ యొక్క నార్తన్ పార్ట్, దక్షిణం: 20"వెడల్పు రోడ్, తూర్పు: ప్లాట్ నెం.24పార్ట్, పడమర: ప్లాట్ నెం.22-సి.
(ఎల్‌సి నెం.00700010318 హైదరాబాద్ బ్రాంచ్) ఎఆర్‌ఆర్ బార్ అండ్ రెస్టారెంట్ ప్రతినిధిమైన దీని ప్రొప్రైటర్ రాంరెడ్డి మేకల తండ్రి స్వర్గీయ పెంటారెడ్డి (రుణగ్రహీత), శ్రీ మేకల రాంరెడ్డి తండ్రి స్వర్గీయ పెంటారెడ్డి (సహ-రుణగ్రహీత 1), కె.మాధవి, మేకల సుహాషిణి యొక్క చట్టబద్ద వారసులు (సహ-రుణగ్రహీత 2), కె.అర్చన, మేకల సుహాషిణి యొక్క చట్టబద్ద వారసులు (హామీదారు 1)	(రూ.రెండుకోట్ల పన్నెండులక్షల ఎనభైఒకవేల నాలుగువందల ముప్పైనాలుగు మాత్రమే) ఎన్‌పిఏ (10-12-2020)	ఆస్తి నెం.1: గడ్డిఅన్నారం గ్రామం& గ్రామపంచాయతీ, సర్వే నెం.4, రెవెన్యూ మండలం చార్మినార్, హైదరాబాద్ అర్బన్ జిల్లా, రిజిస్ట్రేషన్ ఉప-జిల్లా, హైదరాబాద్ ఈస్ట్, రంగారెడ్డి జిల్లా వద్దగల 203చ.గ.లు లేదా 192.30చ.మీ.లపై ఇంటి నెం.8-114 (పాత), 7-1/ఎ (న్యూ) కలిగిన ఆవరణ మొత్తం మరియు సరిహద్దులు:ఉత్తరం:మల్లారెడ్డి ఇల్లు, దక్షిణం:పొరుగువారి ఇల్లు, తూర్పు: పొరుగువారి ఇల్లు, పడమర: రోడ్డు. ఆస్తి నెం.2: గడ్డిఅన్నారం గ్రామం& గ్రామపంచాయతీ, సర్వే నెం.4, రెవెన్యూ మండలం చార్మినార్, హైదరాబాద్ అర్బన్ జిల్లా, రిజిస్ట్రేషన్ ఉప-జిల్లా, హైదరాబాద్ ఈస్ట్, రంగారెడ్డి జిల్లా వద్దగల 200చ.గ.లకుగాను 110చ.మీ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం.17/డి పై ఇంటి నెం/డోర్ నెం.7-34గల ఆవరణ మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పురోడ్, దక్షిణం: ప్లాట్ నెం.17/బి పార్ట్, తూర్పు: ప్లాట్‌నం.16, పడమర: 25' వెడల్పు రోడ్.

పైన పేర్కొన్నట్టు PCHFLకు సదరు రుణగ్రహీతలు బకాయిలను చెల్లించుటలో విఫలం చెందితే, ఖర్చులు మరియు తదనంతరం ఏర్పడు పరిణామాలను పూర్తి రిస్కైన చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు వర్తించు రూల్స్ ప్రకారం పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులపై PCHFL అవసరమైన చర్యలు తీసుకోబడును. PCHFL వారి ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా రూపంలో బదిలీచేయుట నుండి చట్టం క్రింద సదరు రుణగ్రహీతలు నిషేధించబడినారు. సదరు చట్టంలోని నియమాలు లేదా అందులోని రూల్స్‌లోని ఏదేని ఉల్లంఘన లేదా ఉల్లంఘించే ఎవరైనా వ్యక్తి, చట్టం క్రింద పేర్కొన్నట్లుగా జైలు శిక్ష మరియు/ లేదా జరిమానాకు బాధ్యత వహించాల్సి ఉంటుంది.

సం/-
తేది: 28-06-2023 (అధీకృత అధికారి)
ప్రదేశం : తెలంగాణ పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ARADHANA COLLEGE OF EDUCATION
Affiliated to Osmania University (Recognized by NCTE)
SY. No. 36 & 37, Kismathpur (V), Rajendranagar (M), R.R.Dist. 500 086

WALK-IN INTERVIEW

PRINCIPAL: Degree along with M.Ed with 55% and Ph.D with 8 years experience in Secondary Teacher Education Institution.

LECTURER: 1. MATHEMATICS

Eligibility : PG Degree in concerned subject along with M.Ed with 55% marks and NET/SET/Ph.D is mandatory

VENUE : University College of Education, OU, On 30-06-2023 at 10:00 am

CONTACT: 040-29703252/53,8008557313

ఫారం A
బహిరంగ ప్రకటన
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2018 యొక్క రెగ్యులేషన్ 6 క్రింద)

మారుతి రిచ్ వెంచర్స్ ప్రయివేట్ లిమిటెడ్ యొక్క రుణదాతలు శ్రద్ధ వహించుట కొరకు

సంబంధిత వివరాలు		
1.	కార్పొరేట్ డెటార్ పేరు	మారుతి రిచ్ వెంచర్స్ ప్రయివేట్ లిమిటెడ్
2.	కార్పొరేట్ డెటార్ యొక్క ఇన్‌కార్పొరేషన్ తేది	15.4.2010
3.	ఇన్‌కార్పొరేటెడ్ చేసిన/ రిజిష్టర్డు చేసిన కార్పొరేట్ డెటార్ క్రింద అథారిటీ	కంపెనీస్ యాక్ట్,1956 (2013లో అప్డేట్ చేయబడింది) కంపెనీ యొక్క పరిమిత వాటాలు(ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ)
4.	కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ గుర్తింపు నెం./ లిమిటెడ్ లియబిలిటీ గుర్తింపు నెంబరు	CIN : U51909TG2010PTC067964
5.	కార్పొరేట్ డెటార్ యొక్క రిజిష్టర్డు ఆఫీసు మరియు ప్రిన్సిపల్ ఆఫీసు (ఏదేని ఉన్నచో) చిరునామా	మారుతి రిచ్ వెంచర్స్ ప్రయివేట్ లిమిటెడ్, ఇ-27, రోడ్ నెం.5,విక్రమ్‌పురి కాలనీ, కార్ఖానా, సికింద్రాబాద్-500026.
6.	కార్పొరేట్ డెటార్‌కు సంబంధించి ఇన్‌సాల్వెన్సీ ప్రారంభ తేది	25-05-2023 (సర్టిఫైడ్ కాపీ నాకు అందుబాటులోకి వచ్చిన తేది:26-06-2023
7.	ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రక్రియ ముగింపు అంచనా తేది	23.12.2023
8.	ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ యొక్క పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	బేతనభొట్ల సుధాకర్ Regn No. IBBI/IPA-003/ICAI-N-00402/2022-23/14091
9.	బోర్డుతో నమోదుచేసుకొన్నట్లు ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.డి-405,గెలాక్సీ అపార్ట్‌మెంట్స్, రాఘవేంద్ర కాలనీ, హైదరాబాద్-500084. మొబైల్ నెంబర్ : 9704719072 Email:bethanabhotla.sudhakar@gmail.com
10.	ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌తో సంప్రదింపుల కొరకు ఉపయోగించవలసిన చిరునామా మరియు ఇ-మెయిల్	ఎ-710,ఉషా ఎన్‌క్లేవ్, సవేరయా కాలనీ, శ్రీనగర్ కాలనీ ఎక్స్‌టెన్షన్, ఎల్లారెడ్డిగూడ,సత్యసాయి నిగమాగమం దగ్గర, హైదరాబాద్, తెలంగాణ-500073. E-mail: marutirichventurescirp@gmail.com
11.	క్లెయింలు దాఖలు చేయుటకు చివరి తేది	11.07.2023
12.	ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌చే నిర్ధారించిన సెక్షన్ 21లోని సబ్-సెక్షన్ (6ఎ) యొక్క క్లాజ్ (బి)లో క్రెడిటార్ల తరగతులు, ఏదైనా ఉన్నచో	వర్తించదు
13.	తరగతిలోని క్రెడిటార్స్ యొక్క అధీకృత ప్రతినిధిగా వ్యవహరించుటకు గుర్తించిన ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ యొక్క పేర్లు (ప్రతి తరగతికి మూడు పేర్లు)	వర్తించదు
14.	(ఎ) సంబంధిత ఫారాలు మరియు (బి) అధీకృత ప్రతినిధుల వివరములు అక్కడ లభించును.	Web link: https://ibbi.gov.in/downloadform.html భౌతిక చిరునామా: పైన కాలమ్ 10 వద్ద పేర్కొన్న విధంగా

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్-1 వారి యొక్క ఆదేశాల మేరకు మెసర్స్ మారుతి రిచ్ వెంచర్స్ ప్రయివేట్ లిమిటెడ్ యొక్క కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రక్రియ 25-05-2023 తేదీన ప్రారంభమైనది. (నాకు ఆర్డర్ కాపీ అందుబాటులోకి వచ్చిన తేది:26-06-2023)

దీనికి అనుగుణంగా మెసర్స్ మారుతి రిచ్ వెంచర్స్ ప్రయివేట్ లిమిటెడ్ యొక్క క్రెడిటర్లను రుజువులతో వారి క్లెయింలను 11-07-2023 తేదీన లేదా ముందుగా ఎంట్రీ నెం.10లో పేర్కొన్న చిరునామాలో ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌కు దాఖలుచేయవలెనని తెలియజేయడమైనది.

ఫైనాన్షియల్ క్రెడిటర్లు రుజువులతో వారి క్లెయింలను ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే దాఖలుచేయాలి. అందరు ఇతర క్రెడిటర్లు రుజువులతోవారి క్లెయింలను నేరుగా, పోస్టు ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా దాఖలుచేయాలి.

ఇతరకు చెందిన ఫైనాన్షియల్ క్రెడిటార్లంలో అనగా ఎంట్రీ నెం.12కు ఎదురుగా లిస్ట్ చేయబడినవారు, అధీకృత ప్రతినిధుల యొక్క ఎంపికను ముగ్గురు ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ నుండి అనగా ఎంట్రీ నెం.13వద్ద సూచించబడినట్లుగా అధీకృత అధికారిగా ఫామ్ సిఎలో చూపబడినట్లుగా (వర్తించదు) వ్యవహరించాల్సి ఉంటుంది.

తప్పుడు లేదా తప్పుదోవ పట్టించు క్లెయిం దాఖలుచేసినట్లయితే జరిమానాలు విధించబడతాయి.

రిజొల్యూషన్ ప్రొఫెషనల్ యొక్క పేరు మరియు చిరునామా
బేతనభొట్ల సుధాకర్
తేది:28-06-2023 మెసర్స్ మారుతి రిచ్ వెంచర్స్ ప్రయివేట్ లిమిటెడ్
ప్రదేశం:హైదరాబాద్ యొక్క ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్

PHAARMASIA LIMITED
Regd Office: Plot No.16, Phase III, IDA, Jeedimetla, Hyderabad-500055
Tel: 040-23095002 Email: phaarmasia@gmail.com URL: www.phaarmasia.in CIN-L24239TG1981PLC002915

ప్రకటన

42వ వార్షిక సర్వసభ్య సమావేశం మరియు రిమోట్ ఇ-ఓటింగ్ సమాచారపు సభ్యులకు నోటీసు

డియర్ మెంబర్స్,

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా 42వ ఏజిఎం నోటీసులో పేర్కొన్నట్టు వ్యాపార నిర్వహణకు ఉమ్మడి వేదిక వద్ద సభ్యులకు భౌతిక హాజరు లేకుండా సెబీ (ఇకమీదట ఉమ్మడిగా "ది సర్క్యులర్"గా పేర్కొనబడును)చే జారీచేసిన సర్క్యులర్ నెం. సెబీ/హెచ్‌ఓ/సిఎఫ్‌డి/సిఎండి2/సిఐఆర్/పి/2022/62, తేది.13 మే, 2022 మరియు సమయానుసారంగా కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసిఏ)చే జారీచేసిన ఇతర సర్క్యులర్లు మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసిఏ) జనరల్ సర్క్యులర్ నెంబ. 2/2022, 5 మే, 2022 మరియు 19/2021 తేది.13 జనవరి, 2022ను అనుసరించి వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసి) లేదా ఇతర ఆడియో విజువల్ మీన్స్ (ఓఏవిఎం) ద్వారా సోమవారం, 10 జులై, 2023న మ.01.00గం.లకు ఐఎస్‌టికి ఫార్మాసియా లిమిటెడ్ యొక్క వాటాదారుల 42వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) నిర్వహించబడును. ఏజిఎం కొరకు ప్రాక్సీ నియమించు వసతి అందుబాటులో లేదు మరియు కావున ప్రాక్సీ ఫారం మరియు అటెండెన్స్ స్లిప్స్ జతచేయుటకు అవసరమైనవి 42వ ఏజిఎం నోటీసులో అనుబంధంలో లేదు. 31 మార్చి, 2023తో ముగిసిన సంవత్సరానికి ఆర్థిక స్టేట్‌మెంట్స్‌తోసహా సంవత్సరం కొరకు వార్షిక రిపోర్టు మరియు 42వ ఏజిఎం నోటీసును, ఎంసిఏ సర్క్యులర్ మరియు సెబీ సర్క్యులర్‌ను అనుసరించి కంపెనీ లేదా వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో వారి ఇమెయిల్ అడ్రస్‌లను నమోదుచేసిన అట్టి సభ్యులందరికీ ఇమెయిల్ ద్వారా మాత్రమే పంపబడును. వీసి/ఓఏవిఎం ఫెసిలిటీ ద్వారా మాత్రమే సభ్యులు 42వ ఏజిఎంలో చేరవచ్చును మరియు పాల్గొనవచ్చును. 40వ ఏజిఎం సమయంలో ఇ-ఓటింగ్ సిస్టం ద్వారా ఓటును వినియోగించుటకు లేదా రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్‌లో పాల్గొను విధానం మరియు 42వ ఏజిఎంలో పాల్గొనుటకు సూచనలు 42వ ఏజిఎం నోటీసులో పేర్కొనబడినవి. వీసి/ఓఏవిఎం ఫెసిలిటీ ద్వారా పాల్గొంటున్న సభ్యులను కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 103 క్రింద కోరం పరిగణించుట నిమిత్తం లెక్కించబడును. 42వ ఏజిఎం నోటీసు మరియు వార్షిక రిపోర్టు కంపెనీ యొక్క వెబ్‌సైట్: https://phaarmasia.in పై మరియు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్ వెబ్‌సైట్: www.bseindia.com పై మరియు సిడిఎస్ఎల్ వెబ్‌సైట్: www.evotingindia.com పై కూడా లభించును.

డిపాజిటరీలతో ఇమెయిల్ అడ్రస్‌లు నమోదుచేయని వారు దిగువ విధానంలో ఏజిఎం నోటీసులోని ప్రతిపాదిత తీర్మానాలపై ఇ-ఓటింగ్‌కు లాగిన్ క్రెడెన్షియల్ పొందవచ్చును.

1. ఫిజికల్ షేర్‌హోల్డర్స్ కొరకు-కంపెనీ/ ఆర్‌టిఏ ఇమెయిల్ ఐడికి అవసరమైన వివరాలు అనగా ఫోలియో నెంబరు, వాటాదారు పేరు, షేర్ సర్టిఫికెట్ స్కాన్ కాపీ (ఫ్రంట్ & బ్యాక్), పాన్ (పాన్ కార్డు యొక్క సెల్ఫ్‌అటెస్టెడ్ స్కాన్ కాపీ), ఆధార్ (ఆధార్ కార్డు యొక్క సెల్ఫ్‌అటెస్టెడ్ స్కాన్ కాపీ) సమర్పించాలి.
2. డీమాట్ షేర్‌హోల్డర్స్ కొరకు-కంపెనీ/ ఆర్‌టిఏ ఇమెయిల్ ఐడికి డీమాట్ ఖాతా వివరాలు (సిడిఎస్ఎల్-16 డిజిట్ బెనిఫిషియరీ ఐడి లేదా ఎన్ఎస్‌డిఎల్ 16 డిజిట్ డిపిఐడి + సిఎల్ఐడి), పేరు, క్లయింట్ మాస్టర్ లేదా కన్సాలిడేటెడ్ ఖాతా స్టేట్‌మెంట్ కాపీ, పాన్ (పాన్ కార్డు యొక్క సెల్ఫ్‌అటెస్టెడ్ స్కాన్ కాపీ), ఆధార్ (ఆధార్ కార్డు యొక్క సెల్ఫ్‌అటెస్టెడ్ స్కాన్ కాపీ) సమర్పించాలి.

మీ ఇమెయిల్ అడ్రస్ శాశ్వతంగా రిజిస్టర్ చేయుటలో భాగంగా వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ ద్వారా డిపాజిటరీతో ఎలక్ట్రానిక్ హోల్డింగ్‌కు సంబంధించి వారి ఇమెయిల్ అడ్రస్‌లను సభ్యులు నమోదు చేసుకోవాలి.

కంపెనీస్ (మేనేజ్‌మెంట్ & అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 20తో చదవగల కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 108 మరియు సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 44, ఇన్‌స్టిట్యూట్ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా మరియు ఎంసిఏచే జారీచేసిన సెక్రటేరియల్ స్టాండర్డ్-2 అనుసరించి, నోటీసులో పేర్కొన్న అన్ని తీర్మానాలపై సిడిఎస్ఎల్‌చే కల్పించిన రిమోట్ ఇ-ఓటింగ్ (ఏజిఎంకు ముందు) మరియు ఇ-ఓటింగ్ (ఏజిఎం సమయంలో) సేవల ద్వారా ఎలక్ట్రానికల్లీ వారి ఓటును వినియోగించు సదుపాయం సభ్యులకు కల్పించబడినది. కంపెనీల చట్టం, 2013 యొక్క నియమాలు మరియు రూల్స్‌ను అనుసరించి వివరాలు దిగువ ఇవ్వబడినవి.

1. నోటీసులు పంపించు పూర్తిఅయిన తేది: 19 జూన్, 2023;
2. ఎలక్ట్రానిక్ ఓటింగ్‌చే ఓటింగ్ ప్రారంభ తేది& సమయం: శుక్రవారం, 07 జులై, 2023న ఉ.09.00గం.లు
3. ఎలక్ట్రానిక్ ఓటింగ్‌చే ఓటింగ్ ముగింపు తేది& సమయం: ఆదివారం, 09 జులై, 2023న సా.05.00గం.లు
4. వార్షిక సర్వసభ్య సమావేశంలో సమయంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్‌ద్వారా సభ్యులు వారి ఓటును వేయవచ్చును.
5. రిమోట్ ఇ-ఓటింగ్ ఆదివారం, 09 జులై, 2023న సా.05.00గం.ల తరువాత అందుబాటులో ఉండదు.
6. ఏజిఎంకు ముందుగా రిమోట్ ఇ-ఓటింగ్‌చే వారి ఓటును వినియోగించిన సభ్యులు వీసి/ఓఏవిఎం వసతిచే ఏజిఎంలో పాల్గొనవచ్చును కానీ ఏజిఎం సమయంలో ఇ-ఓటింగ్ వసతిచే మళ్లీ ఓటింగ్‌కు అనుమతి ఉండదు.
7. కటాఫ్ తేది. 03.07.2023 నాటికి ఫిజికల్ లేదా డీమెటీరియల్జ్ రూపంలో వాటాలను కలిగియున్న సభ్యులు సిడిఎస్ఎల్ యొక్క ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టం ద్వారా 42వ ఏజిఎం నోటీసులో పేర్కొన్న సాధారణ & ప్రత్యేక వ్యాపారాలపై ఎలక్ట్రానికల్లీ వారిఓటును వినియోగించవచ్చు.
8. వాటాలను కలిగియున్న మరియు నోటీసు డిస్పాచ్ తరువాత కంపెనీ సభ్యుడిగా మారినా వ్యక్తి ఏజిఎంకు హాజరు కావచ్చును మరియు కంపెనీ & స్టాక్ ఎక్స్ఛేంజీ వెబ్‌సైట్‌లో లభించు ఏజిఎం నోటీసులో ఇచ్చిన సూచనలను అనుసరించుటచే లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను పొందవచ్చును.
9. కటాఫ్ తేది నాటికి మాత్రమే డిపాజిటరీచే నిర్వహించబడిన సభ్యుల రిజిస్టర్ లేదా బెనిఫిషియల్ రిజిస్టర్‌లో పేరు నమోదు కాబడిన వ్యక్తి మాత్రమే ఏజిఎం వద్ద ఓటింగ్ లేదా రిమోట్ ఇ-ఓటింగ్ వసతి అందుబాటులో ఉంటుంది.
10. ఎలక్ట్రానిక్ ఓటింగ్ సూచనల కొరకు, 42వ ఏజిఎంలో పేర్కొన్న సూచనలను వాటాదారులు అనుసరించాలి మరియు ఎలక్ట్రానిక్ ఓటింగ్ సంబంధించి ఏవేని ప్రశ్నలు లేదా సమస్యలు కలిగియుంటే, మీరు తరచుగా అడిగిన ప్రశ్నలు (ఎఫ్ఏక్యూస్) మరియు హెల్ప్ సెక్షన్ క్రింద www.evotingindia.co.in వద్ద లభించు ఇ-ఓటింగ్ మ్యానువల్‌ను పరిశీలించవచ్చు

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మండి ఇ-ఓటింగ్ మరియు ఏజిఎం హాజరు గురించిన మేని ప్రశ్నలు లేదా సమస్యలు కలిగియుంటే, మీరు తరచుగా అడిగిన ప్రశ్నలు (ఎఫ్ఏక్యూస్) మరియు హెల్ప్ సెక్షన్ క్రింద www.evotingindia.co.in వద్ద లభించు ఇ-ఓటింగ్ మ్యానువల్‌ను పరిశీలించవచ్చు లేదా helpdesk.evoting@ cdslindia.com కు ఇమెయిల్ వ్రాయవచ్చును.

ఎలక్ట్రానిక్ మీన్స్ ద్వారా ఓటింగ్ కొరకు వసతికి సంబంధించి అన్ని సాధకబాధకల విషయంలో శ్రీ.రాకేష్ దాల్వీ, మేనేజర్ (సిడిఎస్ఎల్), సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్, ఏ వింగ్, 25వ అంతస్తు, మారథాన్ ఫ్యూచరెక్స్, మఫత్‌లాల్ మిల్ కాంపౌండ్, ఎన్ ఎం జోషి మార్గ్, లోయర్ ప్యారెల్ (వెస్ట్), ముంబయి-400013 వారిని సంప్రదించండి లేదా helpdesk.evoting@cdslindia.comకు ఇమెయిల్ చేయండి లేదా 022-23058543/43 పై కాల్ చేయండి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున మరియు కొరకు
Phaarmasia Limited.
సం/-
తేది: 19-06-2023 వై.ఎస్.భాస్కర్ రావు
ప్రదేశం: హైదరాబాద్ పూర్తికాలిక డైరెక్టర్
DIN No: 00019052

మనువాద ట్రోలింగ్ ముఠాల ఆటకట్టిస్తాం

జర్నలిస్ట్ తులసిచందుకు అండగా నిలుస్తాం

- రౌండ్‌టేబుల్‌లో పలు సంఘాల హామీ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వాస్తవాలను జీర్ణించుకోలేని మనువాద ట్రోలింగ్ ముఠాల ఆటకట్టించేందుకు ఎక్కడిదాకా వెళ్లేందుకైనా సిద్ధమనీ, ప్రభుత్వాలు ఆ ముఠాలపై కచ్చితంగా కఠిన చర్యలు తీసుకోవాలని పలు స్వచ్ఛంద సంస్థలు, రాజకీయపార్టీలు, జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేశారు. దుర్మార్గమైన అసభ్య భాషతో మహిళలను కించపర్చడం, ప్రగతిశీల ఆలోచనలపై అసహనాన్ని వ్యక్తం చేయడం వ్యవస్థాగతంగా జరుగుతున్నాయన్నారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే), ప్రెస్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ (పీసీహెచ్), నెట్‌వర్క్ ఆఫ్ ఉమెన్ ఇన్ మీడియా ఇండియా (ఎన్‌డబ్ల్యూఎమ్), హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్‌యూజే), తెలంగాణ స్టేట్ స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అండ్ మేగజైన్స్ అసోసియేషన్ సంయుక్తాధ్వర్యంలో మంగళవారం నాడిక్కడి ప్రెస్‌క్లబ్‌లో 'జర్నలిజం- ట్రోల్‌ముఠాలు' అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. జర్నలిస్టు తులసిచందు, ప్రొఫెసర్ హరగోపాల్, సీనియర్ జర్నలిస్టులు డాక్టర్ కే రామచంద్రమూర్తి, పాశం యాదగిరి, ఆంధ్రజ్యోతి సంపాదకులు కే శ్రీనివాస్, వీక్షణం సంపాదకులు ఎన్ వేణుగోపాల్, ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం విభాగం మాజీ అధిపతి ప్రొఫెసర్ పద్మజాషా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మీడియా సలహాదారు దేవులపల్లి ఆమర్, సామాజిక కార్యకర్త సజయ, సీనియర్ జర్నలిస్టు రాజకుమారి, కార్టూనిస్టు నర్సిం, డాక్టర్ మిత్ర, తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక అధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, మహిళాట్రాన్స్‌జెండర్స్ జేఏసీ నేత దేవి, తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు అంబటి నాగయ్య సహా అనేక స్వచ్ఛంద సంస్థలు, రాజకీయపార్టీలు, మహిళా సంఘాలు, సివిల్‌సొసైటీ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నిజాల్ని పరిశోధించి, పరిశీలించి ప్రగతిశీల భావజాలంతో నిర్భయంగా అనేక అంశాలపై విశ్లేషణాత్మకంగా మాట్లాడుతున్న తులసిచందుపై బీజేపీ మనువాద ట్రోలింగ్ ముఠాలు వ్యక్తిత్వాన్ని కించపర్చేలా సోషల్ మీడియాలో రాతలు రాస్తున్నాయనీ, అలాంటి చేష్టల్ని ముక్తకంఠంతో ఖండిస్తున్నామని చెప్పారు.

జర్నలిస్టు తులసిచందుకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. గౌరీలంకేష్ సహా ప్రగతిశీలంగా ప్రశ్నించే మహిళల్నే ఈ ముఠాలు టార్గెట్ చేస్తున్నాయనీ, పెయిడ్ ట్రోలింగ్ ముఠాల ఏర్పాటును బీజేపీ ప్రారంభిస్తే, ఆ దాడిని ఎదుర్కొనేందుకు అధికారంలో ఉన్న ప్రతిపక్షాలు కూడా ఇలాంటి చర్యలకే పాల్పడుతున్నాయని వివరించారు. అందుకే ఇలాంటి చిల్లర రాతలపై ఎవరూ చర్యలు తీసుకోవట్లేదని విశ్లేషించారు.

పిరికితనంతో వ్యవహరించే ఇలాంటి ముఠాలు ఎక్కడా సొంతపేర్లు రాసుకోవనీ, తప్పుడు పేర్లు, చిరునామాలతో నిర్లజ్జ రాతలకు తెగబడుతున్నాయని ఈసడించారు. ప్రజా జర్నలిజం పెరుగుతున్నదన్నారు. కేంద్రప్రభుత్వం 'మేం చెప్పిందే రైట్-మీరు చెప్పేది తప్పు' అనే ధోరణిలో సోషల్‌మీడియా మార్గదర్శకాలను రూపొందించిందని వివరించారు. నిజాల్ని నిర్భయంగా చెప్తున్న గొంతులపై కత్తులు స్వైరవిహారం చేస్తున్న రోజుల్లో ఉన్నామనీ, కానీ ప్రశ్నించే ఆ గొంతుల్ని తప్పక కాపాడుకోవాలని ఆకాంక్షించారు. దానికోసం తులసిచందు వంటి వారికి సంపూర్ణ మద్దతు, సహకారం అందిస్తామని తెలిపారు.

తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి : జె.వెంకటేశ్

ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం డైరెక్టర్ శ్రీనివాసాచారికి వినతి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయంలో 20 ఏండ్ల నుంచి పనిచేస్తున్న 24 మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తొలగించడం సరిగాదనీ, వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జె.వెంకటేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఈ మేరకు హైదరాబాద్‌లో తెలంగాణ ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం డైరెక్టర్ శ్రీనివాసాచారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ.. పాత కాంట్రాక్టు గడువు ముగిసిందనే కారణంతో ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి కార్మికులను విధుల్లోకి అనుమతించట్లేదన్నారు. దీంతో మూడు నెలలుగా ఉద్యోగం, జీతాలు లేక ఆ కుటుంబాలు చాలా ఇబ్బంది పడుతున్నాయని డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలనీ, చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ పాఠ్య పుస్తక ముద్రణాలయ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు ఎం.వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి ఆర్. ఈశ్వర్‌బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ నటరాజ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హత్యకు ఎమ్మెల్సీ కుట్ర

ఈటల జమున సంచలన ఆరోపణలు



నవతెలంగాణ -మేడ్చల్

ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను చంపడానికి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి రూ.20 కోట్లు సుపారీ ఇచ్చి కుట్ర పన్నారని ఈటల రాజేందర్ భార్య జమున సంచలన ఆరోపణలు చేశారు. మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలోని వారి నివాసంలో మంగళవారం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. చిల్లర పాడి కౌశిక్‌రెడ్డిని ఎమ్మెల్సీని చేసి హుజురాబాద్ ప్రజల మీదికి సీఎం కేసీఆర్ వదిలిపెట్టారని విమర్శించారు. ఈటల రాజేందర్‌కు, తమ కుటుంబ సభ్యులకు ఏమైనా జరిగితే సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిదే బాధ్యత అని హెచ్చరించారు. కౌశిక్‌రెడ్డికి మహిళలు, బీసీ సామాజిక తరగతి మీద ఎలాంటి గౌరవం లేదన్నారు. ఎమ్మెల్సీ పదవి నుంచి కౌశిక్ రెడ్డిని వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. చెల్పూర్ సర్పంచ్ మహేందర్‌గౌడ్‌పై అక్రమ కేసు పెట్టి అరెస్టు చేసి పోలీసులతో కొట్టించి.. దాన్ని వీడియో కాల్‌లో చూపించాలని ఒత్తిడి చేసిన రాక్షసుడు పాడి కౌశిక్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా ఉద్యోగుల పట్ల ఆయన అసభ్యంగా ప్రవర్తిస్తూ పంచాయతీ కార్యదర్శిని యూజ్ లెస్ ఫెల్లో అని తిట్టారని తెలిపారు. రైతును సిగ్గు లేదా అని తిట్టారని, రైస్ మిల్లుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

మాజీ ఎంపీ సోలిపేట రామచంద్రారెడ్డి కన్నుమూత



(ఫైల్)

నవతెలంగాణ-బంజారాహిల్స్/
నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాజ్యసభ మాజీ సభ్యులు సోలిపేట రామచంద్రారెడ్డి(92) మంగళవారం తెల్లవారుజామున హైదరాబాద్‌లో కన్నుమూశారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందారు. ఎంపీగా, ఎమ్మెల్యేగా తన తండ్రి సోలిపేట రామచంద్రారెడ్డి ప్రజాజీవితంలో మచ్చలేని ఓ తెల్లని కాగితం వల్లె ఉన్నారని ఆయన కుమారుడు ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రజలకు నిస్వార్థంగా సేవనంది.. చివరి శ్వాస వరకు ప్రజా సంక్షేమానికి పాటుపడ్డారని చెప్పారు.

సిద్దిపేట జిల్లా చిట్టాపూర్ గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి తెలంగాణ రైతాంగ పోరాటంలో పాల్గొన్నారు. రామచంద్ర రెడ్డి సిటీ కాలేజీలో పట్టభద్రులై రాజకీయాల్లోకి వచ్చారు. చిట్టాపూర్ సర్పంచ్‌గా, దొమ్మాట శాసనసభ్యునిగా, రాజ్యసభ సభ్యునిగా సేవలందించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

మాజీ ఎంపీ సోలిపేట మృతి పట్ల కాసాని సంతాపం

రాజ్యసభ మాజీ సభ్యుడు సోలిపేట రామచంద్రారెడ్డి మతి పట్ల తెలుగుదేశం తెలంగాణ శాఖ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ సంతాపాన్ని తెలియజేశారు. తొలి తరం కమ్యూనిస్టు నేత, తెలంగాణ రైతాంగ పోరాటంలో పాల్గొన్న సోలిపేట రామచంద్రారెడ్డి, రాజకీయాలలో మచ్చలేని నాయకునిగా జీవించారని గుర్తు చేశారు.

సర్పంచ్ పదవితోపాటు సమితి అధ్యక్షునిగా, జిల్లా సహకార బ్యాంక్ అధ్యక్షునిగా, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా, ఎమ్మెల్యేగా, ఎంపీగా పలు హోదాల్లో ప్రజాసేవ చేశారని చెప్పారు. ఆయన ఆత్మకుశాంతి చేకూ రాలని ఆకాంక్షించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని కాసాని జ్ఞానేశ్వర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆయనది ఆదర్శవంతమైన జీవితం : సీఎం కేసీఆర్ సంతాపం



రాజ్యసభ మాజీ సభ్యులు సోలిపేట రామచంద్రారెడ్డి మరణం పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సంతాపాన్ని ప్రకటించారు.తొలితరం కమ్యూనిస్టు నేతగా, నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న సోలిపేట జీవితం ఆదర్శవంతమైనదని సీఎం తెలిపారు. తన రాజకీయ జీవితంలో సర్పంచి స్థాయి నుంచి ఎమ్మెల్యేగా, ఎంపీగా ప్రజా జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగిన క్రమం రేపటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సిద్దిపేట ప్రాంత వాసిగా, రాజకీయ, సామాజిక రంగాల్లో సోలిపేట ఆచరించిన కార్యాచరణ, ప్రజా జీవితంలో కొనసాగుతున్న తమ లాంటి ఎందరో నేతలకు ప్రేరణగా నిలిచిందని తెలిపారు. రామచంద్రారెడ్డి మరణంతో తెలంగాణ మరో తొలి తరం ప్రజానేతను కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సీఎం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సోలిపేట రామచంద్రారెడ్డి మరణంపట్ల రాష్ట్ర శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి, మంత్రులు హరీశ్ రావు, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, వి.శ్రీనివాస్ గౌడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి తదితరులు సంతాపాన్ని ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సీపీఐ(ఎం) నివాళి

సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీ.వీ.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీ.జీ.నర్సింహారావు సోలిపేట రామచంద్రారెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బెఫీ సంతాపం

సోలిపేట రామచంద్రారెడ్డి మరణం పట్ల బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బెఫీ) సంతాపం తెలిపింది. ఈ మేరకు బెఫీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వెంకట్రామయ్య, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.వి.హరీశ్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కె.తిలక్, ఉపాధ్యక్షులు ఎన్.సుందర్ రామ్ ప్రసన్న తదితరులు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ప్రజల ఆకాంక్షల మేరకు ఆర్టీసీ ఆధునీకరణ

మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

- ఎంజీబీఎస్‌లో రక్తదాన శిబిరం ప్రారంభం



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ప్రజల ఆకాంక్షల మేరకు ఆర్టీసీని ఆధునీకరిస్తున్నామని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. హైదరాబాద్‌లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్‌లో మంగళవారం రక్తదాన శిబిరాన్ని ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం బస్టాండ్‌లోని మూత్రశాలలు, స్టాల్స్, ప్లాట్‌ఫాంలను పరిశీలించారు. బస్టాండ్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 101 కేంద్రాల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశామని, దీని ద్వారా సుమారు 8వేల మంది రక్తదానం చేస్తారని అన్నారు. తీవ్ర నష్టాల్లో ఉన్న ఆర్టీసీని సీఎం కేసీఆర్ నేతృత్వంలో లాభాల బాట పట్టిస్తున్నామని, ఆర్టీసీలో పని చేసే ప్రతి ఒక్కరికీ అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ప్రజలను ఆర్టీసీ వైపు తిప్పేందుకు ఎన్నో ప్రయోగాత్మక నిర్ణయాలు తీసుకుంటూ కొత్త కొత్త పథకాలు తీసుకొస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే ఆర్టీసీ కార్గో సర్వీసులు, మహిళలకు, వయోవృద్ధులకు డిస్కౌంట్ టికెట్, ఉచిత మూత్రశాలలు, జీవా మంచినీటి బాటిళ్లతోపాటు బస్టాండు ప్రాంగణాలను ఆధునీకరిస్తున్నామన్నారు. ఎలక్ట్రిక్, ఏసీ, వోల్వో బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఎండీ వీసీ సజ్జనార్ మాట్లాడుతూ.. రెండేండ్లుగా ఆర్టీసీని ప్రజలు బాగా ఆదరిస్తున్నారని, రాబోయే రోజుల్లో మరింత ఆదరిస్తారనే నమ్మకం ఉందని అన్నారు. త్వరలోనే శ్రీశైలానికి టూర్ ప్యాకేజీ అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌ఆర్టీసీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సంగ్రామ్ సింగ్ టీ పాటిల్, ఈడీలు పురుషోత్తం, మునిశేఖర్, కృష్ణకాంత్, రంగారెడ్డి ఆర్‌ఎం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

విధానాలపై పని చేసే వారిని చట్టసభలకు పంపించాలి

మూడుముక్కలాట తీరులో రాజకీయ పార్టీలు

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

మంచి విధానాలపై పని చేసే వారిని చట్టసభలకు పంపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పూటకో పార్టీ రోజుకో పార్టీ మారే నాయకులు తయారయ్యారని, ప్రజా సంక్షేమాన్ని మరిచి సొంత స్వలాభం.. స్వార్థం కోసం పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రాజకీయ గందరగోళం నెలకొందని, ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారని అన్నారు. రాజకీయ పార్టీల నాయకుల తీరు అసహ్యించుకునే రీతిలో ఉందని విమర్శించారు. ప్రజా ప్రయోజనాలు లేవని, ఈ విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని చెప్పారు. అధికారంలోకి వచ్చి ప్రజల సొమ్మును దోచుకోవడమే పనిగా పెట్టుకుంటున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై మాట్లాడే నాయకులు కరువయ్యారని, విధానాలపై మాట్లాడేది కేవలం వామపక్షాలేనని చెప్పారు. వామపక్షాల ప్రతినిధులు చట్టసభల్లో ఉంటే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ప్రజలు ఈ విషయాలను గుర్తుంచుకొని ప్రజల కోసం పనిచేసే నాయకులను ఎంచుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, జిల్లా నాయకులు రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రతిపైసా పునరావాసానికే కేటాయించాలి

- కేంద్ర ప్రాజెక్టుపై మోడీది బాధ్యతారాహిత్య వ్యవహారం : కుక్కునూరు బహిరంగ సభలో సీపీఐ(ఎం)ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
- టీడీపీ, జనసేన నాయకుల పూర్తి మద్దతు



ఏలూరు : పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ముందుగా ప్రతి పైసా పునరావాసానికే ఖర్చు చేయాలని సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా ఈ నెల 20వ తేదీన అల్లూరి జిల్లా నెల్లిపాకలో ప్రారంభమైన పోలవరం పోరుకేక మహాపాదయాత్ర ఎనిమిదో రోజు మంగళవారం ఏలూరు జిల్లా కుక్కునూరు, జీలుగుమిల్లి మండలాల్లో కొనసాగింది. ఉదయం కుక్కునూరు మండలం దాచారం గ్రామంలో పాదయాత్ర ప్రారంభమై కుక్కునూరు చేరుకుంది. అనంతరం కుక్కునూరులో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వై.నాగేంద్రరావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులకు పునరావాసం కల్పించాలనే ప్రధాన డిమాండ్‌తో పాదయాత్ర సాగుతుందన్నారు. గతేడాది జులైలో వచ్చిన వరదల సమయంలో తాను ఇక్కడకు వచ్చానని, కనీసం తాగునీరు కూడా అందించలేని పరిస్థితి ఉందని విమర్శించారు. ఆ సమయంలో ఇండ్లు ఖాళీ చేసి పునరావాస కాలనీలకు వెళ్లినవారు చాలామంది అక్కడే ఉన్నారన్నారు. వరదలకు ఇండ్లు కోల్పోవడంతో ఇక్కడకు వచ్చే పరిస్థితి లేకుండాపోయిందన్నారు. 37 మీటర్లకు మునిగిపోయే గ్రామాలను 45.72 కాంటూరులో చేర్చడం బాధాకరమన్నారు. నిర్వాసిత కాలనీలకు వెళ్తే అక్కడ కనీస వసతుల్లేవన్నారు. పోలవరం ప్రాజెక్టుపై పనికిమాలిన లెక్కలు చెబుతున్నారని విమర్శించారు. మళ్లీ వరదలు వస్తాయని ముందస్తు జాగ్రత్తలు చేపట్టకుంటే ఈసారి ప్రజలు క్షమించరన్నారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు అని, దీనిపై మోడీ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని శ్రీనివాసరావు అన్నారు. కేంద్రం మెడలు వంచాల్సిన జగన్ ప్రభుత్వం కాళ్లు పట్టుకుంటుందన్నారు. కేసులు మాఫీ చేస్తాం తప్ప నిధులు ఇచ్చేదిక లేదు అన్నట్లు కేంద్రం పెద్దలు మాట్లాడుతున్నారన్నారు. ఇప్పటికే పదేండ్లు పూర్తయిందని, ప్రభుత్వం ఇప్పటికైనా ప్రతిపైసా పునరావాసానికే ఖర్చుపెట్టాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి, మంతెన సీతారాం, వి.వెంకటేశ్వరరావు, లోకనాథం, ఐద్వా ఏపీ రాష్ట్ర అధ్యక్షులు ప్రభావతి, నేతలు తెల్లం రామకృష్ణ, నాగమణి, డిఎస్‌విడి.ప్రసాద్, గుడిపాటి నరసింహారావు పాల్గొన్నారు.ప్రభుత్వానికి నిర్వాసితుల సమస్యలు పట్టడంలేదని టీడీపీ,జనసేన నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. పాదయాత్రకు తాము పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు. ఏపీపై కేంద్రం కక్ష తీర్చుకుంటుందని ప్రత్యేక హోదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్ అన్నారు. సీపీఐ(ఎం)ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతో కలిసి చలసాని శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు.

ప్రకటన

బహనాగా బజార్ (బాలాసోర్) రైలు ప్రమాదంలో మరణించిన వారి బంధువులందరికీ/సమీప రక్తసంబంధీకులకు

12841 షాలిమార్ - ఎమ్‌జిఆర్ చెన్నై సెంట్రల్ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ మరియు 12864 ఎస్ఎమ్‌విబి హౌరా ఎక్స్‌ప్రెస్ బహనాగా బజార్, జిల్లా-బాలాసోర్ (ఒడిశా) వద్ద ఇటీవల జరిగిన రైలు ప్రమాదంలో మరణించిన వారి బంధువులు/సమీప రక్తసంబంధీకులను భారతీయ రైల్వే ఇందుమూలంగా అభ్యర్థించడమేమనగా ఇంకా గుర్తించబడని మృతదేహాలను క్లెయిమ్ చేయడానికి మరణించిన వారితో వారి గుర్తింపు మరియు సంబంధాన్ని ధ్రువీకరించడానికి వారి DNA నమూనాలను ఇవ్వగలరు.

వేదిక
అకడమిక్ బ్లాక్ (కమిటీ రూమ్), AIIMS, భువనేశ్వర్

దయచేసి దిగువ తెలుపబడిన అధికారులను సంప్రదించగలరు.

139
భారతీయ రైల్వే హెల్ప్‌లైన్
శ్రీ దిగంబర్ పాధి, అసిస్టెంట్ పర్సనల్ ఆఫీసర్, మొబైల్ - 8455887604
శ్రీ బిస్వనాథ్ పాధి, అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్, మొబైల్ - 8455885967
శ్రీ బి. తపన్ కుమార్, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్, మొబైల్ - 8455885040
శ్రీ వికాస్ కుమార్, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్, మొబైల్ - 8455885041
భువనేశ్వర్ రైల్వే స్టేషన్‌లో సహాయం కొరకు: 0674-2534027
ఈస్ట్ కోస్ట్ రైల్వే కంట్రోల్ రూమ్ వద్ద సహాయం కొరకు, భువనేశ్వర్ 8455885999
మరియు ఖుర్దా రోడ్ వద్ద- 8455887999

భారతీయ రైల్వేలు

PUB : 0694 A0972

సంపాదకీయం

విద్యపై నిర్లక్ష్యమేలా..?

'దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే నిర్మించబడుతుంది' అన్నారు ప్రముఖ విద్యావేత్త కోఠారి. అయితే ఇక్కడ తరగతి గది అంటే నాలుగ్గోడలు కాదు. ఆ గదిలో కూర్చునే విద్యార్థులు, పాఠ్యపుస్తకాలు, పాఠాలు బోధించే ఉపాధ్యాయులు, మౌలిక సదుపాయాలు. ఇవన్నీ సరిగా ఉంటేనే

> రాష్ట్రంలో యూనివర్సిటీల్లోనూ బోధనా సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. పోస్టుల భర్తీలో తీవ్ర జాప్యం జరుగుతుంది. ఒక్కో వర్సిటీలో సగటున ఖాళీలు 73శాతం ఉన్నాయి. గత సెప్టెంబర్ నుండి నియామకాల మండలి బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. చివరకు బిల్లును రాష్ట్రపతి పరిశీలనకు పంపినా ఫలితం లేకుండా పోయింది. ఇలా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం పట్ల వివక్ష చూపుతుంది. ఫలితంగా విద్యార్థుల బంగారు భవిత ప్రశ్నార్థకంగా మారింది.

విద్యార్థులు విద్యను అభ్యసించగలరు. భవిష్యత్తూ నిర్మితమవుతుంది. నాణ్యమైన విద్య అందినప్పుడే యువతలో సామాజిక విలువలు, చైతన్యం, ఆర్థికవృద్ధి సాధ్యమవుతుంది. పరోక్షంగా, ప్రత్యక్షంగా విద్యాభివృద్ధి మిగిలిన అన్ని రంగాలపై ప్రభావం చూపుతుంది. అయితే ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై మూడువారాలు గడిచిపోయింది. కానీ విద్యాసంస్థల్లోని సమస్యలు మాత్రం అలాగే కొనసాగుతున్నాయి. విద్యారంగం పట్ల మన ఏలికల నిబద్ధతకు ఇదో ఉదాహరణ.

ఏడాదికేడాది విద్యారంగానికి బడ్జెట్‌లో కోతలు విధిస్తున్నారు. మన రాష్ట్రంలో అయితే కేవలం 6.57శాతం మాత్రమే విద్యారంగానికి కేటాయిస్తున్నారు. ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు పరిస్థితి ఇలాగే ఉంది. ఈ తొమ్మిదేండ్ల కాలంలో 1200 ప్రభుత్వ పాఠశాలలు మూతబడ్డాయి. ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య రాష్ట్రంలో 21శాతంగా ఉంది. వీటిలో 95శాతం ప్రాథమిక పాఠశాలలే. దేశ వ్యాప్తంగా కూడా సింగిల్ టీచర్ పాఠశాలలు పెరుగుతున్నట్టు కేంద్ర ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. రాష్ట్రంలో సాధారణ ప్రభుత్వ పాఠశాలలు, ఇతర సంక్షేమశాఖల పరిధిలోని గురుకులాలు, కేంద్ర ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు కలిపి 30,723 ఉండగా వీటిలో 6,392 బడులు ఒక్క టీచర్‌తోనే నడుస్తున్నాయి. టీచర్ల కొరత ఇంతగా ఉంటే ఇక విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా అందుతుంది!



సగం పాఠశాలలకు సరిపడా తరగతి గదులు, మంచినీటి సౌకర్యాలు లేవు. ఇక మరుగుదొడ్ల సౌకర్యం లేక అమ్మాయిలు మంచినీళ్ళు తాగడమే మానేశామని చెప్పడం ఎన్నోసార్లు వింటూనే ఉన్నాం. ఆటస్థలంలేని పాఠశాలలు 12వేల వరకు ఉన్నాయి. ఇక మధ్యాహ్న భోజన పరిస్థితి దారుణంగా ఉంది. నాణ్యతలేని తిండితో పిల్లలు అనారోగ్యాలకు గురవుతున్నారు. కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తా మన్నారు. దీనికోసమే గురుకుల విద్యాసంస్థలను కూడా ప్రారంభించారు. అవి మాత్రమే నేటి విద్యావసరాలను తీర్చగలవా? అవి కూడా కొంత మేరకే పని చేస్తున్నాయి. అక్కడా సౌకర్యాల కొరత కొనసాగుతూనే ఉంది.

ఇక విద్యాశాఖలో ఖాళీలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. ఏండ్ల తరబడి ఇన్‌చార్జీలతోనే కొనసాగుతున్నాయి. 607 మండలాలలకు 17మంది ఎంఈఓలు మాత్రమే ఉన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు, డీఈఓల వంటి ప్రధాన పోస్టులు ఎక్కువ శాతం ఇన్‌చార్జీలతోనే నడుస్తున్నాయి. దాంతో విద్యా బోధన పర్యవేక్షణ కష్టంగా మారిందని సంబంధిత అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షకు పైగా ఉపాధ్యాయులు, సుమారు 26లక్షలకు పైగా విద్యార్థులు ఉన్న పాఠశాలల విద్యా విభాగంలో కనీస పర్యవేక్షణ కరువైంది.

కాలేజీలు ప్రారంభమై నెల పూర్తి కావస్తున్నది. అయినా ప్రభుత్వ ఇంటర్మీడియట్ కాలేజీల్లో విద్యార్థులకు ఇప్పటి వరకు పాఠ్యపుస్తకాలు అందలేదు. ఇంటర్‌బోర్డ్ అధికారులు ప్రింటింగ్ ఆర్డర్ ఇచ్చినా తెలుగు అకాడమీ సకాలంలో స్పందించలేదు. దాంతో పుస్తకాలు లేకుండా పాఠాలు ఎలా చదవాలంటూ విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. కేజీబీవీ, ఎడ్యుకేషన్ సొసైటీ గురుకులాలు, మోడల్ స్కూళ్లలో సుమారు లక్షమంది వరకు ఇంటర్ చదువుతున్నారు. కాలేజీ ప్రారంభమైన రోజే పుస్తకాలు ఇస్తామంటూ గొప్పలు చెప్పారు. కానీ 25రోజులు గడిచినా ఇప్పటికీ అందించలేకపోయారు.

రాష్ట్రంలో యూనివర్సిటీల్లోనూ బోధనా సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. పోస్టుల భర్తీలో తీవ్ర జాప్యం జరుగుతుంది. ఒక్కో వర్సిటీలో సగటున ఖాళీలు 73శాతం ఉన్నాయి. గత సెప్టెంబర్ నుండి నియామకాల మండలి బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. చివరకు బిల్లును రాష్ట్రపతి పరిశీలనకు పంపినా ఫలితం లేకుండా పోయింది. ఇలా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం పట్ల వివక్ష చూపుతుంది. ఫలితంగా విద్యార్థుల బంగారు భవిత ప్రశ్నార్థకంగా మారింది.

మొత్తంగా విద్యారంగంలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉన్నాయి. మరోపక్క ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యారంగంపై రాష్ట్రాలను పక్కనపెట్టి కేంద్రం పెత్తనం చేస్తున్నది. నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి విద్యార్థులకు శాస్త్రీయ విద్యను దూరం చేస్తున్నది. విద్యా విధానం ఇలా ఉంటే దేశ భవిష్యత్ ఎలా ఉంటుందో పౌరసమాజం ఆలోచించాలి. ఇప్పటికైనా విద్యార్థి సంఘాలు చేస్తున్న పోరాటాలను పరిశీలించి, సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది.

పుతిన్‌పై కిరాయి సేన విఫల తిరుగుబాటు

ఇరవై రెండు సంవత్సరాల పాటు రష్యాలో తిరుగులేని అధినేతగా ఉన్న వ్లదిమిర్ పుతిన్ నాయకత్వానికి తొలిసారిగా వాగ్నర్ కిరాయి సాయుధ మూక రూపంలో విఫల సవాలు ఎదురైంది. ఒక్క తూటా కూడా పేలకుండా తిరుగుబాటు ముగిసినప్పటికీ పుతిన్ బలహీనత వెల్లడైంది. తన లక్ష్యం పుతిన్‌ను అధికారం నుంచి తొలగించటం కాదని, తిరుగుబాటు నేత ఎవగెనీ ప్రిగోఝిన్ సోమవారంనాడు ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. ఈ ఉదంతానికి సంబంధించి అనేక ప్రశ్నలకు సమాధానం లేదు. దీని గురించి ఊహించిందే అన్నట్లుగా పశ్చిమ దేశాల స్పందన ఉంది. అధికార గణం తగిన సన్నద్ధతను ప్రదర్శించలేదని మాస్కో మీడియా విమర్శించింది. మిలిటరీ అధికారులతో వచ్చిన పేచీలే దీనికి మూలమా లేక నాటో హస్తం ఉందా అన్నది తేలాల్సి ఉంది. పరస్పర విరుద్ధంగా మాట్లాడిన ప్రిగోఝిన్ తన బలాన్ని ఎక్కువ అంచనా వేసుకొని తిరుగుబాటు జరిపాడా లేక మరొకటా అన్నది స్పష్టం కాలేదు.



ఎం. కోటేశ్వరరావు

మాస్కోను పట్టుకుంటామంటూ ఉక్రెయిన్ లోని రష్యా ఆధీనంలో ప్రాంతాల నుంచి బయలు దేరిన ఈ ప్రయివేటు దండు (పిఎంసి) జూన్ 24 శనివారంనాడు ఒక్క తూటాను కూడా పేల్చకుండానే సరిహద్దులోని రష్యా నగరమైన రోస్టోవ్ అన్ డాన్‌లోని మిలిటరీ కేంద్రాన్ని స్వాధీనం చేసుకొన్నది. అక్కడి నుంచి మాస్కో నగరానికి 360 కిలోమీటర్ల దూరంలో ఉండగా(కొన్ని వార్తల ప్రకారం రెండు వందల కిమీ) నాటకీయ పరిణామాల మధ్య తన దళాలు వెనక్కు తిరుగుతున్నట్లు, తిరిగి ఉక్రెయిన్‌లో పోరు జరుగుతున్న ప్రాంతాలకు వెళ్లాలని వాగ్నర్ కంపెనీ అధిపతి ఎవగెనీ ప్రిగోఝిన్ ప్రకటించాడు. రష్యా మిత్రదేశమైన బెలారస్ అధినేత అలెగ్జాండర్ లుకషెంకో మధ్య వర్తిత్వంలో కుదిరినట్లు చెబుతున్న రాజీ మేరకు వాగ్నర్ దళం, దాని అధిపతి మీద ఎలాంటి విచారణ ఉండదు. దళాలు తిరిగి ఉక్రెయిన్‌లో ఉన్న ప్రాంతానికి వెళతాయి. అధిపతి ప్రిగోఝిన్‌కు బెలారస్ ఆశ్రయం కల్పిస్తుంది. వాగ్నర్ దళాలు తమ వద్ద ఉన్న ఆయుధాలను వెంటనే అప్పగిస్తే వారి మీద ఎలాంటి విచారణ ఉండదు. తిరుగుబాటులో పాల్గొనని వారిని మిలిటరీ కాంట్రాక్టుదళంలో సర్దుబాటు చేస్తారు. జూలై ఒకటవ తేదీలోగా వారు దరఖాస్తు చేసుకోవాలి. రాజీ వార్త వెలువడిన కొద్ది గంటల్లోనే స్వాధీనం చేసుకున్న రోస్టోవ్ నగరం నుంచి వాగ్నర్ దళం వైదొలిగింది. ప్రిగోఝిన్ శుక్రవారంనాడు ఒక ప్రకటన చేస్తూ అవసరం లేకున్నా ఉక్రెయిన్ మీద పుతిన్ పోరుకు దిగాడని, దాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించాడు. తమ దళాల మీద రక్షణ మంత్రి సెర్గీ షోయిగు ఆదేశాల మేరకు రాకెట్లు, హెలికాప్టర్లు, ఫిరంగులతో మిలిటరీ దాడి చేసి రెండువేల మందిని హతమార్చినట్లు ఆరోపించాడు. తమ తిరుగుబాటుకు కారణం ఇదే అని చెప్పాడు. షోయిగుతో భేటీ తరువాత సైనిక దళాల చీఫ్ వాలెరి గెరాసిమోవ్ తమ దండు మీద దాడులకు ఆదేశించినట్లు ఆరోపించాడు. ఈ ఆరోపణను మిలిటరీ తిరస్కరించింది. ఉక్రెయిన్‌లోని బఖుమట్ పట్టణాన్ని స్వాధీనం చేసుకోవటంలో వాగ్నర్ దళం కీలకపాత్ర పోషించింది.

అంతకు ముందు దేశ పౌరులనుద్దేశించి టీవీలో మాట్లాడిన పుతిన్ తిరుగుబాటును వెన్నుపోటుగా, విద్రోహంగా వర్ణిస్తూ దీనివెనుక ఉన్న వారిని శిక్షించాలని చెప్పాడు. ఈ కారణంగా ఉక్రెయిన్‌పై మిలిటరీ చర్య ఆగదన్నాడు.

> నాటో నేతలతో ప్రిగోఝిన్ సంబంధాల్లో ఉన్నట్లు కుట్ర తరువాత కొన్ని సూచనలు వెలువడ్డాయి. ఉక్రెయిన్‌పై అవసరం లేకున్నా దాడికి దిగినట్లు పుతిన్ మీద ఆరోపణే అందుకు నిదర్శనం. మూడు వారాలుగా జరుపుతున్న ఎదురుదాడుల్లో ఉక్రెయిన్ భారీగా నష్టపోతున్నట్లు వార్తలు వస్తున్న తరుణంలో తిరుగుబాటు జరిగింది. తిరుగుబాటు ఆశ్చర్యం కలిగించలేదన్నట్లుగా అమెరికా, పశ్చిమ దేశాల స్పందన ఉంది. బెలారస్ నేత లుకషెంకోతో వాగ్నర్ యజమాని జరిపిన రాజీ చర్చల్లో రష్యా రక్షణ మంత్రి షోయిగు, సైనిక అధికారి వాలెరీ గెరాసిమోవ్‌ను తొలగించేందుకు, వాగ్నర్ దళాన్ని ఆఫ్రికా పంపేందుకు అంగీకరించినట్లు నిర్ధారణకాని వార్తలు వచ్చాయి.

తిరుగుబాటు ప్రారంభం కాగానే బెలారస్ నేత లుకషెంకో ఒక ప్రకటన చేస్తూ పుతిన్‌కు మద్దతు ప్రకటించాడు. మరో ప్రయివేటు దండు చెచెన్ దళాల నేత కదరివ్ కూడా ఉక్రెయిన్‌లో ఉన్న మూడువేల మంది తమ వారిని వాగ్నర్ దళం మీద పోరుకు పంపుతున్నట్లు చెప్పాడు. వాగ్నర్ దళాలు వస్తున్న మార్గంలో అనేక చోట్ల తనిఖీ కేంద్రాలు, భారీ ఎత్తున రష్యన్ మిలిటరీ సాయుధ శకటాలను రంగంలోకి దించారు, మాస్కో చుట్టూ భద్రతను పటిష్టం కావించారు.

అరవై రెండు సంవత్సరాల ప్రిగోఝిన్ ఒక నేరగాడు. పదేండ్ల పాటు జైలులో ఉండి విడుదలైన తరువాత ఆహార సరఫరా కాంట్రాక్టరు అవతారమెత్తాడు. ఆ క్రమంలో పుతిన్ వంట వాడని ఎగతాళి చేసేంతగా దగ్గరయ్యాడు. మిలిటరీ అధికారులతో సంబంధాలు పెట్టుకొని వారి మద్దతుతో జైళ్లలోని నేరగాండ్లు, నిరుద్యోగులను చేరదీసి వాగ్నర్ కంపెనీ పేరుతో కిరాయి సాయుధ దళాన్ని ఏర్పాటు చేశాడు. మిలిటరీ అందచేసిన ఆయుధాలు, నిధులతో లిబియా, సిరియా తదితర దేశాల్లో అమెరికా వినియోగించిన ఐఎస్ కిరాయి మూకలను ఎదుర్కొనేందుకు పని చేశాడు. దాని కొనసాగింపుగానే ఉక్రెయిన్‌లోని డాన్‌బాస్ ప్రాంతంలో ఉక్రెయిన్ మిలిటరీతో తలపడి ఆప్రాంతాలను పట్టుకోవటంలో, క్రిమియాను స్వాధీనం చేసుకోవటంలో కూడా కీలక పాత్ర పోషించాడు. 2016 ఎన్నికల్లో డోనాల్డ్ ట్రంప్‌కు వ్యతిరేకంగా కొంత మందితో కలసి సామాజిక మాధ్యమంలో ప్రచారం చేసినట్లు కూడా వెల్లడైంది. తమ వద్ద పాతికవేల మంది ఉన్నట్లు ప్రిగోఝిన్ ప్రకటించాడు. మరో పాతిక వేల మంది కలుస్తారని, తిరుగుబాటులో కలసి వచ్చే వారందరినీ కలుపుకుంటామన్నాడు. తాము ఎందుకోసమైతే బయలు దేరామో అది ముగిసిన తరువాత మాతృదేశాన్ని కాపాడుకొనేందుకు తిరిగి వస్తామని చెప్పాడు. రక్షణ మంత్రి దేశాన్ని, పుతిన్‌ను కూడా తప్పుదారి పట్టించాడన్నాడు.

ఎక్కడైనా మిలిటరీ లేదా పారామిలిటరీ తిరుగుబాట్ల గురించే ఇప్పటి వరకు ప్రపంచానికి తెలుసు. తొలిసారిగా కిరాయి మిలిటరీ ఒక పెద్ద దేశంలో విఫల కుట్రకు పాల్పడటం ఇదే ప్రథమం. ప్రపంచంలో ఇలాంటి సంస్థలు 16వేల వరకు ఉన్నట్లు అంచనా. వీటిలో ఓడలు, గనులు, చమురు బావుల వంటి వాటికి సాయుధ కాపలాతో పాటు ఎవరు డబ్బులిస్తే వారి తరఫున ఇతర దేశాలు మీద యుద్ధాలు చేసేందుకు కూడా జనాలను పంపుతాయి. కొంత మంది వర్ణించినట్లు పురాతన వృత్తులలో రెండవదిగా కిరాయి మిలిటరీ ఉంది. అధికారికంగా లేదా అనధికారికంగా మన దేశంతో సహా దాదాపు అన్ని దేశాలూ పిఎంసిలను కలిగి ఉన్నాయి. వివిధ దాడుల్లో అమెరికా సైనికులు మరణించటంపై తలెత్తిన నిరసన కారణంగా గడచిన మూడు దశాబ్దాలుగా అమెరికా కిరాయి మూకలను రంగంలోకి దించుకతోంది. దీంతో సైనికుల మరణాలను తగ్గించుకోవచ్చు, పౌరుల నుంచి నిరసనలు ఉండవు. నిరంతరం మిలిటరీని పోషించాలంటే ఖర్చుకూడా ఎక్కువ. రాబోయే రోజుల్లో అధికారిక మిలిటరీ బదులు ఇలాంటి వారితోనే యుద్ధాలు జరిగే అవకాశాలు లేకపోలేదని నిపుణులు చెబుతున్నారు. 1990 దశకంలో ప్రతి 50మంది మిలిటరీ సిబ్బందికి ఒకరు కాంట్రాక్టు ప్రయివేటు మిలిటరీ ఉండగా ఇప్పుడు పదికి ఒకరు ఉన్నట్లు అంచనా. ఆయుధాలతో పాటు పిఎంసిల నిర్వహణ పెద్దలాభసాటి వ్యాపారంగా మారింది. లాటిన్ అమెరికాలో పోలీసుల కంటే కిరాయి సిబ్బంది ఎక్కువగా ఉన్నారని చెబుతున్నారు. 1990లో అమెరికా త్రివిధ



దళాల్లో 21లక్షల మంది సిబ్బంది ఉండగా ప్రస్తుతం 14లక్షలకు కుదించారు. ఆఫ్ఘనిస్తాన్‌లో అధికారిక మిలిటరీ కంటే ఇలాంటి కిరాయి దళాలనే అమెరికా ఎక్కువగా దింపింది. అక్కడ అమెరికా 14లక్షల కోట్ల డాలర్లు ఖర్చు పెట్టగా మూడో వంతు ప్రయివేటు మిలిటరీ కాంట్రాక్టర్లకే వెళ్లింది. 2001లో 140 బి.డాలర్లు చెల్లించగా 2019 నాటికి 370 బి.డాలర్లకు పెరిగింది. ఇరాక్ మీద దాడి చేసిన అమెరికా, దాని మిత్ర దేశాలు కూడా అదే చేశాయి. కొన్ని కంపెనీలు పిఎంసి కంపెనీల పేరుతో స్టాక్ మార్కెట్లో వాటాలను కూడా అమ్ముతున్నాయి.


సిరియా ప్రభుత్వాన్ని కూలదోసేందుకు అమెరికా పిఎంసిలను రంగంలోకి దింపగా వాటిని ఎదుర్కొనేందుకు రష్యా కూడా వాగ్నర్ వంటి కంపెనీలను మోహరించింది. చమురు సంపదలున్న అరేబియా దేశాలు ఇలాంటి వాటిని పెద్ద ఎత్తున వినియోగిస్తున్నాయి. ఎమెన్ వంటి చోట్ల అదే జరిగింది. లాటిన్ అమెరికాలో నిరంకుశ పాలకులు ఇలాంటి దళాలతో ప్రతిపక్షాల నేతలు, ఇతరుల మీద దాడులు, హతమార్చటం వంటి దారుణాలకు పాల్పడ్డారు. ఇప్పటికీ కొనసాగుతోంది. ఏ ప్రయివేటు మిలిటరీ చరిత్రను చూసినా వారి వెనుక మిలిటరీ అధికారులు ఉంటారు. వారికి శిక్షణ ఇచ్చేది కూడా వారే.

ప్రపంచ మిలిటరీ చరిత్రను చూసినపుడు క్రీస్తుపూర్వం నుంచి తరువాత కూడా కిరాయి సైనికుల ప్రస్తావన, వినియోగం కనిపిస్తుంది. ఆసియా దేశాలపై దండెత్తిన అలెగ్జాండర్ సేనలో ఐదువేల మంది వరకు ఉన్నారని చరిత్రకారులు చెప్పారు. అతన్ని ఎదుర్కొన్న పర్షియా మిలటరీలో పదివేల మంది గ్రీకులు ఉన్నారు. మన దేశంలోని పాలకులు కూడా కొందరు గ్రీకులను తెచ్చుకున్నట్లు వారిని యవనులుగా వర్ణించినట్లు చరిత్రలో ఉంది. రోమ్ పాలకులు తమ సామ్రాజ్యాన్ని కాపాడుకొనేందుకు, దానిపై దాడులు చేసేందుకు ఇతర దేశాలూ కూడా వేలాది మంది కిరాయి బంట్లను సమకూర్చుకున్నాయి. చైనా యుద్ధ ప్రభువులు కూడా ఇరుగుపొరుగు దేశాలకు చెందిన వారిని కిరాయికి తెచ్చుకున్నారు. చివరికి క్రైస్తవ మతంలో పోప్‌లు కూడా కిరాయి మూకలను రంగంలోకి దించారు. దక్షిణ ఫ్రాన్సులోని కాథర్స్ అనే క్రైస్తవ తెగవారి మీద 1.209లో పోప్ మూడవ ఇన్నోసెంట్ పవిత్ర యుద్ధం పేరుతో కిరాయి మూకలతో దాడి చేయించినట్లు ఉంది.

ఇక వర్తమాన అంశానికి వస్తే వాగ్నర్ కంపెనీ నేత తిరుగుబాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు అమెరికా గూఢచారులు పసిగట్టి జోబైడెన్‌కు సమాచారమందించినట్లు అమెరికా మీడియా పేర్కొన్నది. ఈ సమాచారం పుతిన్‌కు ఎందుకు అందలేదు అన్నది ప్రశ్న. ఒక వేళ తెలిసి ఉంటే తగిన జాగ్రత్తలతో రోస్టోవ్ నగరంలోని మిలిటరీ కేంద్రం వద్ద భద్రతా చర్యలెందుకు తీసుకోలేదు? అనేక ప్రశ్నలకు ప్రస్తుతం సమాధానాలు లేవు. తమకు చెల్లించాల్సిన మొత్తాలకు కోత పెట్టారని విమర్శించినట్లు, దళాన్ని మిలిటరీ ఆధీనంలో ఉంచేందుకు వాగ్నర్ తిరస్కరించినట్లు వార్తలు వచ్చినప్పటికీ జాగ్రత్తలు తీసుకోలేదు. నాటో నేతలతో ప్రిగోఝిన్ సంబంధాల్లో ఉన్నట్లు కుట్ర తరువాత కొన్ని సూచనలు వెలువడ్డాయి. ఉక్రెయిన్‌పై అవసరం లేకున్నా దాడికి దిగినట్లు పుతిన్ మీద ఆరోపణే అందుకు నిదర్శనం. మూడు వారాలుగా జరుపుతున్న ఎదురుదాడుల్లో ఉక్రెయిన్ భారీగా నష్టపోతున్నట్లు వార్తలు వస్తున్న తరుణంలో తిరుగుబాటు జరిగింది. తిరుగుబాటు ఆశ్చర్యం కలిగించలేదన్నట్లుగా అమెరికా, పశ్చిమ దేశాల స్పందన ఉంది. బెలారస్ నేత లుకషెంకోతో వాగ్నర్ యజమాని జరిపిన రాజీ చర్చల్లో రష్యా రక్షణ మంత్రి షోయిగు, సైనిక అధికారి వాలెరీ గెరాసిమోవ్‌ను తొలగించేందుకు, వాగ్నర్ దళాన్ని ఆఫ్రికా పంపేందుకు అంగీకరించినట్లు నిర్ధారణకాని వార్తలు వచ్చాయి. ప్రిగోఝిన్‌పై దేశద్రోహ విచారణ కొనసాగుతుందని కూడా సోమవారంనాడు కొన్ని వార్తలు పేర్కొన్నాయి. తిరుగుబాటుకు తగినంత మద్దతు లభించకపోవటం, వాగ్నర్ దళంలోని కొందరు కమాండర్లు కూడా సిద్ధం కాలేదని వార్తలు వచ్చినందున నేత తోకముడిచినట్లు చెబుతున్నప్పటికీ ఎక్కడా మిలిటరీ ఎందుకు ప్రతిఘటించలేదు, విఫలమైన తరువాత అణచివేయకుండా పుతిన్ రాజీకి ఎందుకు అంగీకరించాడు? ఒక వేళ శిక్షిస్తే ఇతర కిరాయి దళాలు తన పట్టునుంచి జారతాయని భావించారా? పుతిన్ ఒక బూర్జువా, వాగ్నర్ కంపెనీని పెంచి పోషించటంలో అతగాడేమీ తక్కువ తినలేదు. పశ్చిమ దేశాలు చెబుతున్నట్లు పుతిన్–రక్షణ మంత్రి– మిలిటరీ అధికారుల మధ్య నిజంగానే సంబంధాలు సజావుగా లేవా? పుతిన్ మీద కాదు నా తిరుగుబాటు అని చెబుతున్న ప్రిగోఝిన్ ఎవరి మీద కుట్రకు తెరలేపినట్లు? ఏం జరుగుతోంది, ఏం జరగబోతోంది? ప్రస్తుతానికి సశేషమే.

సెల్: 8331013288

స్వతంత్ర జర్నలిస్టు "తులసి చందు"కు మద్దతుగా నేనిప్పుడు మాట్లాడుతున్న. ఎందుకంటే మూడేండ్ల క్రితం నేను చేసిన భావప్రకటనకు నొచ్చుకున్న మూకలు సోషల్ మీడియాలో చేసిన దాడిని చవిచూసిన అనుభవం నాకు ఉంది. ఒక జర్నలిస్టుగా నేను రాసిన వ్యాసం వల్ల నా వాట్సాప్ బూతు పురాణాలతో నిండిపోయింది. ఫేస్‌బుక్ బ్లాక్ చేసుకోవాల్సి వచ్చింది. ఫోన్ లిఫ్ట్ చేస్తే ఏ బెదిరింపు, ఏ మాటలు పడాల్సివస్తుందో తెలియని స్థితి. కుటుంబ సభ్యులను కోడ్ చేస్తూ ఆడవారిని ఇలాంటి మాటలు అనకూడదు అనే సంస్కారం కూడా లేకుండా ఆ "మూకో"లు చేసిన సోషల్ మీడియా దాడిని చవిచూశాను. పోలీసు కేసులు పెట్టాలని, తల తీసేయాలని, మర్మాంగాన్ని కోయాలని, ఇంట్లో ఆడవారిని లైంగికదాడి చేసి బుద్ధి చెప్పాలని ఆ "మూకో"లు చేసిన సోషల్ మీడియా దాడి ఎలా ఉంటుందో తెలిసినవాడిని నేను. ఇంకా సూటిగా చెప్పాలంటే కాలక్రమంలో రాజద్రోహిగా జైలులో బంధించబడిన వాడిని. ఆ కేసును ఇంకా ఎదుర్కొంటున్న వాడిని. అందుకే స్వతంత్ర జర్నలిస్టు "తులసి చందు" పరిస్థితి, మానసిక స్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవడానికి నాకొంచెం ఎక్కువగా అవకాశం ఉంటుందని చెప్పదలుచుకున్న. ఏమో చెప్పలేం... ఈ రోజు సోషల్ మీడియా దాడి మాత్రమే జరిగింది. ఏదో



'తులసి చందు' కోసం...

ఒకరోజు "తులసి చందు"పై కూడా రాజద్రోహి ముద్రపడొచ్చు. గౌరీ లంకేష్‌లాగా హత్యకు గురికావచ్చు. అందుకే ఇప్పుడు నేను ఆమె పక్షాన మాట్లాడదలుచుకున్న.

ఇప్పటికే భారత ప్రజాస్వామ్యం ఒక క్రమపద్ధతిలో విధ్వంసమైపోతున్నది. అన్నీ చూస్తూ మెజారిటీ పౌర సమాజం నిర్లిప్తంగా ఉంటున్నది. ఈ నిర్లిప్తత ఏమాత్రం మంచిది కాదు. ఇక సమస్య తనదాక రానప్పుడు ప్రజాస్వామ్యం, హక్కుల, పాలకుల విధానాల గురించి వేదికల మీద గొప్పగా మాట్లాడి ఆచరణలో ఆమడదూరంలో ఉండే సోకాల్డ్ జ్ఞానుల వల్ల ఏం ఉపయోగం లేదనేది నా భావన. ఎందుకంటే... నేనూ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని మనం గొప్పగా చెప్పుకునే దేశంలోనే జీవిస్తున్న కాబట్టి. ఇంతకీ "తులసి చందు" చేసిన తప్పేంటి..? ప్రజాస్వామ్య దేశంలో భావప్రకటన చేయడం, జరుగుతున్న పరిణామాలను విశ్లేషించడమే నేరమా..? ఆమె చేసిన వీడియో విశ్లేషణలు అంతగా నొప్పిస్తే మొత్తం మీడియా రంగమే తమ గుప్పిట్లో ఉన్నవారు చేయాల్సినది ఏమిటి..? వారు కూడా ప్రజాస్వామ్య పద్ధతిలో "డిబేట్" సాగించాలి. కానీ ఇవేమి చేయకుండా మానసికంగా వేధించడమేంటి? ఇష్టమొచ్చినట్లుగా బెదిరించడమేంటి? ఇది అధికార ఆధిపత్యానికి నిదర్శనం కాదా..? ఇంకెవరూ మాట్లాడొద్దు. అందులో ఒక మహిళా అసలే మాట్లాడొద్దు... అనే సంకేతమా ఇది? ఇదా ప్రజాస్వామ్యం. ప్రజాస్వామ్యంలో మహిళల స్థానం ఇదేనా..? ఈ పాలకులు మహిళలకు ఇచ్చే భరోసా ఇదేనా... ఈ స్థితిని ఎదుర్కొంటున్నది ఒక తులసి చందు మాత్రమే కాదు, గతం నుండి ఎదుర్కొంటున్న మహిళలు ఉన్నారు. భవిష్యత్తులో ఇంకెందరో ఇండొచ్చు. మాట్లాడే గొంతులను, కలాలను ఎలాగూ పాలకులు అణిచేయాలని చూస్తారు. అది రకరకాల పద్ధతుల్లో కట్టడి చేస్తారు. సోషల్ మీడియా దాడికావచ్చు, భౌతిక దాడి కావచ్చు, కేసులు పెట్టి, జైల్లో పెట్టి, చివరాకరకు చంపేసి కూడా కట్టడి చేస్తారు. అందుకే, ఈ పౌరసమాజం ఎరుకతో ఉండాలి. పౌరసమాజానికి అవసరమైన మనుషులను కాపాడుకోవాలి. ఈ సందర్భంలో "తులసీ చందు"కు మద్దతుగా నిలుస్తున్న వ్యక్తులకు, శక్తులకు సెల్యూట్. అయితే ఈ సంఘీభావం మాత్రమే సరిపోదు. ఇంకా నిర్లిప్తంగా ఉన్న పౌర సమాజం ఉలిక్కిపడి నిద్రలేచేలా ఉండాలి. ప్రశ్నించే వారిని, మాట్లాడే వారిని, రాసేవారిని, భావప్రకటన చేసేవారిని కాపాడుకునేలా, ఒక ధైర్యాన్ని నింపేలా సంఘీభావ ఉద్యమం జరగాలి. తులసీ చందు ఒంటరి కాదు అనే సంకేతాన్నివ్వాలి. ప్రశ్నించే వారికి, భావప్రకటన చేసేవారికి, మాట్లాడేవారికి ధైర్యాన్ని ఇచ్చేలా, ధ్వంసమవుతున్న ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేలా పౌరసమాజం బాధ్యతాయుతమైన పాత్రను పోషించాలి.

చివరగా... "ఆంటోనియా గ్రాంసీ" మాటలు ఇక్కడ సందర్భోచితంగా భావిస్తున్న. "గ్రాంసీ" మాటల్లో... నిర్లిప్తులంటే నాకు నిలువెల్లా అసహ్యం..! బతికి ఉండడమంటే, అటో ఇటో నిలబడడమేనన్నది నా నమ్మకం. నిజంగా సజీవులుగా వున్న వాళ్ళు పౌరులుగానూ, పక్షపాతులుగా ఉండక తప్పదన్నది నా మరో విశ్వాసం. నిర్లిప్తత, నిరాసక్తత అనేవి – పరాన్నభుక్కులు గానూ, పెడబుద్ధులు గానూ మనుగడ సాగించడమే తప్ప జీవ లక్షణాలు కావు.! అందుకే, నిర్లిప్తులంటే నాకు నిలువెల్లా అసహ్యం.!! ఇవి "గ్రాంసీ" మాటలు. మీకు నచ్చినా నచ్చకపోయినా ఇది సత్యమే అని గ్రహించాలి. స్వతంత్ర జర్నలిస్టు "తులసి చందు" ఎటు నిలబడాలో తేల్చుకుంది. ఆమె భావ ప్రకటనే అందుకు సాక్ష్యం. ఇక తేల్చుకోవాల్సింది పౌర సమాజమే...

- రాజేందర్ దామెర్ల

మణిపూర్‌ను పట్టించుకోని మోడీ!

> బీజేపీ ఆడిన ఈ మోసపూరితమైన క్రీడ, మెయితేల్లో బీరేన్‌సింగ్ ప్రభుత్వ నిజ స్వరూపాన్ని బయటపెట్టింది. కుకీలకు సంబంధించినంత వరకు, వారు పూర్తిగా బీరేన్‌సింగ్‌కు వ్యతిరేకంగా ఉన్నారు. అసలు తమ సమస్యలన్నింటికీ మూల కారణం ఆయనేనని వారు అభిప్రాయ పడుతున్నారు. కుకీ కొండ ప్రాంత జిల్లాల్లోని పదిమంది ఎంఎల్ఏలు ఇప్పుడు కుకీ ఏరియాకు ప్రత్యేక ప్రభుత్వం కావాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఎంఎల్ఎల్లో చాలామంది బీజేపీకి చెందినవారే. ఈ మొత్తం వ్యవహారంలో అత్యంత ఆసక్తి కలిగించే అంశమేమంటే ప్రధాని నరేంద్ర మోడీ మౌనం పాటించడం. మణిపూర్‌లో పరిస్థితి గురించి ఆయన ఇప్పటివరకు ఒక్క మాట కూడా మాట్లాడలేదు.

మణిపూర్ మంటలు ఈశాన్య భారతంలో బీజేపీ విచ్ఛిన్నకర రాజకీయాలకు ప్రతీకగా మారాయి. కేవలం నాలుగు మాసాల క్రితమే, ఫిబ్రవరిలో ఈశాన్య ప్రాంతంలోని త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ ఎన్నికల్లో ఆ పార్టీ సాధించిన విజయాన్ని నరేంద్రమోడీ ప్రజలతో పంచుకున్నారు. ఈశాన్య ప్రాంతంలోని క్రైస్తవులు కూడా బీజేపీని ఆమోదించారని ఆయన చెప్పుకున్నారు. ఇప్పటికి ఏడువారాల నుండి అంటే మే 3వ తేదీ నుండి మణిపూర్‌లో హింస ప్రబలుతోంది. సాయుధ ముఠాల ఘర్షణలు, హత్యలు, గృహ దహనాలు రాష్ట్రాన్ని ధ్వంసం చేశాయి. వందలాది ఇళ్ళు, దాదాపు 200 చర్చిలు, 17 ఆలయాలు తగలబడ్డాయి. ఇంఫాల్‌లో రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రి ఇంటిని కూడా వదిలిపెట్టలేదు. సైన్యంతో పాటుగా 35వేల కేంద్ర సాయుధ పోలీసు బలగాలను రాష్ట్రంలో మోహరించినప్పటికీ సాయుధ కుకీలు, మెయితే గ్రూపుల దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. మృతుల సంఖ్య వంద దాటింది. సహాయ శిబిరాల్లో 50వేల మందికి పైగా నిర్వాసితులు తలదాచుకున్నారు.

పూర్తిగా హింస గుప్పిట్లో రాష్ట్రం విలవిలలాడుతూ 26రోజులు గడిచిన తర్వాత మే 29న కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాష్ట్రంలో పర్యటించారు. ఆయన పర్యటన గానీ, ఆయన ప్రకటించిన చర్యలు గానీ హింసను అదుపు చేయలేకపోయాయి. ఇరుపక్షాలకు చెందిన తీవ్రవాద శక్తులు రాష్ట్రంలో కొరవడిన శాంతి భద్రతల పరిస్థితులను అవకాశంగా తీసుకుని వ్యవహరిస్తుండటంతో మెయితే, కుకీల మధ్య తలెత్తిన విభేదాలు మరింత ప్రస్ఫుటమయ్యాయి. మణిపూర్ చాలా సున్నితమైన సరిహద్దు రాష్ట్రం. ఇక్కడ 36జాతులు, మత కమ్యూనిటీలు జీవిస్తుండటంతో వైవిధ్యతకు పేరెన్నికగా ఉన్నది. ఈ కమ్యూనిటీల్లో ప్రధానమైనవి- మెయితే కమ్యూనిటీ, ఇంఫాల్ లోయలో ప్రధానంగా వీరు ఉంటారు. హిందూ మతాన్ని లేదా దేశీయ సనమహి మతాన్ని వీరు పాటిస్తారు. ఇక కుకీలు, నాగాలు మిగిలిన రెండు కమ్యూనిటీలు. వీరు ప్రధానంగా క్రైస్తవులు. వీరు కాకుండా, ఇంకా అనేక చిన్న చిన్న గిరిజన కమ్యూనిటీలు, ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు ఉంటారు. దశాబ్దాల తరబడి, వివిధ జాతులకు చెందిన సాయుధ గ్రూపుల తీవ్రవాద కార్యకలాపాలతో మణిపూర్ ఇబ్బందులు పడుతోంది. గతంలో నాగాలు, కుకీల మధ్య ఘర్షణలు జరిగేవి. 2017లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడంతో ఆర్ఎస్ఎస్, దాని అనుబంధ సంస్థలు మెయితేలను హిందూ శక్తిగా సంఘటితపరిచి క్రైస్తవులైన కుకీలపై ఎక్కుపెట్టడంలో చురుకుగా వ్యవహరించాయి. ఇది మెయితే-కుకీ సంఘర్షణకు దారితీసింది. అంతిమంగా హిందూ-క్రైస్తవ ఘర్షణగా కూడా రూపుదిద్దుకుంది.

మయన్మార్ నుండి చిన్ శరణార్థులు వేలాదిగా వలస రావడంతో ఇటీవల కాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారింది. 2021లో అధికారం చేజిక్కించుకున్న మిలటరీ అణచివేతకు పాల్పడటంతో దాని నుండి తప్పించుకోవడానికి చిన్ శరణార్థులు మణిపూర్ వలస వచ్చేశారు. చిన్ కమ్యూనిటీ అంటే కుకీ జాతికి చెందినవారే. మిజోరాం, మణిపూర్ రెండు రాష్ట్రాల్లోనూ ఈ శరణార్థులను వారి జాతికి చెందిన బంధువులే స్వాగతించారు. ఆశ్రయం



ఇచ్చారు. అయితే భారత ప్రభుత్వం వారికి శరణార్థుల హోదా ఇవ్వడానికి తిరస్కరిస్తోంది. వారిని అక్రమ, చట్టవిరుద్ధమైన మైగ్రెంట్లుగా ప్రకటించింది.రిజర్వ్ ఫారెస్టుల నుండి ఖాళీ చేసే చర్యలు చేపట్టడం ద్వారా బీరేన్ సింగ్ ప్రభుత్వం పరిస్థితిని మరింత దారుణంగా మార్చింది. దీనివల్ల పెద్ద సంఖ్యలో కుకీ కుటుంబాలు ప్రభావితమయ్యాయి. గంజాయి సాగుపై అణచివేత చర్యలు కూడా కుకీలపై తీసుకున్న ఘర్షణాయుత చర్యగా చూడాల్సి ఉంది. అరంబాయి తెంగోల్, మెయితే లీపన్ వంటి మెయితే తీవ్రవాద గ్రూపులను ఆర్ఎస్ఎస్-బీజేపీలు ప్రోత్స హిస్తున్నాయి. పైగా ఈ మెయితే గ్రూపులు కుకీలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాయి. వారిని చట్టవిరుద్ధంగా జొరబడిన బయటి వ్యక్తులుగా ముద్ర వేస్తున్నారు. ఎన్నికల సమయంలో తమకు సాయం చేసేందుకు కొన్ని కుకీ సాయుధ తీవ్రవాద గ్రూపులను ఎంపిక చేసుకున్నట్లు బయటపడటంతో బీజేపీ బూటకపు ఎత్తుగడ వెలుగులోకి వచ్చింది. 2019 జూన్‌లో సాయుధ కుకీ గ్రూపు నేత, యునైటెడ్ కుకీ లిబరేషన్ ఫ్రంట్ (యుకెఎల్ఎఫ్) ఛైర్మన్‌గా ఉన్న ఎస్.ఎస్.హాకిప్ కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి రాసిన లేఖ ద్వారా ఈ విషయం బయటపడింది. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో, ఆ తర్వాత జరిగిన 2019 పార్లమెంట్ ఎన్నికల్లో మద్దతు కోసం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఈశాన్య రాష్ట్రాల ఇన్‌చార్జి రామ్ మాధవ్, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మలు తన వద్దకు వచ్చారని ఆ లేఖలో కుకీ నేత పేర్కొన్నారు. ఇందుకు గానూ డబ్బు కూడా చెల్లించారని ఇంఫాల్ లోని ఎన్ఐఎ కోర్టులో సమర్పించిన అఫిడవిట్‌కు అనుబంధంగా ఆ లేఖను కూడా అందచేయడంతో ఈ విషయం స్పష్టమైంది. 2008లో 'సస్పెన్షన్ ఆఫ్ ఆపరేషన్స్' ఒప్పందంలో చేరిన సంస్థల్లో యుకెఎల్ఎఫ్ కూడా ఒకటి.

బీజేపీ ఆడిన ఈ మోసపూరితమైన క్రీడ, మెయితేల్లో బీరేన్‌సింగ్ ప్రభుత్వ నిజ స్వరూపాన్ని బయటపెట్టింది. కుకీలకు సంబంధించినంత వరకు, వారు పూర్తిగా బీరేన్‌సింగ్‌కు వ్యతిరేకంగా ఉన్నారు. అసలు తమ సమస్యలన్నింటికీ మూల కారణం ఆయనేనని వారు అభిప్రాయ పడుతున్నారు. కుకీ కొండ ప్రాంత జిల్లాల్లోని పదిమంది ఎంఎల్ఎలు ఇప్పుడు కుకీ ఏరియాకు ప్రత్యేక ప్రభుత్వం కావాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఎంఎల్ఎల్లో చాలామంది బీజేపీకి చెందినవారే. ఈ మొత్తం వ్యవహారంలో అత్యంత ఆసక్తి కలిగించే అంశమేమంటే ప్రధాని నరేంద్ర మోడీ మౌనం పాటించడం. మణిపూర్‌లో పరిస్థితి గురించి ఆయన ఇప్పటివరకు ఒక్క మాట కూడా మాట్లాడలేదు. పైగా రాష్ట్రంలో శాంతి నెలకొనాలని, సాధారణ పరిస్థితుల పునరుద్ధరణ జరగాలని ప్రజలకు ఒక్కసారి కూడా విజ్ఞప్తి చేయలేదు. మూడు రాజకీయ ప్రతినిధి బృందాలు ఢిల్లీలో ప్రధానితో భేటీ కోసం పడిగాపులు పడుతున్నాయి. వీటిలో రెండు ప్రతినిధి బృందాల్లో బీజేపీ ఎంఎల్ఎలు ఉండగా, మూడో బృందంలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారున్నారు. అమెరికాకు బయలుదేరి వెళ్ళేటపుడు మాత్రమే వారు ప్రధానిని చూశారు. ప్రధాని తరఫున ఇలా పూర్తిగా జవాబుదారీతనం కొరవడడం మణిపూర్‌లోని అన్ని వర్గాల ప్రజలకు ఆగ్రహం తెప్పిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం చిందరవందరగా ఉండడం, పైగా స్పష్టమైన రీతిలో అధికార వైఖరి లేకపోవడంతో... బీరేన్‌సింగ్ ప్రభుత్వాన్ని తొలగించడం రాజకీయంగా తీసుకోవాల్సిన తక్షణ తొలి చర్యగా ఉంది. అటువంటి చర్య తీసుకోనట్లయితే ఈశాన్య ప్రాంతంలో పాలక పార్టీ సాగించిన సంకుచిత, వేర్పాటువాద రాజకీయాలు సృష్టించిన సంక్షోభం నుండి బయటపడే మార్గమే లేదు.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

బక్రీద్ సందర్భంగా చెక్ పోస్టుల ఏర్పాటు



నవతెలంగాణ- సంతోష్ నగర్
బక్రీద్ పండుగను పురస్కరించుకుని సైదాబాద్ సీఐ సుబ్బిరామిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం చంపాపేట్ గ్రీన్ పార్క్ కాలనీ బస్ స్టాప్ వద్ద చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరు ద్ధంగా బక్రీద్ సందర్భంగా ఆవులతో పాటు లేగదూడలను తరలిస్తుంటారని ఆరోపించారు. వాటిని అడ్డుకునేందుకు ఈ చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలి పారు. బక్రీద్‌ను పురష్కరించుకొని శాంతి భద్రత పరిరక్షణ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముం దస్తుగా కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేసినట్లు వాపోయారు. వానదారుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జయరాజ్, పోలీస్ సిబ్బందులు పాల్గొన్నారు.

అంగన్ వాడీ కేంద్రం పరిశీలన



నవతెలంగాణ- వనస్థలిపురం
బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ సాహెబ్ నగర్ మినీ అంగన్ వాడీ కేంద్రాన్ని బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు అంగన్ వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ రజిత, పార్టీ నాయకులు కామేష్ పాల్గొన్నారు.

త్వరలో డ్రయినేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

- కార్పొరేటర్ లచ్చిరెడ్డి



నవతెలంగాణ- వనస్థలిపురం
త్వరలోనే డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హామీ ఇచ్చారు. బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని మెడికల్ అండ్ హెల్త్ కాలనీ, పద్మావతి కాలనీలో డ్రైనేజీ పైప్ లైన్ పగిలిపోయి మురుగునీరు రోడ్లపై చేరి ఇబ్బందికరంగా ఉందని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు మంగళవారం కార్పొరేటర్ లచ్చి రెడ్డి కాలనీలో పర్యటించారు. అ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వెంటనే డ్రైనేజీ పైపులను బాగు చేయాలని అధికారులకు సూచించారు. తక్షణమే స్పందించిన సంబంధిత అధికారులు ఆ పైపు లైన్‌ను బాగు చేసి మురుగు నీరును కట్టడి చేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం రాజగోపాల్, మేనేజర్ సిరివెన్నెల, జీహెచ్ఎంసీ ఏ ఈ చంద్రశేఖర్ రెడ్డి, మెడికల్ అండ్ హెల్త్ కాలనీ అధ్యక్షులు మూర్తి, పద్మావతి కాలనీ సభ్యులు పాండు, జగన్, జీహెచ్ఎంసీ ఎస్ ఎస్ అజీమ్ ఉద్దీన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, రవీందర్, జయసింహ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల బలి దానాలతోనే ఏర్పడిన తెలంగాణ

- విద్యార్థులు రాజకీయంగా ఎదగడం ద్వారానే సమసమాజ స్థాపన సాధ్యం
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్
విద్యార్థుల బలిదానాలతోనే తెలంగాణ ఏర్పడిందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్‌లోని బొమ్మక్ ఆర్ కన్వెన్షన్‌లో మంగళవారం రెండో రోజు జరుగుతున్న ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక, సైద్ధాంతిక, రాజకీయ శిక్షణా తరగతులకు ప్రిన్సిపాల్‌గా మణికంఠ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్‌గా గ్యార క్రాంతి, కాసోజ్ నాగజ్యోతి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి చాడ వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై 'విద్యార్థి రాజకీయాలు, నాయకత్వ లక్షణాలు' అనే అంశంపై క్లాస్ తీసుకున్నారు. తర్వాత ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో వచ్చిన అవకాశాలను అంది పుచ్చుకుని రాటుదేలాలని తెలిపారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు రాజకీయంగా ఎదగడం ద్వారానే సమసమాజ స్థాపన సాధ్యమని అన్నారు. ప్రపంచంలో జరిగిన అనేక ఉద్యమాల్లో విద్యార్థులు క్రియాశీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో సైతం విద్యార్థులు అగ్రభాగాన నిలిచి పోరాడారని, విద్యార్థుల బలి దానాలతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిం దని ఉద్ఘాటించారు. నేడు విద్య వ్యాపారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణకు జరిగి సామాన్యుడికి అందని ద్రాక్షలా మారిందని విమర్శించారు. ఉన్నత విద్యలో సైతం ప్రైవేటు విశ్వ విద్యాలయాలు వచ్చాయని, వాటికి వ్యతిరేకంగా పోరాడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని రాజకీయాలు చేయాలని సూచించారు.
అదేవిధంగా విజ్ఞానదర్శిని అధ్యక్షులు రమేష్ 'మూఢ నమ్మకాలు - మూఢ విశ్వాసాలు సమాజంపై దుష్ప్రభావాలు' అనే అంశంపై..ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ జాతీయ అధ్యక్షులు రాంబాబు 'ప్రభుత్వ ఆర్థిక సిద్ధాంతాలు వారి ప్రైవేటీకరణ విధానాలు'.. స్టేట్ టీచర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కరుణాకర్ రెడ్డి 'ప్రభుత్వ విద్యా వ్యవస్థ" అనే అంశాలపై క్లాస్‌లు బోధించారు. ఈ శిక్షణా తరగతుల్లో ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఎన్ఏ స్టాలిన్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ ఇటికాల రామకృష్ణ, రెహమాన్, నాగజ్యోతి, బి.రఘురాం, గ్యార క్రాంతి, సి. రాజు, సోతకు ప్రవీణ్, లెనిన్, రాష్ట్ర నాయకులు అన్వర్, హరీష్, చిన్న, సందీప్ వివిధ జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.

చెత్త ట్రాక్టర్ బోల్తా..

ఇద్దరి పారిశుధ్య కార్మికులకు గాయాలు





నవతెలంగాణ - మీర్ పేట్
మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ చెత్త ట్రాక్టర్ బోల్తా పడింది. దీంతో ఇద్దరి పారిశుద్ధ్య కార్మికులకు స్వల్ప గాయాలయ్యాయి. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి... మంగళవారం ఉదయం జిల్లెలగూడలో చెత్త సేకరించడానికి వెళ్తున్న సమయంలో ఆర్సీఐ రోడ్డుపై యూ టర్న్ వద్ద చెత్త ట్రాక్టర్ బోల్తా పడింది. ట్రాక్టర్ పైన ఉన్న ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులు ఒట్టే ఇస్తరి, అంజయ్యలకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే వారిని ఆస్పత్రిలో చేర్పించినట్లు కమిషనర్ నాగేశ్వర్ తెలిపారు.

'డీఆర్‌డీఎల్‌లో కార్మికులను పర్మినెంట్ చేయాలి'



నవతెలంగాణ- సంతోష్‌నగర్
డీఆర్‌డీఎల్‌లోని కార్మికులను పర్మినెంట్ చేయాలని క్లస్టర్ కార్యదర్శి ఎస్.కిషన్ డిమాండ్ చేశారు. లాబ్స్ పబ్లిక్ సెక్టార్ క్లస్టర్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం డీఆర్ డీఎల్ గెట్ దగ్గర ఉన్న అబ్దుల్ కలాం విగ్రహం వద్ద ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పి.మురళి, తిరుపతి, సత్తయ్య, శంకర్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. నరేంద్ర మోడీ అధికారంలో వచ్చినప్పటి నుండి కనీస వేతనం పెంచడంలో అలసత్వం చూపిస్తున్నారని ఆరోపించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం కార్మికులకు రూ. 326 వేలు ఇవ్వాలని, 30 రోజుల పేమెంట్ తో కూడిన వేతనం ప్రతి నెల అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులను వర్క్ ఆర్డర్ పేరుతో తొలగింపు ఆపాలన్నారు. ఏరియాస్ పెరిగిన వెంటనే కార్మికులకు అమలు చేయాలని,సేఫ్టీ పరికరాలు ప్రతినెల ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులకు నాణ్యమైన యూనిఫామ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని కోరారు. బీడీఎల్ ఆరు నెలల బ్రేక్ కార్మికులను పర్మినెంట్ కాంట్రాక్ట్ కార్మికులుగా గుర్తించాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు గ్రాడ్యుటీ అమలు చేయకుండానే మేనేజ్మెంట్ కాంట్రాక్టర్లు రిటైర్మెంట్ ఇచ్చి పనిలో నుండి తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 25 నుండి 30 ఏండ్ల వరకు పనిలో ఉన్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. కార్మికుల హక్కులను కాల రాస్తే మేనేజ్మెంట్, కాంట్రాక్టర్లపై లేబర్ కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో సీఐటీయూ.. ఇతర యూనియన్లు కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, బుగ్గన సోమన్న తదితరులు పాల్గొన్నారు.

'వైదేహి నగర్' ఆధ్వర్యంలో వైద్య శిబిరం



నవతెలంగాణ-వనస్థలిపురం
బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు కటిక రెడ్డి అరవింద్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు ఆధ్వర్యంలో ఓజోన్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోగుల రాంబాబు మాట్లాడుతూ బీపీ, షుగర్ ఉచిత పరీక్షలు, శ్రీ నేత్రాలయ కంప్యూటరైజ్ కంటి పరీక్షలు, సృజన తెలంగాణ తలసేమియా సొసైటీ బ్లడ్ సెంటర్‌తో రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఉచిత వైద్య సేవలను 200 మంది వరకు వినియోగించుకున్నట్లు తెలిపారు. 20 మంది వరకు బ్లడ్ డొనేషన్ చేసినట్లు తెలిపారు. అనంతరం వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు కటిక రెడ్డి అరవింద్ రెడ్డిని ఆయన నివాస గృహం నందు కలిసి జన్మదిన శుభాంకాక్షలు తెలిపి.. ఘనంగా సత్కరించారు.

'నిలదీస్తున్నా.. నోరు మెదపడం లేదు'



నవతెలంగాణ- బడంగ్ పేట్
బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నెలకొన్న సమస్యలపై ప్రజలు, ప్రతిపక్ష నాయకులు నిలదీస్తున్నా..అధికార పార్టీ నాయకులు నోరు మెదపడం లేదని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ విమర్శించారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శివ నారాయణపురం కాలనీలో గడప గడపకూ బీజేపీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో శ్రీరాములు పాద యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ కాలనీలో చూసినా డ్రెయినేజీ, రోడ్లు, వాటర్ సమస్యలు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాలపై అధికార నేతలను ప్రశ్నిస్తే..సమాధానం ఇచ్చే సంప్రదాయం వాళ్లకు లేదని విమర్శించారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి చెందుతున్నా కనీసం డ్రెయినేజీ అవుట్ లేట్...నాలాల అభివృద్ధి చేయకుండా అధికార నాయకులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బడంగ్‌పేట్ నుంచి అల్మాస్ గూడకు జన్ సంపర్క్ అభియాన్ గడప గడపకూ బీజేపీ కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, కార్పొరేటర్లు అనితా ప్రభాకర్, గౌర రమాదేవి శ్రీనివాస్, రామిడి మాధూరి వీరకర్ణారెడ్డి, పద్మ ఐలయ్య, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, సామ సంజీవరెడ్డి, నడికుడి యాదగిరి, తర్రె మల్లేష్ యాదవ్, రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, కుంటి భాస్కర్, శూరకర్ణారెడ్డి మహిళా మోర్చా అధ్యక్షురాలు మమతా ఆనంద్, లీలారవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌లోని చాదర్ ఘాట్‌లో ఉన్న శ్రీ రేణుకా 'ఎల్లమ్మ తల్లి' దేవ స్థానంలో మంగళ వారం నిర్వహించిన అమ్మ వారి కళ్యాణ మహోత్సవ కార్య క్రమంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభి వృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, టెంపుల్ ఫౌండర్ ఆరెల్లి అంజయ్య, భిక్షపతి, ఆరెల్లి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ- నాగోల్

బండ్లగూడ డిపోలో రక్తదాన శిబిరం



3నవతెలంగాణ -నాగోల్
నాగోల్ డివిజన్‌లోని బండ్లగూడ టీఎస్ఆర్టీసీ డిపోలో మంగళవారం టీఎస్ఆర్టీసీ చైర్మన్, ఎండీ ఆదేశాల మేరకు తెలంగాణ వైద్య విధాన పరిషత్ సీహెచ్‌సీ ఘట్కేసర్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హయత్ నగర్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ సుచరిత ముఖ్య అతథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ శిబిరంలో కళాశాల విద్యార్థులు డిపోలోని కండక్టర్లు, డ్రైవర్ మెకానికులు, అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొని రక్తదానం చేశారు. దాతల నుండి 52 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు వైద్యులు తెలిపారు. అనంతరం డిపో మేనేజర్ ఎన్.రమేష్.. రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఘట్కేసర్ సీహెచ్‌సీ సిబ్బందికి, పల్లవి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు, డిపో అధికారులకు, కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు.

హైదరాబాద్ ఆర్డీఓపై డీసీపీకి ఫిర్యాదు



నవతెలంగాణ- సంతోష్‌నగర్
సైదాబాద్ ప్రధాన రహదారిపై ఉన్న హనుమాన్ దేవాలయానికి సంబంధించిన మఠాలను సమాచారం అందించకుండా కూల్చివేయడంతో కమిటీ సభ్యులు మంగళవారం సౌత్ ఈస్ట్ రూపేష్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సైదాబాద్ స్మశాన వాటిక విషయంలో భారీగా అవినీతికి పాల్పడినట్లు ఆరోపించారు. త్వరలో అవన్నీ బయట పెడుతామని తెలిపారు. ఆర్డీఓపై చర్యలు తీసుకోకపోతే భారీ ఎత్తున సైదాబాద్ ప్రధాన రహదారిపై నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కమిటీ సభ్యులు సురేందర్ రెడ్డి, సహదేవ్ యాదవ్, రవీందర్ రెడ్డి, నిరంజన్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, తంగేళ్ల సుధీర్, రాజేష్, వినోద్, మోహన్ కృష్ణ, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించిన గుప్త దంపతులు



నవతెలంగాణ- నాగోల్
హైదరాబాద్‌లోని పెద్ద అంబర్‌పేట గోదాంలో(వ్యాపార సముదాయంలో) ఉన్న శ్రీ రేణుకా 'ఎల్ల మ్మ తల్లి' అమ్మవారికి మంగళ వారం తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త దంపతులు, కుటుంబ సభ్య లు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లికి మొక్కులు చెల్లించారు.

'నాయి బ్రాహ్మణ సేవా సంఘ సమస్యలు పరిష్కరిస్తా'



నవతెలంగాణ - ఘట్కేసర్
శ్రీ రంగ నాయ క స్వామి నాయి బ్రా హ్మణ సేవా సంఘ సమస్యల పరి ష్కా రానికి కృషి చేస్తానని ఆ సంఘం నూతన అధ్యక్షుడు వి. భాస్కర్ అన్నారు. మండలంలోని ఎదులా బాద్ గోదా సమేత శ్రీమన్నా రంగనాయక స్వామి ఆలయ సమీపంలో మంగళ వారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల నూతన కమిటీని ఎన్ను కున్నారు. నూతన అధ్యక్షుడిగా వి. భాస్కర్ ఉపాధ్యక్షుడిగా డి. రాజు, ప్రధాన కార్యదర్శిగా కె. రమేష్, కార్యదర్శిగా వి. గణేష్, కోశాధికారిగా వి.రామాంజ నేయులు, సలహాదారులు వి. రాకేష్, డి. సురేష్ లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు వి. భాస్కర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు నాయి బ్రాహ్మణ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటాం

మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్
మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ పరిధిలో ఉన్న సుల్తాన్ పూర్ గ్రామంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న దండుగుల సత్తయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ స్వర్గస్తులైనారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మేయర్ మృతుడి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత అతని కుటుంబ సభ్యులను కార్పొరేటర్ బాలు నాయక్ తో కలిసి పరామర్శించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, మార్ల బాబు, వరికుప్పల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని ధర్నా



నవతెలంగాణ- ఉప్పల్
ఉప్పల్ సర్కిల్ లో అర్హులైన పేదలందరికీ వెంటనే డబల్ బెడ్ రూం ఇండ్లను ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఉప్పల్ ఎంఆర్ఓ ఆఫీస్ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ సర్కిల్ సీఐటీయూ కార్యదర్శి జే. వెంకన్న, రజక సంఘం మేడ్చల్ జిల్లా కార్యదర్శి జే. ఉపేందర్, సీఐటీయూ నాయకులు ఎండి గౌస్‌లు మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.హైదరాబాద్ శివారు ప్రాంతాలలో మేడ్చల్ జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి సంవత్సరాలు గడుస్తున్నా.. పేదలకు ఇవ్వడానికి ముందుకు రావడం లేదని విమర్శించారు. మేడ్చల్ జిల్లాలో నిర్మించిన ఈ ఇండ్లలో 50% జిల్లా వాసులకు ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో ఆ ఇండ్లను పేదలు ఆక్రమించుకుంటారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వచ్చే నెల 3న జరిగే మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముట్టడిలో పేదలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వై. వెంకటేశ్వర్లు, భీష్మాచారి, వెంకటేష్, యాదగిరి, శేఖర్, రజక సంఘం నాయకులు రవి, సీఐటీయూ నాయకులు లక్ష్మణ్, పంతు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

'రక్తదానం ప్రాణదానంతో సమానం'



నవతెలంగాణ-హయత్ నగర్
రక్త దానం ప్రాణ దానంతో సమానం అని ఆర్టీసీ ఈడీ వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోలలో రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేయాలని ఆర్టీసీ ఎండీ సూచనలతో హయత్ నగర్ 1 డిపోలో జరిగిన రక్తదాన శిబిర కార్యక్రమాన్ని ఆ సంస్థ ఈడీ వెంకటేశ్వర్లు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకరు రక్తదానం చేయడం వలన ముగ్గురి ప్రాణాలను కాపాడడం సాధ్యం అని అన్నారు. 18 నుండి 65 ఏండ్ల వరకు ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చు అని అన్నారు. రక్తం ఇస్తూ ఉంటే రక్తం శుద్ధి జరిగి కొత్త రక్తం వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ సుచరిత, డిపో మేనేజర్ రఘు, సహాయ మేనేజర్లు కృష్ణయ్య, విజయకుమారి, షాలిని, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం..
నిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు మంగళవారం హయత్ నగర్ 2 డిపోలో రక్త దాన శిబిరాన్ని యూనియన్ బ్యాంక్ రీజనల్ అధికారి సోమేశ్వర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ మేనేజర్ రమేష్, 2డిపో మేనేజర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ రమాదేవి, ప్రకాష్ రావు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ప్రభుత్వ పాఠశాల



నవతెలంగాణ - ఘట్కేసర్
ఘట్కేసర్ మండలంలోని ఎదులాబాద్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థకు చేరింది. ఈ మేరకు మంగళవారం ఆ పాఠశాలను ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితవాడలో ఉన్న ప్రాథమిక పాఠశాలలోని తరగతి గదులు శిథిలావస్థలో ఉండడంతో విద్యార్థులను బయట కూర్చోబెట్టి విద్యా బోధన చేస్తున్నారని అన్నారు. కనీసం మంచినీటి సౌకర్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎదులాబాద్ గ్రామంలో రెండు ప్రాథమిక పాఠశాలలు, రెండు జిల్లా పరిషత్తు హై స్కూల్స్ ఉన్నా.. ఇప్పటివరకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అందలేదన్నారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను పట్టించుకోకపోవడంతో పిల్లలు, వారి తల్లిదండ్రులు భయాందోళన గురవుతున్నారని తెలిపారు. మధ్యాహ్నం భోజనం వంట చేసేవారికి ఆరు నెలలుగా జీతాలు ఇవ్వలేదు.. కిరాణా షాపులలో వారికి సరుకులు ఉద్దెర కూడా ఇవ్వడం లేదని చెప్పారు. ఇప్పటికైనా స్థానిక మంత్రి మల్లారెడ్డి.. స్కూల్లో పరిస్థితి తెలుసుకొని నిజాలు మాట్లాడండి అని విమర్శించారు. దీనిపై గౌరవ కలెక్టర్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రభుత్వ భూములను పెద్దలకు కట్టబెడుతున్నారు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యుడు పగడాల యాదయ్య



నవతెలంగాణ-తుర్కయాంజల్
తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ భూములను పేదలకు ఇవ్వకుండా పెద్దలకు కట్టబెడుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యుడు పగడాల యాదయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ప్రజా సంఘాల పోరాట బస్సు యాత్ర ముగింపు బహిరంగ సభను మంగళవారం తుర్కయాంజల్ చౌరస్తాలో పగడాల యాదయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పోర్టల్ ద్వారా పేదవారి భూములను ప్రభుత్వం స్వాధీనం చేకుంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పీవోటీ ద్వారా వందల ఎకరాల పేదల భూములు గుంజుకుని పెద్ద పెద్ద కంపెనీలకు ధారాదత్తం చేస్తుందని ఆరోపించారు. కంపెనీలకు ఇచ్చిన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వం వేల ఎకరాల పేదల భూములను అక్రమంగా గుంజుకున్నదని తెలిపారు.
అనంతరం తుర్కయాంజల్ సీపీఐ(ఎం) మున్సిపాలిటీ కన్వీనర్ డి.కిషన్ మాట్లాడుతూ తుర్కయాంజల్ మున్సిపాలిటీలో వందల ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వమే హెచ్ఎమ్‌డీఏ ద్వారా ప్లాట్లు చేసి వేలం పాటలో బడా వ్యాపారులకు అమ్మిందని తెలిపారు. తుర్కయాంజల్ మున్సిపాలిటీలో వేలలో ఇండ్లు లేని నిరుపేదలు ఉన్నారని వారికి ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే ప్రభుత్వ స్థలాలను అమ్ముకుంటుంటే.. ఇక పేదలకు ఇండ్ల స్థలాలు దక్కుతాయనుకోవడం నిరాశే అని ఆవేదన వ్యక్తంచేశారు. తుర్కయాంజల్ చెరువును రియల్ ఎస్టేట్ వ్యాపారులు, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు కుమ్మక్కై కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. తుర్కయాంజల్ మాసబ్ చెరువు 500 ఎకరాలలో విస్తీర్ణంలో ఉన్నా.. కొంతమంది కబ్జా చేస్తుంటే అధికారు చోద్యం చూస్తున్నారని ఎద్దేవా చేశారు. పేదలకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ లు, రేషన్ కార్డులు ఇచ్చేంత వరకూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మాసబ్ చెరువు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చెరువును పరిరక్షించాలని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం రాఘవులు మాట్లాడుతూ ప్రజలే చెరువును రక్షించాలని పోరాటం చేస్తుంటే అధికారులు, ప్రభుత్వం చోద్యం చూస్తుందా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కబ్జా దారుల నుండి చెరువును పరిరక్షించాలని, లేదంటే కబ్జా దారులను చెరువు నుండి మేమే తరిమేస్తామని హెచ్చరించారు. చెరువును పరిరక్షించేదుకు కమిటీకి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

లో వాటర్ ప్రెషర్ సమస్యకు శాశ్వత పరిష్కారం



నవతెలంగాణ-కాప్రా

శుభోదయ కాలనీ, సోనియాగాంధీ కాలనీ, గణేష్ నగర్‌లో నివాసం ఉంటున్న ప్రజలు చాలా రోజులుగా మంచి నీటి సమస్యతో బాధపడుతున్నారు. ఈ విషయం గురుంచి స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌ని కలిసి వినతిపత్రం అందజేయగా వెంటనే స్పందించిన కార్పొరేటర్ వాటర్ వర్క్స్ అధికారి రోహిత్‌తో కలిసి వచ్చి మెయిన్ జంక్షన్ నుంచి కొత్త వాటర్ కనెక్షన్ ఇప్పించి, లో వాటర్ ప్రెషర్ సమస్యకు శాశ్వత పరిష్కారం కలిపించారు. నీటి సమస్య పరిష్కారం కావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, రామకృష్ణ, సురేష్ రెడ్డి, సాయి బాబా గౌడ్, కృష్ణచారి, వంశీ, రవిప్రకాష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగిళ్ల బాల్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, కాలనీవాసులు, అధికారులు రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ పర్యటన



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలానగర్ ఎక్స్టెన్షన్ కాలనీలో డ్రయినేజీ, మంచినీటి సరఫరా, ఇతరత్రా సమస్యలపై అధికారులతో కలిసి కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్లు, డ్రయినేజీ వ్యవస్థ, మంచినీటి పైప్ లైన్లు ఇలా ఎన్నో కార్యక్రమాలు చేసున్నామని తెలిపారు. డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీకి అవసరమైన అభివృద్ధి పనులు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో చేస్తున్నామన్నారు. కాలనీవాసులు సమస్యలేమైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం దిశగా ముందుకు వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ వేణుగోపాల్, కాలనీ అధ్యకులు సంకే బాలరాజు, కాలనివాసులతో పాటు స్థానిక నాయకులు ఉమా మహేశ్వర రావు, శుషిత్, విష్ణు ప్రసాద్, నరసింహ, శ్రీపాద, మహేష్ పాల్గొన్నారు.

జీపు జాతాను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-కాప్రా

అంగన్‌వాడీల సమస్యలపై చేపట్టిన జీపు జాతా ఈ నెల 29వ తేదీన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు చేరుతుందనీ, జాతను జిల్లాలో జయప్రదం చేయాలని అంగన్‌వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె.ఉన్నికృష్ణ, యూనియన్ జిల్లా కార్యదర్శి బి.శోభారాణి పిలుపునిచ్చారు. మంగళవారం ఎస్వీ భాస్కరరావు భవనంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సునీత అధ్యక్షతన జరిగిన అంగన్‌వాడీ జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలనీ, అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలనీ, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలనీ, గ్రాట్యు విటీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన అదిలాబాద్ జిల్లా జీపు జాతా ప్రారంభమై కామారెడ్డి, సిద్దిపేట జిల్లాల మీదుగా ఈ నెల 29వ తేదీన ఈసీఐఎల్ చేరుకుంటుందని తెలిపారు. ఐసీడీఎస్ ఏర్పడి 47 ఏండ్లు గడుస్తున్నా నేటికీ గుర్తించలేదన్నారు. ఐసీడీఎస్‌కు సరిపడా బడ్జెట్ పెంచకుండా పోషకాహార లోపం ఏ విధంగా తగ్గుతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల్లో భారతదేశం ఆకలి సుచిలో 107 వ స్థానంలో ఉందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను అమలు చేయకుండా గౌరవ వేతనం పేరుతో అంగన్‌వాడీ ఉద్యోగుల్లో శ్రమ దోపిడీ చేస్తుందన్నదన్నారు. 45వ లేబర్ సిఫారసుల మేరకు అంగన్‌వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. గ్రాట్యువిటీ అమలు చేయాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చి ఏడాది గడుస్తున్న నేటికీ అమలు కాకపోవడం అన్యాయం అన్నారు. 29వ తేదీన మధ్యాహ్నం12 గంటలకు ఈసీఐఎల్ సీఐటీయూ ఆఫీసుకు జాతా చేరుకుంటున్న సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రాజెక్టుల అంగన్‌వాడీ ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, అంగన్‌వాడీ ఉద్యోగుల జిల్లా శివరాణి, బాలమణి, ముఖ్య నాయకత్వం, తదితరులు పాల్గొన్నారు.

బక్రీద్ నేపథ్యంలో భద్రత కట్టుదిట్టం



- అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్న సీపీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

బక్రీద్ నేపథ్యంలో నగరంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఇప్పటికే నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పీస్‌కమిటీ సభ్యులు, మతపెద్దలతోపాటు జీహెచ్ఎంసీ, వివిధ ప్రభుత్వ అధికారులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఇందులో భాగంగా బుధవారం సాలార్‌జంగ్ మ్యూజియంలో ముస్లిమ్ మతపెద్దలు, ప్రజాప్రతినిధులు, జీహెచ్ఎంసీ అధికారులు, పశుసంవర్ధక సిబ్బందితో కో-ఆర్డినేషన్ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీ పలు సూచనలు, సలహాలను అందించారు. బక్రీద్ నేపథ్యంలో జంతువులను తరలించే విషయంలో జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. నగరంలో పలు ప్రాంతాల్లో ప్రత్యే కంగా చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామనీ, ఇతర జిల్లాలు, ప్రాంతాల నుంచి నగరంలో నికి తీసుకొచ్చే జంతువులను పరిశీలిస్తారని తెలిపారు. జంతువుల తరలింపులో డాక్టర్లు, పోలీసుల సూచనలు, నిబంధనలు పాటించాలని తెలిపారు. బక్రీద్ నేపథ్యంలో ట్రాఫిక్‌కు ఇబ్బందుల్లేకుండా నగరంలో ట్రాఫిక్ నిబంధనలు అమల్లోకి తీసుకొచ్చామనీ, పెట్రోలింగ్ గస్తీని మరింత పెంచామని తెలిపారు. అన్ని శాఖలకు చెందిన జోన్ కమిషనర్లు, అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఏదైనా సమస్యలు ఎదురైనప్పుడు పోలీసుల దృష్టికి తీసుకుని రావాలని కోరారు. ముస్లీం సోదరులు బక్రీద్‌ను ప్రశాంత వాతారణంలో నిర్వహించాని కోరారు. వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించాలని జీహెచ ఎంసీ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు సీపీలు విక్రమ్‌సింగ్ మెన్నన్, జి.సుధీర్‌బాబు, జాయింట్ సీపీలు ఎం.శ్రీనివాసులు, గజారావు భూపాల్, ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ అధికారులు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో బక్రీద్ ప్రార్థనలు జరుపుకోవాలి



నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల అన్ని ఈద్గాలలో గురువారం జరిగే ప్రార్థనలను ప్రశాంతంగా జరుపుకోవాలని జవహర్‌నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్, ఈద్గా కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు మహ్మద్ పాషామియా, టి.కాలేషా జవహర్‌నగర్ ముస్లిం ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. వెంకటేశ్వర కాలనీ పాత ఈద్గాలో షేక్ హైమద్ ఆధ్వర్యంలో ఇమామ్ ఎండీ సాబేర్ ఉదయం 8 గంటలకు, వికలాంగుల కాలనీలో మౌలానా, సైయద్, ఫయాజ్‌ఖాన్, అఖ్తర్, అబ్బు ఆధ్వర్యంలో ఇమామ్ అహ్మద్ రజ్జా 8 గంటల 30 నిముషాలకు, అంబేద్కర్ నగర్ ఈద్గాలో డాక్టర్ ఆర్.ఎం.పీ. యూసుఫ్ ఆధ్వర్యంలో ముఫ్తి సరవర సాబ్ 8 గంటలకు, మల్కారం ఈద్గాలో కో-ఆప్షన్ సభ్యులు ఎండి. నూరద్దీన్ ఫారుక్ ఆధ్వర్యంలో ఇమామ్ షైబాజ్ ఆలం 7-30 నిముషాలకు, ఫరానగర్ ఈద్గాలో 8-30 కి, అరుంధతీ నగర్ ఈద్గాలో షేక్ హసన్ ఆధ్వర్యంలో ఇమామ్ మసీ ఉజ్జామా 7-30 కి, వైఎస్సార్ డంపింగ్ యార్డు ఈద్గాలో ఎండి.జావేద్ ఆధ్వర్యంలో ఇమామ్ ముర్తుజా 8-30 నిముషాలకు ప్రార్థనలు జరుపుతారని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



ప్రమాదకర తుమ్మ చెట్టు తొలగింపు

- నవతెలంగాణ వార్తకు స్పందన

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అల్వాల్ నుంచి లోతుకుంటకు వెళ్లే దారిలో ప్రమాదకరంగా మారిన తుమ్మ చెట్టును మంగళవారం తొలగించారు. నవతెలంగాణ దినపత్రికలో 'ప్రమాదకరంగా మారిన తుమ్మచెట్టు' అనే శీర్షికతో ప్రచురితమైన వార్తకు అల్వాల్ కార్పొరేటర్ విజయశాంతి, అధికారులు స్పందించారు. జీహెచ్ఎంసీ, అటవీశాఖ అధికారులు చెట్టును పరిశీలించి సిబ్బంది సహాయంతో మంగళవారం తొలగించారు.



రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నె క్రిశాంక్ మంగళవారం తన జన్మదినాన్ని పురస్కరించుకుని మంత్రి కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. సచివాలయంలో మంత్రి కేటీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

నవతెలంగాణ-కంటోన్మెంట్

కాంగ్రెస్ కీసర మండల యూత్ అధ్యక్షులుగా శివరాంరెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్‌కలెక్టరేట్

కాంగ్రెస్ కీసర మండల యూత్ అధ్యక్షులుగా కందాడి శివరాం రెడ్డి నియమితులయ్యారు. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు సుశాంత్ గౌడ్, కీసర మండల అధ్యక్షులు కోల కృష్ణయాదవ్ ఆధ్వర్యంలో యూత్ అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. కీసర మండలం కరింగూడ గ్రామానికి చెందిన కో-ఆప్షన్ సభ్యుడు కందాడి శివారాంరెడ్డి కాంగ్రెస్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నందుకు గాను పార్టీ అధిష్ఠానం గుర్తించి తనకు ఈ పదవి అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాగారం మున్సిపల్ అధ్యక్షు లు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి, మూడు చింతలపల్లి అధ్యక్షులు బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మంచాల ప్రవీణ్ కుమార్, ఇంద్రాల రాజిరెడ్డి, తోట శ్రీధర్‌రెడ్డి, పుట్ట నరేష్‌గౌడ్, ఇంద్రాల అనిల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీశాఖ ఛైర్మెన్‌గా పాషామియా



నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మైనారిటీ శాఖ ఛైర్మెన్‌గా ఎండీ పాషామియాను కాంగ్రెస్ మైనారిటీ శాఖ నియమించింది. నాంపల్లిలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఎం.డి.పాషామీయా నియామాక పత్రాన్ని టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సంజయ్, రాష్ట్ర మైనారిటీ శాఖ ఛైర్మెన్ షేక్ అబ్దుల్లా సోహల్, డీసీసీ ఛైర్మెన్ మహ్మద్ అబ్దుల్ రషీద్ (అశు) చేతుల మీదుగా అందుకున్నారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు నందికంటి శ్రీధర్, జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ తదితర యువజన, మహిళా పార్టీ శ్రేణుల సమక్షంలో ఎం.డి.పాషామియా తన హెూదాను ప్రకటించారు. ఈ సందర్భంగా గజ్వేల్ శంకర్, ఎండి పాషా, కిరణ్, అరుణ్, సరిత, రజిత, ధనమ్మ రాజు యాదవ్, కొత్తకొండ వేణు, రేసులక్ష్మి, జోగు సునీత, లత, గండి సునీత, మట్ల శ్రీనివాస్, వినయ్, సుమన్ తదితరులు ఎండీ పాషామియాకు శుభాకాంక్షలు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : హార్టికల్చర్ మేనేజర్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని హార్టీకల్చర్ మేనేజర్ మహేశ్వరి అన్నారు. మంగళవారం ఆమె నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీలో పార్క్‌లో కాలనీవాసులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పచ్చదనం పెంపునకు ప్రతి ఒక్కరూ సహకరిస్తేనే బావితరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణం అందించిన వారమవుతామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ నివాసిత ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బయోడైవర్సిటీ డెవలప్‌మెంట్ అధికారులు, హెడ్ హార్టికల్చర్, మల్కాజ్‌గిరి సర్కిల్ మహేశ్వరికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 90 ఏండ్ల డి.సూర్యనారాయణమ్మ, కాలనీ అధ్యక్షుడు ఎంసీఎస్ రాజు, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జ్యోతి, బండి చౌదరి, కార్యదర్శి డి.నాగేశ్వరరావు, కోశాధికారి బి.రాధారెడ్డి, సభ్యుడు సీవీబీ కృష్ణ మూర్తి, ఎ.రాజారావు, ఓ.ఎల్లారెడ్డి, ఉషా అశోక్, దామోదర్‌రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Gaurav S/o. Sh. Ashok Kumar Baid, Resident of Flat No. 706, Varuna Block, My Home Navadweepa, Madhapur, Hyderabad - 500 081. I have changed my name Gaurav to Gaurav Baid for all purposes. For all future purposes.

DOCUMENT LOST

I, Bimal Kumar Kedia, Resident of Plot No 108, Ambience Fort, Attapur, Rajendranagar Mandal, R.R Dist. Hyderabad-500048 Mob:9848055553 **LOST MY REGISTERED AGREEMENT OF SALE CUM GPA Bearing No. 2193/2019 Dt. 25.02.2019 Registered Sale Deed No 3704/2003 Dt. 24.8.2003 and REGISTERED AGREEMENT OF SALE CUM GPA Bearing No. 2316/2019 Dt. 27.02.2019 Registered Sale Deed No 2208/2002 Dt.22.05.2002 in Attapur, Hyderabad** and is not traceable in spite of best efforts and it is lost beyond recovery. If any person or persons having found may please return it to the above mentioned address.

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.NO. 2678 OF 2021

Between
Bank of Baroda, Jubleehills Branch ... **Plaintiff**
AND
T. Ravindrababu and another ... **Defendants**

To,
1. T. Ravindrababu, S/o. Swamulu (Defendant No.1), Proprietor of Maniratna Electrical, H.No.8-2-293/82/BSN/304, Road No.7, Bhagath Singh Colony, Film Nagar, Jublihills, Hyderabad.
The above case is posted for your appearance on **13-07-2023.** You are hereby directed to appear before this Hon'ble Court on the said date at **10.30 am** either in person are advocate.
The matter will be decided in your absence
K. Rajeshwarreddy (Advocate), Plot No.87, Vinayaknagar Colony, Manikonda, R.R. Dist-89. Ph No.9948076142

IN THE COURT OF THE HON'BLE FAMILY JUDGE'S COURT (ADDL. SENIOR CIVL JUDGE) AT KOTHAGUDEM
HMOP NO. 170/2022

Between :
A. Laxmi ....Petitioner
AND
A. Satyanarayana ....Respondent

To,
Sri. A. Satyanarayana, S/o. Raja narsaiah, Aged : about 58 yrs, Occ : Medical Representative, R/o. 1-4-430/13, Road No.13, S.R. Colony, Kothapeta, Hyderabad - 500 035.

Whereas the petitioner filed the above HMOP against the repondent seeking for grant of divorce and the said matter si posted to **19-7-2023** for appearance. Hence, I hereby directed you to appear before this Hon'ble court on **19-7-2023 at 10.30** a.m. for appearance either by yourself or through your counsel. Failing which the matter wil be decided as ex-parte.

// By order of the Court//
A. RAM PRASADA RAO
Advocate, Kothagudem
Bhadradri Kothagudem Dist.
Kothagudem
Dt. 27.6.2023

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT, AT: HAYATH NAGAR
O.S. No. 447 of 2023

Between:
1 GUDURU GATLA HYMAVATHI W/o Late BIKSHAPATHI,aged about 72 years, Occupation :Retired Employee
2. GATLA SRINIVAS, S/o. Late BIKSHAPATHI aged about; 52 years, Occu Pvt Employee,
3.GATLA RAMESH BABU S/o Late BIKSHAPATHI About: 44 years, Occu: Pvt Employee All are R/o H.No. 16-4 1217 Kammari Wada Warangal Dist
.....Plaintiffs
AND
1.Sri Vangeti Thirupathi Reddy, S/o. Late V. Narsimha reddy, Aged about 56 Years, Occ: Business,R/o. Hh. No. 1-22, Torroor Village,Abdullapurmet mandal, R.R. Dist, Pin code- 501511.
2.All Concerned
.... Defendants

The above said plaintiffs have filed a suit for Status declaration, praying to declare them as, legal heirs, successors of late Gatla Bikshapathi, S/o. G.Narsimha, who died on 16-10-2016. leaving the above said persons as his wife,and two sons, successors, legal heirs and the suit is posted to 11-8-2023. if anybody having any sort of objection/s. may raise their respective objections if any. with their relevant proof of documents in respect of the claim herein this case, before the Hon'ble Junior Civil judge, it Hayath nagar, R.R. Dist, in O.S. No. 447 of 2023 either in person or through an advocate duly instructed on 11-8-2023, at10-30 AM, failing which the matter will be heard and decided on merits as per available records.

(By Order of the Court)
M/s. N. Jagan Reddy.
K. Suresh, Ch raj Kumar
Advocate for Plaintiffs
11-15-282, Doctors colony, Saroor Nagar, Hyd-35

THE COURT OF THE II ADDL.SEIOR CIVIL JUDGE,R.R.DISTRICT
I.A. No. 122 OF 2023
IN
O.S.No. 1120 OF 2001

Between:
Smt. Velumula Rama Devi W/o Rapolu Vishnuvardhan Rao,Aged about 46 years. Occ: Govt. Employee,R/o Flat No. 504, Vasundhara Grand, Gandhinagar, Secunderabad, Hyderabad-500080
.....Petitioner
AND
R-3. S.Malla Reddy S/o. Late Gopi Reddy, Aged 80 years, Occ: Retd.,R/o Gandicheruvu Village, Sanghi Nagar, Post: Hayathnagar (old), Abdullapurmet Mandal, R.R.District.
R-16. P. Kistaiah S/o Somaiah,Aged 51 yrs., Occ: Business R/o Gandicheruvu Village, Sanghi Nagar,Post: Hayathnagar (old), Abdullapurmet Mandal, R.R.District.
R-17. S.Ghousuddin Ahmed S/o.Late Moinuddin,Aged Major, Occ: Business,
R-18. Mahbubunissa Begum W/o. Late Abdul Gayyum,Age Major, Occ: Household,
R-19. S.Sharfuddin S/o. Shamsuddin, Age Major, Occ: Real Estate,
R-20. Smt. Annis Mohiuddin W/o. S.D. Moinuddin, Aged Major, Occ: Household,
R-21. Smt. Hazara Hyder W/o. Arshad Haider,Aged Major, Occ: Household,
R-22. Smt. Shameen Khan W/o. Jameer Khan,Aged Major, Occ: Household,
(Defendants 17 to 22 are all R/o.H.No.1 & 3 to 5,Road No.1, Banjara Hills, Hyderabad)
R-23. N.H.Chandramouleshwar Reddy S/o. N.H.C. Shiva Reddy, Aged Major, R/o. Sri Siva Priaya Town ship Promoters Ltd.,No. 100.60 ft Main Road, V.Block, Koramangala, Bangalore, Occ: Real Estate.
R-25. Margadarsi Housing (P) Ltd., Regd. Office at Ramoji Film City, Abdullapur Village,Hayathnagar (old), Abdullapurmet Mandal,R.R. District. Rep.by Ch.Ramoji Rao
R-28. A. Anthony S/o. A.Sleevaiah, aged 54 years, R/o. Kethepally Village & Mandal,Nalgonda District, Occ: Real Estate. .... Respondents

Respected Sir.
Please take notice that petitioner Smt. V. Ramadevi has filed implead petition of I.A.No. 122 of 2023 in OS No. 1120 of 2001 the notices sent to you were not served. Hence the Hon'ble Court has ordered substituted service of summons by way of paper publication therefore your hereby ordered to appear before the Hon'ble Court either in person or duly authorized advocate on 11-07-2023.

BY ORDER OF THE COURT
D. SHARAT CHANDER,
Advocate,
Flat No. 101, Sai Sannidhi Apts, Lane No. 44C, Phanigiri Colony, Kothapet, RR. Dist
Cell No. 9573159730,
Council for Petitioner

సమస్యలు పరిష్కరించాలని వికలాంగుల ధర్నా



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వికలాంగుల పెన్షన్ రూ.3016 నుంచి రూ.6వేలకు పెంచాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్.వినయ్ డిమాండ్ చేశారు. మంగళవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అల్వాల్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ వికలాంగులకు జీవో ప్రకారం 5 శాతం డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేయాలన్నారు. దళితబంధు మాదిరిగా వికలాంగులకు వికలాంగుల బంధు ఇవ్వాలన్నారు. వికలాంగులకు ఎలాంటి షూరిటీ లేకుండా రూ.లక్ష నుంచి రూ.5లక్షల వరకు రుణాలు మంజూరు చేయాలనీ, వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల నోటిఫికేషన్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జి.సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విశ్వరూపచారి, షబానా, ఆర్.మల్లేశ్, కళావతి, శోభ, పల్రాజ్, మధుసూదన్‌రెడ్డి, నగేష్ పాల్గొన్నారు.

డ్రయినేజీ మురుగును పట్టించుకోని పాలకులు



నవతెలంగాణ-నాచారం

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్, అశోక్‌నగర్‌లో కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీల్లో బజారులపై డ్రయినేజీ మురుగు పరుగు పెడుతు న్నా పట్టించుకునే నాథుడే లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి అంతా కాదంటూ ప్రచార ఆర్భాటమే తప్ప బస్తీల్లో నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఘోరంగా విఫలమయ్యారన్నారు. బస్తీల్లో ప్రజల బాధలు చెబుతూ కన్నీటిపర్యంతమయ్యారు. వృద్ధులకు పెన్షన్లు రావు, వితంతువులకు పెన్షన్లు లేవు, రోడ్లపై డ్రయినేజీ పరుగు నిత్యం సమస్యలతో సతమతమవుతుంటే ప్రజా సమస్యల ను పక్కనపెట్టి కమీషన్ల కోసం స్కై వేలు కట్టి అభివృద్ధి చేశామని చెప్పుకోవడం బీఆర్ఎస్ నాయకులకు తగునా అని ప్రశ్నించారు. ఎలిఫెంట్ చౌరస్తా వల్ల ప్రజలకు ఉప యోగమేంటని ప్రశ్నించారు. బస్తీల్లో నివసిస్తున్న ప్రజల బాధలు పరిష్కరించకుండా ప్రచార ఆర్భాటమే తప్ప ప్రజ లకు ఉపయోగం లేదనిన్నారు. ప్రత్యేక వార్డు పాలనను తీసుకొచ్చినా ప్రజల కష్టాలు తీర్చడంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు విఫలమయ్యారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంగేటి సంజీవరెడ్డి, ముసలి శ్రీనివాసరెడ్డి, నెమలి అనిల్, సుదర్శన్, ఉమేష్‌గౌడ్, బెల్లం గట్టయ్య, సద్గుణ రావు, బాలునాయక్, బాలరాజు, రాజేష్, సంతోష్, సాయిగౌడ్, బాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL SENIOR CIVIL JUDGE CUM IV H DASST. SESSION JUDGE :RANGA REDDY DISTRICT AT : L.B.NAGAR
O.S.NO 1373 OF 2018

Between:
M/s Can fin Homes Ltd., a public limited Company Sponsored by M/s Canara Bank, having its Registered office at No. 29/1, Sir, M.N.Krishna Rao Road, Lalbagh west,Bangalore, Karnataka-560004, With branches all over India and a Branch, at Gachibowli Branch, Hyderabad Rep.by its officer Mr. Katurkuri Rohit, S/o Srinivas, aged about 26 Years, Hyderabad
.....Plaintiff
AND
1.Sri Kattakola Srinivasa Rao, S/o K. Narayana, Aged 52 years, Occ: Service, (ICRISAT Employee),
2. Smt. Kattakola Veena, W/o Sri Kattakola Srinivasa Rao, Aged about 44Year Occ: House Hold,
Both are R/o Q.No. 115/3A, BHEL Township,Near NH-1, Type-II, Ramchandrapuram, Medak District, now Sangareddy-502032 O/o FETS. Transport Services Dept., Designation: Transport Assistant, Employee No.3754, ICRISAT, Patancheru, Medak, District,Now Sangareddy District -502324
.....Defendants

Sir/ Madam's,
The Plaintiff has filed the above original suit for Recovery of Money against you and the said matter is posted to 07-07-2023 for Defendant No.2 appearance. The Defendant No.2 are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at 10.30 A.M for appearance. If anyone has any objection for such claim such person shall be present or represented by any advocate on the said date and time otherwise the matter will be decided on merits.

// BY ORDER OF THE COURT //
G. MURALI MOHAN
S.B. RAGHUNANDAN
ADVOCATES
Flat No.402, IV Floor, AryamitraVerbena, Road No 28,Alkapoor Township,Neknampur, village, Manikonda, Hyd-500089.
Ph:9440196909,9866196909
9394855729

కోర్టు వారి ఉత్తర్వు మేరకు పత్రికా ప్రకటన
3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఒంగోలులో
O.S No. 1002/2021

Between:
వెన్నపూస శ్రీనివాస రెడ్డి .....వాది
And
దుంపా శ్రీనివాసరెడ్డి మరియు ఇతరులు ...ప్రతివాదులు

To,
D5. గోనుగుంట శ్రీను S/o సుబ్బారావు వయస్సు 29, హిందూ, వ్యాపారం,D.No. 1-4-20-677/500/A. వివేకానంద కాలనీ, మోతి నగర్,హైదరాబాద్ సిటీ, తెలంగాణా రాష్ట్రం 500018.
D.6. తన్నీరు మల్లికార్జున S/o కొండయ్య, వయస్సు 39, హిందూ, వ్యాపారం,ప్లాట్ నం. 11, శివమ్మ పాపిరెడ్డి హిల్స్, ప్రతిభా నగర్, ఖైరతాబాద్,హైదరాబాద్ సిటీ, తెలంగాణా రాష్ట్రం - 500045.
D.7. పల్లేపు శ్రీను D/o వెంకటేశ్వర్లు వయస్సు 43, హిందూ, వ్యాపారం,D.No. 8-3-229/D/63/4, హైలం కాలనీ, వెంకటగిరి, యూసుఫ్ గూడా, ఖైరతాబాద్, హైదరాబాద్ సిటీ, తెలంగాణా రాష్ట్రం -500045.
D9. తన్నీరు వెంకటేశ్వర్లు S/o కోటయ్య, వయస్సు 56, హిందూ, వ్యాపారం, D.No. 15-15/27/A, సుదర్శన్ కాలనీ, శేరిలింగంపల్లి, రంగారెడ్డి జిల్లా, తెలంగాణా రాష్ట్రం.
D10. తన్నీరు సుబ్బారావు S/o వెంకటేశ్వర్లు, వయస్సు 54, హిందూ, వ్యాపారం, D.No. 6-2/1, ప్రశాంత్ నగర్, దుల్లాపల్లి, కుత్బుల్లాపూర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణా రాష్ట్రం.
D11. తన్నీరు చిన్నా శ్రీను S/o అంకయ్య, వయసు 44, హిందూ, వ్యాపారం, D.No. 20-1696, పాపిరెడ్డి కాలనీ, శేరిలింగంపల్లి, రంగారెడ్డి జిల్లా, తెలంగాణా రాష్ట్రం.
D14. ముండే హేమంత్ S/o వెంకయ్య, వయస్సు 31, హిందూ, వ్యాపారం, D.No. 8-3-234/57, లక్ష్మీనరసింహనగర్, యూసుఫ్ గూడా,ఖైరతాబాద్, హైదరాబాద్ సిటీ, తెలంగాణా రాష్ట్రం.

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు పై దావా లో 5, 6, 7, 9, 10,11 మరియు 14 వ ప్రతివాదులు అయిన మీకు పలుమార్లు దావా నోటీసులు పంపినను జారీ కానందున మీకు నోటీసు మరియు మీ హాజరు నిమిత్తమై పై కోర్టు వారు తే. 13.07.2023 ది కి పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసుల జారీ కొరకు ఆర్డరు వేసియున్నారు. కావున తే. 13.07.2023 దిన మీరు స్వయంగా గాని మీ న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టులో హాజరుపడి పైకేసు విషయమై మీకేవేని అక్షేపణలు ఉన్నయెడల కోర్టు వారికి తెలియజేసుకొనగలరు. లేనియెడల కోర్టువారు పై దావాను మీ పరోక్షములో విచారించి తగు తీర్మానము చేయుదురని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

వాయిదా తేది- 13.07.2023 ఉదయం 10.30 గంటలకు.

ఇట్లు
విలిగినేని నరసింహారావు
J. మాధురి, K. ప్రమీలారాణి
K. పద్మాకర్, S. మమత, K. సురేష్
పిటిషనర్ తరపు న్యాయవాదులు,
ఒంగోలు. Ph: 9440077226

IN THE COURT OF THE HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT : HAYATHNAGAR
O.S.NO. 450 OF 2023

BETWEEN:
1. Eshwaramma W/o Late V.Lingaswamy @ Lingaswamy chary Aged about: 63 years, occ :House wife, R/o 3-05/80/b, Srinagar colony, Ramanthapur, Hyd.
2. Rasoju bharathamma W/o Krishna chary Aged about: 45 years, occ :House wife, R/o 3-05/80/b, Srinagar colony, Ramanthapur, Hyderabad.
3. Thumoji Vijaya Laxmi W/o Yadagiri Chary Aged about: 32 years, occ :House wife, R/o 3-05/78/A, Srinagar colony, Ramanthapur, Hyderabad.
4. Viparinthala Shankar chary W/o Linga swamy Aged about: 36 years, occ : Bussiness,3-05/80/b, Srinagar colony, Ramanthapur, Hyderabad.
....Plaintiffs
AND
1. The Tahsildar, Abdullahpurmet Revenue Mandal, Rangareddy Reddy District.
2. All Concernd .... Defendants

NOTICE TO DEFENDENT NO:2

Take notice that the plaintiffs have filed he present suit to declare them as legal heirs of Late Lingaswamy @ Lingaswamy Chary during her life time Plot No.51 in the survey No 573 and 574, admeasuring 96 Sq.yds, 80.26 Sq.meters., situated at pedda Amberpet Village, Hayathanagar Revenue Mandal, Rangareddy district, under Pedda Amberpet Grampanchayat vide Doc. No.1397/2013 Dated:28/02/2013.

SCHEDULE OF PROPERTY

All that, the open land of plot bearing No. in survey 51 No. 573 and 574 admeasuring 96 square yards or equivalent to 80.26 sq. meters, presently situated at Pedda Amberpet Village , Abdullapurment Revenue Mandal, Ranga Reddy District, Under Pedda Amberpet Grampanchayat within the Registration Sub-District of Pedda Amberpet and Bounded by:North : 25ft wide Road & Neighbors land.South : Plot No.50.East : 30ft. wide Road. West : plot No. 49 & Neighbours Land. (Herein called the schedule property),. The Hon'ble court was directed to file the publication in Nava Telangana TELUGU daily Newspaper , If anyone have objection's over the same may appear before the above Hon'ble court on dated 07-07-2023 at 10:30 am either in person or through an advocate and answer the claim of the plaintiffs , failing which the matter will be decided as per material available on record.

(By order of court)
P.BOSU BABU
Advocate

మేడ్చల్ ఆర్టీసీ బస్ డిపోలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ- మేడ్చల్



రాష్ట్ర ఆర్టీసీ ఎండి సజ్జనార్ పిలుపు మేరకు మేడ్చల్ బస్ డిపోలో మంగళవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులు, స్థానిక యువకులు,ప్రజలు పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం డిపో మేనేజర్ సుధాకర్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడిన వారవుతారని అన్నారు. ఆ తర్వాత రక్తదానం చేసిన వారందరికీ మేనేజర్ సుధాకర్ కృతజ్ఞతలు తెలుపుతూ ప్రశంసా పత్రాలను అందజేశారు.

రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్‌పై అవగాహన

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



అల్లాపూర్ డివిజన్ అల్లాపూర్‌లో గల శ్రీ అమత కాలేజ్‌లో ఎన్ఎస్‌యూఐ స్టేట్ జనరల్ సెక్రెటరీ సయాద్ మిస్బా ఆధ్వర్యంలో మంగళవారం రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్, పీసీసీ సభ్యులు గొట్టిముక్కల వెంగళరావు ముఖ్య అతిథిగా హాజరై జూలై 2 వ తేదీన జరిగే రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ కోసం ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షుల గోపీ శెట్టి రాఘవేంద్ర, యూత్ కాంగ్రెస్ నాయకులు పల్లపు వేణు ఇలియాస్, బండారి ప్రవీణ్ గౌడ్, వంశీ వర్ధన్, నిఖిల్, సాయి తేజ , సాయి మణికంఠ,గౌతమ్, ప్రణతి, పాల్గొన్నారు.

173 కేంద్రాల్లో గ్రూప్-4 ప్రిలిమినరీ పరీక్ష

- హాజరుకానున్న 59,604 మంది అభ్యర్థులు
- అధికారులు సమన్వయంతో పని చేయాలి
  అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా 173 పరీక్షా కేంద్రాల్లో టీఎస్‌పీఎస్సీ గ్రూప్-4 ప్రిలిమినరీ పరీక్షలు వచ్చే నెల1వ తేదీన నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లాలో 173 పరీక్షా కేంద్రాల్లో 59,604 మంది అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై మంగళవారం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోని శంకర్ జీ ఆడిటోరియంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లుగా నిర్వహించే గ్రూప్-4 పరీక్షల నిర్వహణలో ఏ చిన్న ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. పేపర్-1 పరీక్షా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, పేపర్-2 మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఉంటుందన్నారు. అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకున్న అడ్మిట్ కార్డుతో పాటు గుర్తింపు కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకురావాలని సూచించారు. పరీక్షా కేంద్రాలను ఒక రోజు ముందుగా శానిటైజ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉదయం 8 గంటల నుంచి 9.45 గంటల వరకు, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2.15 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రాల్లోనికి అనుమతిస్తారన్నారు. ఎలక్ట్రానిక్ గ్యాడ్జెస్ పరీక్షా కేంద్రాల్లోనికి అనుమతించరని స్పష్టం చేశారు. ఆరోగ్యశాఖ వారు ఏఎన్ఎంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా బందో బస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను కోరారు. రెవెన్యూ సూపర్‌వైజర్లు ప్రవేశ ద్వారం వద్ద శానిటైజర్‌ను అందుబాటులో ఉంచి అభ్యర్థులను శానిటైజ్ చేయాలనీ, పరీక్షా సమయంలో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సమస్య లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద వెన్యూ సూపర్‌వైజర్లతో పాటు 173 మంది లోకల్ ఇన్స్‌పెక్షన్ ఆఫీసర్లు ఉంటారనీ, 48 మంది రూట్ ఆఫీసర్లను నియమించామని తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లోపై అధికారులను సంప్రదించాలనీ, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. డీసీపీ బాబు రావు మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందనీ, ఇంటర్నెట్ కేంద్రాలను మూసేస్తామని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులను స్కానింగ్ చేయడానికి ముగ్గురు మగ పోలీసులు, ఇద్దరు లేడీ పోలీసులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారి సూర్యలత, అలెక్స్ సిటీ సెక్యూరిటీ ఆఫీసర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి



- ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు
  తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అర్హులైన పేదలకు తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతోపాటు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక, సీఐటీయూ, డీవైఎఫ్ఐ, ఐద్వా, కేవీపీఎస్, ఆధ్వర్యంలో గాజులరామారం డివిజన్, దేవేందర్ నగర్‌లోని కుత్బుల్లాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల పోరాట వేదిక నాయకులు కీలుకాని లక్ష్మణ్, పసుల అంజయ్య, ఎస్కే బురాన్ పాల్గొని మాట్లాడుతూ మండలంలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని, నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందజేయాలని డిమాండ్ చేశారు. జులై మూడో తేదీ వరకు సమస్య పరిష్కారం కానీ పక్షంలో బాధితులతో జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. దరఖాస్తు తీసుకున్న పేదలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడిచినా పేదవాడికి సొంత ఇల్లు లేకపోవడం పాలకులకు ఉన్న చిత్తశుద్ధి ఏమి టో స్పష్టమవుతుందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరవాత అర్హులైన పేద ప్రజలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయలేదని విమర్శించారు. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి సంవత్సరాలు గడుస్తున్నా పేదలకు ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు రావడంలేదని, సొంత ఇంటి స్థలం ఉన్నవారికి ఇల్లు కట్టుకోవడానికి రూ. మూడు లక్షల ఆర్థిక సాయం చేస్తామని గహలక్ష్మీ పథకాన్ని ప్రకటించిందని.. ఈ పథకాన్ని సవరించి రూ 5 లక్షలకు పెంచి అర్హులైన పేదలందరికీ వర్తింప చేయాలని కోరారు. జీవో నెంబర్ 58 ప్రకారం ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న పేదలకు క్రమబద్ధీకరణ చేయాలని, జీవో నెంబర్ 58 ప్రకారం పేదల ఇండ్ల స్థలాలు క్రమబద్ధీకరిం చాలని వేల మంది దరఖాస్తులు చేసుకుంటే కొద్ది మందికే రెగ్యులర్ చేయటం ఏమిటని ప్రశ్నించారు. రాజకీయ పలుకుబడి కలిగిన పెద్దలు ఇతర కార్పొరేట్ రియల్ ఎస్టేట్ సంస్థలు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను రెగ్యులరైజ్ చేసేందుకు ప్రభుత్వం కోరుకుంటుందని, ప్రభుత్వ జీవోలో ఉన్న అస్పష్టత పేదలపై భారాలు మోపే నిబంధనలను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూముల్లో పక్కా ఇండ్ల నిర్మాణం చేసుకున్న వారందరికీ ఇంటి పట్టాలతో పాటు ఇంటి నెంబర్, మంచినీటి కనెక్షన్, రోడ్ల నిర్మాణం చేయాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకై జులై మూడో తేదీన మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిలో పేదలు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి, ఆర్.స్వాతి, డీవైఎఫ్ఐ మండల నాయకులు ఆది నాగరాజు వి, లక్ష్మణ్ ప్రజాసంఘాల నాయకులు శంకర్, షరీఫ్, కనకయ్య ,కృష్ణ, ఎన్.పి.ఆర్.డి. జిల్లా ఉపాధ్యక్షులు జె, మల్లేష్, అంజు రాణి ,తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు చదవడం అలవాటుగా మారాలి



- డిప్యూటీ ఈవో నెహ్రూ బాబు

నవతెలంగాణ-సిటీబ్యూరో

పిల్లలకు చదవడం అలవాటుగా మారాలని డిప్యూటీ ఈవో నెహ్రూ బాబు అన్నారు. మంగళవారం చంచల్‌గూడ కాలడేరా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ముఖ్యఅతిథిగా హాజరై పఠనోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కథల పుస్తకాలు ప్రతి ఒక్కరూ చదువుకొని వారి పఠనాశక్తి అలవర్చుకోవాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న గ్రంథాలయాల పుస్తకాలతో పాటు మనబస్తీ-మన బడి కార్యక్రమంలో వచ్చిన కొత్త పుస్తకాలు చాలా ఆకర్షణీయంగా.. రంగురంగులతో ఉన్నాయని, పిల్లలు చదవడానికి ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. వచ్చేనెల 31 వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమ్మాజీ, జయలక్ష్మి, సుజాత, రేష్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ. వేల కోట్లతో కేపీహెచ్‌బీ డివిజన్ అభివృద్ధి

- కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



కేపీహెచ్‌బీ డివిజన్‌ను వేల కోట్లతో అభివృద్ధి పరుచుకున్నామని కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్ రావు అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని కల్వరి టెంపుల్, శ్రీల, బుద్ధ వర్టెక్స్, విశ్వంభరా, డ్రీమ్ వ్యూ కాలనీలో సేవరేజ్ పైప్ లైన్ నిర్మాణం కొరకు అయా ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బంది కలగకుండా భూగర్భ పైపులైన్ నిర్మాణాలు, డ్రయినేజీ వ్యవస్థ మెరుగుపరచడం వంటి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. రాబోయే తరాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మంచినీరు, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించి అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. పిల్లలకు, పెద్దలకు పార్కులు, క్రీడా మైదానాలు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. రాబోయే రోజుల్లో కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు దిశా నిర్దేశంలో డివిజన్‌ను అభివృద్ధి పరుచుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, డీజీఎం శంషేర్, డీజీఎం చంద్రమోహన్, మేనే జర్ శ్రీకాంత్ రెడ్డి, డిఈ. ఆనంద్, ఏఈ సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మెన్ లింబద్రికి ఘన సన్మానం

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మెన్‌గా నియమితులైన ప్రొఫెసర్ లింబాద్రిని, వైస్ చైర్మెన్ ఎస్కె మహమ్మద్‌లను జేఎన్టీయూహెచ్ యూ నివర్సిటీ, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు వారి కార్యాలయంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో ఎక్కడాలేని విధంగా దళితులకు మైనార్టీ వర్గాలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. ఉన్నత విద్య రంగాల్లో సాంకేతిక విద్యను బడుగు బలహీన వర్గాలకు విద్య అందించాలని ప్రొఫెసర్ లింబాద్రిని నియమించడం హర్షణీయం అన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత, విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి లకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ , ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు మందల భాస్కర్, ఎరవెల్లి జగన్, నాగ చంద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని ప్రభుత్వాలు, మారినా పేదల బతుకులు మారడం లేదు



- ప్రజా సంఘాల జిల్లా నాయకులు
  ఎం.శంకర్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఎన్ని ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా పేదల బతుకులు మాత్రం మారడం లేదని ప్రజా సంఘాల జిల్లా నాయకులు ఎం.శంకర్, సీఐటీయూ కూకట్‌పల్లి మండల కార్యదర్శి కే. కృష్ణ నాయక్‌లు అన్నారు. మంగళవారం ప్రజా సంఘాల పోరాట వేదిక కూకట్‌పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారితో పాటు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎన్ బాల పీరు, ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షులు ఏ రంగారెడ్డి లక్ష్మీపతిరావు, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రాజేష్, మహిళా సంఘం కార్యదర్శి ప్రమీల పాల్గొని ప్రసంగించారు. పేదల బతుకులు మార్చి వారిని ఆదుకుందాం అన్న సోయి కూడా ఈ ప్రభుత్వాలకు లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రజాసంఘాలైన పోరాట వేదిక ఆధ్వర్యంలో 17 జిల్లాలలో 61 కేంద్రాల్లో లక్షలాదిమంది పేద ప్రజలు గుడిసెలు వేసుకొని గత ఐదారు నెలల నుంచి అక్కడే ఉంటున్నారని వారికి పట్టాలు ఇవ్వకపోగా వారిపై పోలీసులతో రౌడీలతో దౌర్జన్యం చేస్తూ దమనకాండ నిర్వహిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రజలు ఐక్యంగా పోరాడి తమ హక్కులు సాధించుకుంటారని, వాళ్లకు అండగా ప్రజాసంఘాలు ఉంటాయన్నారు. ఈనెల 18వ తారీకు నుంచి 27వ తారీకు వరకు 17 జిల్లాల్లో 61 కేంద్రాల్లో భూ పోరాటాలు చేస్తున్నటువంటి ప్రజలకు ధైర్యాన్ని కల్పిస్తూ బస్సుజాత చేస్తున్నామని.. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మండల కార్యాలయాల్లో ప్రజా సమస్యలు పరిష్కరించాలన్నారు. డబుల్ బెడ్ రూము ఇండ్లు ఇవ్వాలని, గహలక్ష్మి పథకం కింద ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, బీసీ రుణాలు లక్ష రూపాయలు వెంటనే మంజూరు చేయాలన్నారు. వికలాంగుల బంధు, గిరిజన బంధు, దళిత బంధు వెంటనే అమలు చేయాలన్నారు. పెన్షన్‌లు, రేషన్ కార్డులు ఇవ్వాలని, కుల ఆదాయ సర్టిఫికెట్లు వెంటనే మంజూరు చేయాలని, ఈ కార్యక్రమంలో రాజు, నాగమణి, స్వామి శ్రీను, రంజిత, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

క్రిష్ణ మొబైల్స్ షాప్‌ను ప్రారంభించిన శంభీపూర క్రిష్ణ



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపాల్టీ మల్లంపేటలో మంగళవారం నూతనంగా ఏర్పాటు చేసిన క్రిష్ణ మొబైల్స్ షాప్‌ను బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ శమీర్ పేట రంగయ్య, మాజీ వార్డు సభ్యులు బాల క్రిష్ణ, నాయకులు శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్, మోర హరీష్, కాలనీ సభ్యులు జనార్దన్, యజమానులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై నిరూపణకు ఎల్లవేళలా సిద్ధం

- దుండిగల్ వైస్ చైర్మెన్ తుడుము
  పద్మారావు



నవతెలంగాణ-దుండిగల్

బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి ధ్యేయంగా అన్ని వర్గాల ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలను అందజేస్తూ ప్రజల మన్ననలను పొందుతోందని 14 వ వార్డు కౌన్సిలర్, దుండిగల్ వైస్ చైర్మెన్ తుడుము పద్మారావు తెలిపారు. నిత్యం ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికై పని చేస్తుంటామన్నారు. అభివృద్ధి పనులు జరగడం లేదంటున్న ప్రతిపక్షాల నాయకులు చేస్తున్న అభియోగాలకు తాము నిరూపించేందుకు ఎల్ల వేళలా సిద్ధమేనన్నారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ 14వ వార్డ్ నందు అభివృద్ధి పనులు జరగడం లేదంటూ ఇటీవల దుండిగల్ మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన నేపథ్యంలో మంగళవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు అభివృద్ధి పనులపై ఖర్చు చేసిన వ్యయంపై శ్వేత పత్రం విడుదల చేశారు. (కొత్త గా అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, కొత్త గా సీసీ, బీటీ రోడ్డు నిర్మాణం, కొత్తగా మంచినీటి పైప్ నిర్మాణం, కొత్తగా వీధి దీపాల ఎర్పాటు, కొత్త గా స్మశానవాటిక నిర్మాణం మొదలగు అనేక కార్యక్రమాలు చేశామన్నారు). తాను గెలుపొందినప్పటి నుంచి ఇప్పటివరకు వార్డులో చేసిన అభివృద్ధి పనులపై ఎల్లవేళలా బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించారు. 14 వార్డు నందు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉన్నానని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులను చేపడతానని తెలిపారు.

అడ్డుగా ఉన్న నిర్మాణాలు తొలగింపు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ చెక్ పోస్ట్ వద్ద జాతీయ రహదారి 44 విస్తరణ పనుల్లో భాగంగా అడ్డుగా ఉన్న షెడ్లను, నిర్మాణాల మంగళవారం ఎన్‌హెచ్ ఏ,మేడ్చల్ మున్సిపల్ అధికారులతో కలిసి గట్టి పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూల్చివేతల వద్ద స్వల్పంగా వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. పోలీసులు వారికి నచ్చి చెప్పి కూల్చివేతలను కొనసాగించారు.

గార్డెన్ సంక్షేమ సంఘం సభ్యులను అభినందించిన కేఎం. ప్రతాప్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని గార్డెన్ కాలనీలో సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేఎం. ప్రతాప్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రతాప్ గార్డెన్ కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో కూడా గార్డెన్ కాలనీని అభివృద్ధి పరిచామన్నారు. గార్డెన్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులకు, కాలనీవాసులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు ఉప్పల హరి వేణుగోపాల్, ఉపాధ్యక్షులు శ్రీరామ్, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, సంయుక్త కార్యదర్శి సురేష్, కృష్ణారావు కన్నప్ప కార్యదర్శులు రాజేష్ ప్రవీణ్ కుమార్ హరిబాబు, కోశాధికారి భరత్ ముఖ్య సలహాదారులు నర్సింగ్ రావు, సత్యనారాయణ, రాజు, ఉమామహేష్, సలహా దారులు పోచయ్య, హనుమంతరావు, అప్పి రెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణంరాజు, నారాయణ, శ్రీనివాస్, పాల్గొన్నారు

అకాడెమీ వార్షికోత్సవానికి మేయర్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-దుండిగల్



జూలై 15న కందుల కూచిపూడి నాట్యాలయ అకాడెమీ 10వ వార్షికోత్సవం సందర్భంగా రవీంద్ర భారతిలో నిర్వహించనున్న వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతూ మేయర్ నీలా గోపాల్ రెడ్డిని 4 వ డివిజన్ కార్పొరేటర్ ఆర్ శ్రీరాములుతో రవి కూచిపూడి కలిసి ఆహ్వానించారు. నాట్యాలయం సభ్యులు, ఇతర ముఖ్యులు, ఉన్నారు.



డీఎస్పీగా పదోన్నతి పొందిన లక్ష్మణ్ మంగళవారం కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణను బీఆర్ఎస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.
నవతెలంగాణ-దుండిగల్



మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లా సర్కోలి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ముఖ్యమంత్రి కేసీ ఆర్ బహిరంగ సభకు మంత్రు లు, ఎంపీ. ఎమ్మెల్సీ. ఎమ్మెల్యేలతో కలిసి హాజరైన ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు.
నవతెలంగాణ-దుండిగల్



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్ జర్నలిస్ట్ కాలనీలో శ్రీ శ్రీ శ్రీ చెర్ల ఎల్లమ్మ తల్లి ఆలయంలో మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసి వడిబియ్యం సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. కార్యక్రమంలో 13వ డివిజన్ కార్పొరేటర్ ఆవుల పావని జగన్ యాదవ్, మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, గ్రామ మహిళలు, భక్తులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-దుండిగల్

నిబంధనలు పాటించని కన్‌స్ట్రక్షన్‌లపై చర్యలు తీసుకోవాలి



- కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజర్ బోర్డు చైర్మెన్
  శ్రీనివాస్ నాయుడు

నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్మాణ పనులు చేస్తున్న కన్‌స్ట్రక్షన్ కంపెనీలు కార్మిక చట్టాలను అమలు పరుస్తూ, నియమ నిబంధనల ప్రకారం ఒక పర్సంటేజ్ సెస్ నిబంధనలను పాటించాలని లేని యెడల నోటీసులు ఇచ్చి కేసులు నమోదు చేస్తామని "సెంట్రల్ బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజర్ బోర్డ్" చైర్మెన్ శ్రీనివాస్ నాయుడు తెలిపారు. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో మెర్లిన్ కన్‌స్ట్రక్షన్, వాసవి కన్‌స్ట్రక్షన్, ఏపీఆర్ ప్రాజెక్ట్, ప్రణీత్ సోలి స్టైల్ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో మంగళవారం మేడ్చల్ జిల్లా లేబర్ ఆఫీసర్స్‌తో కలిసి నిర్మాణం జరుగుతున్న ప్రదేశాల్లో కార్మికుల భద్రత, వసతి, కంపెనీలు చెల్లించాల్సిన సెస్, ఇంటర్ స్టేట్ మైగ్రేషన్ సర్టిఫికెట్, లేబర్ పర్మిషన్ సర్టిఫికెట్స్, ఇతర నియమ నిబంధనలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు అనుకూలంగా లేని కన్‌స్ట్రక్షన్‌లకు లేబర్ అధికారులు నోటీసులు ఇవ్వాలని, గతంలో నోటీసులు ఇచ్చిన సమాచారం ఇవ్వని కన్‌స్ట్రక్షన్ కంపెనీలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా సమాచారం తెప్పించుకొని తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాబోవు రోజుల్లో భవనిర్మాణ కార్మికులు భద్రత, సౌకర్యాలు ఇతర నియమ నిబంధనలను పాటించని కన్‌స్ట్రక్షన్‌కంపెనీలపై ఇదేవిధంగా ఆకస్మిక తనిఖీలు ఉంటాయని తెలిపారు. ఇప్పటికైనా భవనిర్మాణదారులు రాష్ట్ర, కేంద్ర లేబర్ యాక్ట్‌ను తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా లేబర్ ఆఫీసర్స్ శ్రీనివాసరావు, సాయి రెడ్డి, నాయకురాలు మాధవి, ఆకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

NOTICE
BEFORE THE XXVII ADDL., CHIEF JUDGE COURT, CCC. AT: SECUNDERABAD.
O.S.NO. 86/2023

Between:-
Masood Humayun and others ...Plaintiffs
AND
All concerned and another ...Defendants

To
All Concerned...

Take notice that the above named Plaintiffs filed the above suit O.S.N0.86/2023, Before the XXVII ADDL.CHIEF JUDGE COURT, CCC, AT: SECUNDERABAD to Declare them as the only Legal Heirs of late Late Mohd Ghouse and Late Khamar Banu.
Those who have any objection can appear and contest the matter before the court on 14-08-2023.

//BY ORDER OF THE COURT//
Smt.R. Deepa,
Counsel for the Plaintiffs
H. No. 10-2-356, Venkata Sai Nilayam, Street No.3, Ashwini colony West Marredpally, Sec-bad-500026.
7893796385

IN THE COURT OF THE HON'BLE Spl. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS (mobile) FOR TRAIL OF CASES UNDER PCR ACT CUM IInd Addl. JUNIOR CIVIL JUDGE AT: SANGA REDDY, MEDAK DISTRICT
O.S.No.509 OF 2013

BETWEEN:
Chitturi Lakshmi Narasamma and 2 others .....Plaintiffs
To whom it so ever concern and 2 others .....Defendants

NOTICE

To.
Whom so ever it may concern (Defendant No.1).

Take Notice that my client Chitturi Lakshmi Narasamma and 2 others have filed the above suit on the file of the Hon'ble IInd Addl. Junior Civil Judge. At Sanga Reddy, Medak District to declare them as Legal heirs of deceased Ch.V.R. Seshagiri Rao in respect of H.No. 17-152 in Plot No.863, adm. an area of 200 Sq yards in Sy No. 329 (P) Situated at Ameenpur Village, Patancheru Mandal, Medak District. The suit is posted to 27-07-2023 for appearance of Defendant No.1
Hence, who ever have any objections over this suit reliefs are requested to appear in person or through advocate on **27-07-2023 at 10:30 AM** before the above said Hon'ble Court. failing which the matter will be decided exparte accordingly.

BY ORDER OF THE COURT
M/S.OGIRALA RAMESH
G. Venkat Swamy
Gouthami
ADVOCATES
Off: 3-11-92, Opp. Doordharshan Office, Ramanthapur, Hyderabad- 500 013
Cell: 9246153206

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT IBRAHIMPATNAM
O.S.No.118 of 2019

Between :-
Ravula Srinivas Reddy .....Plaintiff
AND
Smt.H.Sabitha .....Defendant

To
Smt.H.Sabitha, W/o. H.R.Shivaram, Aged about 51 years. Occ: Director of Education and Care Spandana Society, Office at 12-1-88/8/8/1. Road No.3, Krushi Nagar Colony, Bandlaguda, Near Nagole. R.R.District - 500 068 R/o.Plot Nos.90 & 91, Flat No.304. H.No.8-3-168/E, Sai Surya Apartments, Rajeev Nagar, Hyderabad - 500 045 AND ALSO R/o.H.No.5-D (EWS) Vengal Rao Nagar, Hyderabad-500 038 .....Defendant

Take notice that the above named Plaintiff has filed the above Suit for Specific Performance against you and the said suit is stands posted to 12/7/2023 for your appearance and Written Statement. Hence, you are hereby directed to appear before the above Court on **12/7/2023 at 10.30 a.m.** either in person or through an Advocate, failing which the matter will be decided, basing on the documents available on record.

(BY ORDER OF THE COURT)
Sd/-
(V.Venu Gopal Reddy)
Advocate
Counsel for the Plaintiff
Near BJP Statue, Sagar Road, Ibrahimpatnam, R.R.Dist - 501506
Cell: 9849171491

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE, YADADRI-BHONGIR DISTRICT. AT: BHONGIR.
O.S.No.136 OF 2018.

Between:
Smt. Mandadi Sumnithra & Another. ....Plaintiffs
AND
Mandadi Srinivas Reddy, & Others. ....Defendants

To,
1.MANDADI SRINIVAS REDDY, S/o. Late M. Chinna Dan Reddy, Aged about 70 years, Occ: Agriculture, R/o. Flat No.404, "B" Block, Gulmohar Gardens Apartments, Surya Nagar, Mallapur, Hyderabad - 500 068.
2.MANDADI DEVENDER REDDY, S/o. Late M. Chinna Dan Reddy, Aged about 64 years, Occ: Agriculture, R/o. Flat No.G-3, Street No.3, Prem Sagar Apartments, Near St. Anns School, Tarnaka, Secunderabad - 500 017.
4.Smt. S.SABITHA, W/o. S. Madhusudhan Reddy, Aged about 56 years, Occ: Housewife, R/o.H.No.3-14-6, Srinivasapuram Colony, Near Ram Temple, Ramanthapur, Hyderabad - 13.
5.Smt. MANNE SWARNALATHA, W/o. M. Jagan Mohan Reddy, Aged about 54 years, Occ: Housewife, R/o.H.No.3-14-19/2, Srinivasapuram Colony, Near Ram Temple, Ramanthapur, Hyderabad - 13.

Whereas the plaintiffs filed above Suit for Partition and Separate Possession, in respect of the suit schedule property, against the defendants and the Hon'ble court was pleased to pass orders by permitting the plaintiff to serve substitute service of notice to all of you. Therefore please to take notice that the above suit is stands posted on 13-07-2023, for your appearance. Hence you are here by directed to be present before the above said court on 13-07-2023, at 10.30 A.M., either in person or through Advocate, failing which the matter will be decided exparte against you.

(BY ORDER OF THE COURT)
G.RAVINDER REDDY
K. ANJI REDDY, A.MAHESH
ADVOCATES:BHONGIR.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL - CUM-XI ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURTS: AT HYDERABAD
O.P.No.301 OF 2023

BETWEEN:
Smt. Thmmaluri Salomi .....PETITIONER
AND
Mr. Lal Mohammed Shaik and others .....RESPONDENTS

To
Respondent No.1:
Mr. Lal Mohammed Shaik, S/o Dastagiri Saheb, Occ: Driver of Lorry bearing AP-26-TF-0424 R/o.H.No. 6-35, Enugupalem, Vinukonda Mandal, Guntur, Andhra Pradesh- 522649.

NOTICE

Please take notice that the Petitioners have filed the above Case under Section 166 of Motor Vehicles Act, 1989 for compensation of Rs.10,00,000/- along with interest @ 12% per annum against you and Respondent No.2 &3. You are hereby summoned to appear before this Hon'ble Court in person or through duly instructed Counsel to answer all the material questions on **27/08/2023 at 10-30 AM** and you are directed to produce on that day all the documents, upon which you are intended to rely upon in support of your defence.
Take notice that, in default on your appearance on the said date, the case will be heard and determined in your absence.

(BY ORDER OF THE COURT)
G. NARENDER REDDY
ADVOCATE
COUNSEL FOR APPLICANTS
H.No.10-3-848, Plot No.256/2RT (New) Neelakanta Residency, Vijaya Nagar Colony HYDERABAD -500 057,
Mobile # 98666 11255

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD
OS No.3326 of 2023

Between:-
1. Mr. Dheeraj Lal Savla S/o Mr. Mavji Samat Aged about 68 year, Oce: Business
2. Miss. Manisha Savla D/o Mr. Dheeraj Lal Savla, Aged about 40 years, Occ: Household
Both R/o 3-4-526/12. Flat No.201. Gear Up Kamal Kunj Apartment, Barkatpura, Hyderabad-27
Plaintiff No.2 Represented by Plaintiff No.1
Mr. Dheeraj Lal Savla S/o Mr. Mavji Samat, Aged about 68 year, Occ: Business, R/o 3-4-526/12, Flat No.201, Gear Up Kamal Kunj Apartment, Barkatpura, Hyderabad-27 .....Plaintiff
AND
1. The Tahsildhar Mandal Revenue Office, Himayatnagar Mandal, 1-7-106, 1065, Vidyanagar Road, Near RTC Kalyana Mandapam, Baghlingampally, New Nallakunta, Hyderabad-500020.
2. All Concern .....Defendants

This is to inform the general public that the plaintiff's have filed the above suit for declaring themselves and obtaining the Legal Heirs status of Late Mrs. Chandrakala Savla expired on 23-05-2023. Any person having any objection may appear before the above Honorable Court on **28-07-2023 at 10.30 am** either in person or through your counsel with material papers if any.

(BY ORDER OF THE COURT)
V KUSHAL KUMAR JAIN
ADVOCATE
Off: 3-4-218, Kachiguda, Hyderabad
Mobile : 09396537756.

మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి : కార్పొరేటర్



నవతెలంగాణ-అంబర్‌పేట

మంచినీటి సమస్య పరిష్కారానికి నిరంతర కృషి చేస్తానని అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని బాపునగర్‌లో పర్యటించిన ఆయనకు స్థానికులు పలు సమస్యలన కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. నీరులో ప్రెషర్ సమస్యని పరిశీలించి సంబంధిత సిబ్బందికి తెలియజేశారు. నూతన మంచి నీటి పైప్‌లైన్ వేయాలని తద్వారా మంచినీటి సమస్య పరిష్కరించనున్నట్లు స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉంటుందన్నారు. డివిజన్ పరిధిలోని అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తానని, తాగునీరు, డ్రయినేజ్ సమస్యని పరిష్కరించి డివిజన్ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయ కులు సాయి, బీఆర్ఎస్ నాయకులు రాజ్ కుమార్, సంతోష్‌చారి, వాటర్ వర్క్స్ వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్ పాల్గొన్నారు.

సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ ఉచిత శిక్షణకు దరఖాస్తులు

- బీసీ అభివృద్ధి శాఖ అధికారి ఆశన్న

నవతెలంగాణ-సిటీబ్యూరో

బీసీ సంక్షేమ శాఖ, బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో డిగ్రీ పాసైన అభ్యర్థులకు సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జి.ఆశన్న తెలిపారు. ఈమేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. శిక్షణ తీసుకునేవారు వచ్చేనెల 10వ తేదీలోపు www.tsbcstudycircle.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలనీ, జూలై 16న ఆన్‌లైన్ స్క్రీనింగ్ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణ తరగతులు జూలై 31 నుంచి ఏప్రిల్ 30, 2024 వరకు హైదరాబాద్ తార్నాకలోని స్టడీ సర్కిల్, ఉస్మానియా యూనివర్సిటీ సెంటర్ క్యాంపస్‌లో జరుగుతాయని తెలిపారు. లాడ్జింగ్, బోర్డింగ్ రవాణా ప్రయోజనం కోసం నెలకురూ.5వేలు అందించడం జరుగుతుందని, ప్రవేశం పొందిన అభ్యర్థులకు రూ.5వేల విలువైన పుస్తకాలు, స్టడీ మెటీరియల్ అందిస్తారని, లైబ్రరీ సౌకర్యమూ ఉంటుందని చెప్పారు. మరిన్ని వివరాలకు ఫోన్ 040-24071178లో సంప్రదించాలని ఆయన సూచించారు.

అర్హులైన పేదలకు 'డబుల్' ఇండ్లు ఇవ్వాలి







- సీపీఐ(ఎం) నగర నాయకులు ఎం.మహేందర్

నవతెలంగాణ-అంబర్‌పేట

అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) నగర నాయకులు ఎం.మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం అంబర్‌పేట నియోజకవర్గ ప్రజలకు ముసరాంబాగ్‌లోని మూసి పరీవాహక ప్రాంతం నూతనంగా 100 ఫీట్ల రోడ్డు వేస్తున్న ప్రాంతంలో సుమారు 50 ఎకరాలకు పైగా ఉన్న ప్రభుత్వ స్థలంలో ప్రజాసంఘాల ఐక్య వేదిక పోరాటం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) నగర నాయకులు నగర మహేందర్ హాజరై మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గంలో అనేక ప్రభుత్వ స్థలాలు ఉన్న పేదలకు మాత్రం జానేడు జాగ ఇవ్వడం లేదని, అనేక దఫాలుగా ఎమ్మార్వో ఆఫీసులో కలెక్టర్ ఆఫీసుల ముందు దరఖాస్తు చేసుకొని మొరపెట్టుకున్న ఇంతవరకు ప్రభుత్వం ఇండ్లు కట్టించలేదని విమర్శించారు. హైదరాబాదులో కాకుండా సిటీ ఔట్‌స్కట్స్‌లో 80 వేల ఇండ్ల నిర్మాణం చేపట్టారని, నియోజవర్గానికి 4000 కేటాయిస్తున్నామని చెప్పినప్పటికీ మీసేవలో దరఖాస్తు చేసుకున్న వారు సుమారుగా 3.50 లక్షల వేలకు ముందుకి పైగానే ఉన్నారని చెబుతున్న ప్రభుత్వం ఆ ఇల్లు కేటాయింపులో కార్యరూపం దాల్చట్లేదన్నారు. ముషరాంబాగ్ చౌరస్తా దగ్గరలో ప్రభుత్వ భూమి 50 ఎకరాలు పైన ఉందని దీని కబ్జాదారులు దర్జాగా కబ్జా చేస్తున్నారని ప్రభుత్వం చూసి చూడనట్టు వ్యవహరిస్తూ పేద ప్రజలు 60 గజాల స్థలంలో గుడిసెలు వేసు కొని జీవనం సాగిద్దామనుకుంటే వారిపై కేసులు పెట్టి అరెస్ట్ చేస్తున్నారన్నారు. శిథిలావస్థలో ఉన్న పోలీస్ క్వార్టర్స్ స్థలం 10ఎకరాల వరకు ఉందని బతుకమ్మ కుంటలో కూడా ఆరు ఎకరాలు ప్రభుత్వ స్థలం ఉం దన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్రూమ్ ఇల్లు కట్టివ్వాలని, ముస లాంబాగ్ లో ఉన్న ఈ భూ మిని సుమారుగా 5000 మంది ప్రజల్ని సమీకరించి ఈ ప్రాంతంలో గుడిసెలు వేస్తామని హెచ్చరిం చారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంబర్‌పేట నియో జకవర్గంలో నిరుపేదలకి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు అంబర్‌పేట జోన్ కన్వీనర్ జి.రాములు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి సుబ్బారావు, ఆవాజ్ జోన్ నాయకులు జబ్బార్, రయిస్, గిరిజన సంఘం నగర కార్యదర్శి రఘునాయక్, డివైఎఫ్ఐ జోన్ కన్వీనర్ శ్రీనివాస్, ప్రజానాట్యమండలి నగర నాయకులు జనార్ధన్, మహిళా సంఘం నాయకులు రజిత, పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలి

- జూబ్లీహిల్స్ జోన్ సీఐటీయు నాయకులు డిమాండ్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు వెంటనే ఇవ్వా లని, లేని యెడల జులై మూడున చలో జీహెచ్ఎంసీ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం చేపడతామని ప్రభుత్వాన్ని సీఐటీయు నాయకులు హెచ్చరించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలందరికీ, వెంటనే డబల్ బెడ్రూమ్ ఇండ్లు కేటాయించాలని, కృష్ణానగర్ లేబర్ అడ్డ కమిటీ ఆధ్వర్యంలో సీఐటీయు నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాపర్తి అశోక్ మాట్లాడారు. కార్మికులు ఇండ్లు అనేక ఇబ్బం దులు పడుతున్నారని, భవన నిర్మాణ కార్మికులకు వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్డా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు రఘు, కుమార్, సురేష్, తిరుపతి ,నాయుడు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ నాయకుల డిమాండ్

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. మైబూబ్‌గంజ్ ప్రాంతంలో పని చేస్తున్న ట్రాన్స్ పోర్ట్ హమాలి కార్మికుల జనరల్ బాడీ సమావేశం మైబూబ్ గంజ్‌లో యం.నర్సింహ్మా అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐటీయూ హైదరా బాద్ సౌత్ సిటీ కార్యదర్శి మీసాల శ్రావణ్ కుమార్, ఉపాధ్యక్షులు కె. జంగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాన్స్ పోర్ట్ హమాలి కార్మికులు రేయింబవళ్లు పని చేస్తున్నారని, వారిని అందుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. ఇండ్లు లేని హమాలి కార్మికులకు డబుల్‌బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని, వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం నూతన కమిటీని ఏర్పాటుచేశారు. కార్యదర్శిగా యం.నర్సింహ్మా అధ్యక్షులుగా ,బి.ఆసిరెడ్డి , గౌరవ అధ్యక్షులుగా మైబూబ్, కోశాధికారిగా, సి.చం ద్రప్ప , ఉపాధ్యక్షులుగా, రాజు,కతలప్ప , వెంకటేష్, రమేష్, గోవర్ధన్ రెడ్డి, నిజాం అనిల్ కుమార్‌యాదవ్, డి.అంజప్ప, బీమాప్ప, పవన్ ప్రసాద్, అజిత్ సింగ్ .కృష్ణ తదితరులు పాల్గొన్నారు

ఓయూలో డా.గుర్రం నాగయ్య

ఓపెన్ ఎయిర్ థియేటర్

- రూ.80 లక్షల వ్యయంతో నిర్మాణం చేసిన పూర్వ విద్యార్థి నాగయ్య



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఠాగూర్ ఆడిటోరియంతో పాటుగా వివిధ కళాశాలలో సెమినర్స్ హాల్స్, మినీ ఆడిటోరియలు ఉన్న విషయం తెలిసిందే. ఇటీవలే ఓయూ అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు కల్సిరావాలన్న పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. దీనికి స్ఫూర్తితో కొందరు పూర్వ విద్యార్థులు స్పందించారు. ఓయూ పూర్వ విద్యార్థి, వామపక్ష భావజాలం గల విద్యార్థి హైదరాబాద్ నగరంలో సిదార్థ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల చైర్మెన్ డా.గుర్రం నాగయ్య రూ.80 లక్షల వ్యయంతో ఓయూలో పచ్చిక బయలల్లో, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఓయూ ఠాగూర్ ఆడిటోరియం ఎదుట నూతనంగా డా.గుర్రంనాగయ్య ఓపెన్ ఎయిర్ థియేటర్ నిర్మాణం చేశా రు. ఇటివలే ఓయూ వీసీ, రిజిస్ట్రార్‌లు సదరు థియేటర్ తెలంగాణ రాష్ట్ర శతాబ్ది ఉత్సవాల్లో విద్యాదినోత్సవం సందర్భంగా దీనిని ప్రారంభించారు.దీనిని పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వాతావరణం నిర్మాణం చేసిన ఈ థియేటర్ యూనివర్సిటీలో జరిగే అనేక సాంస్కృతిక కార్యక్రమాలకు వేదిక కానున్నది. ఈ ఓపెన్ ఎయిర్ థియేటర్ యూనివర్సిటీ చరిత్రలోనే ఒక గొప్ప కళావేదికగా మారుతుందని విశ్వాసన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇటు ఇలాంటి వేదిక వివిధ సందర్భాల్లో కార్యక్రమాలు చేసే కళాకారులకు మరిం తగా ఉత్సహనంగా ప్రోత్సాహకంగా ఉటుందని అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. నాకు ఉస్మానియా విశ్వవిద్యాలయం, కెమిస్ట్రీ విభాగం ఎంతో ఇచ్చిందని. ఇక్కడ విద్యాను అభ్యశించే ఈ స్థాయికి చేరుకున్న ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ సూచన, వీసీ ప్రొ.రవీందర్ ప్రోత్సహంతోనే నిర్మాణం చేసినట్లు నాగయ్య తెలిపారు.

కార్మికుల వేతనాల పెంపులో మోడీ సర్కార్ నిర్లక్ష్యం



నవతెలంగాణ-ధూల్‌పేట్

కార్మికుల వేతనాల పెంపులో నిర్లక్ష్యం తగదని, వేతనాలు పెంచాలని లాబ్స్ పబ్లిక్ సెక్టార్ క్లస్టర్ కార్యదర్శి ఎస్. కిషన్, నాయకులు పి.మురళి, తిరుపతి, సత్తయ్య, శంకర్‌లు డిమాండ్ చేశారు. లాబ్స్ పబ్లిక్ సెక్టార్ క్లస్టర్ కమిటీ ఆధ్వర్యంలో కాంటాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డీ,ఆర్ డీ,ఎల్ గెట్ అబ్దుల్ కలాం విగ్రహం వద్ద సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ అధికారంలో వచ్చి నప్పటి నుండి కనీస వేతనం పెంచడంలో అలసత్వం చూపిస్తున్నార న్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం కార్మికులకు 26 వేల రూపాయలు ఇవ్వాలని, 30 రోజుల పేమెంట్ తో కూడిన వేతనం ప్రతి నెలా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులను వర్క్ ఆర్డర్ పేరుతో తొలగింపు ఆపాలన్నారు. ఏరియాస్ పెరిగిన వెం టనే కార్మికులకు అమలు చేయాలని, సేఫ్టీ పరికరాలు ప్రతి నెలా ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మి కులకు నాణ్యమైన యూనిఫామ్స్ ఇవ్వాలన్నారు. కార్మికుల హక్కులను కాల రాస్తే మేనేజ్మెంట్ పై కాంట్రాక్టర్లపై లేబర్ కమిషనర్ చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో సీఐటీయు ఇతర యూ నియన్లను కలు పుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని, కాంట్రాక్టర్లకి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజ్ కుమార్, బుగ్గన్న, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాల టీచర్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

- నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ నీలా వెంకటేష్
- విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వినతి పత్రం



నవతెలంగాణ-అడిక్‌మెట్

కస్తూర్బా పాఠశాలలో తొలగించిన 937 టీచర్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలా వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని తన కార్యాలయంలో కలి సి వినతిపత్రం అందజేశారు. అనంతరం నీలా వెంకటేష్ మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలలో పని చేసేందుకు 937 కాంట్రాక్ట్ టీచర్లను, వీరు గత రెండు సంవత్సరాలుగా పని చేస్తున్నారు. వీరిని ఎలా తొలగి స్తారు అని ప్రశ్నించారు. వివిధచోట్ల భారీ ఎత్తున ఖాళీగా ఉంటే భర్తీ చేయకుండా ఇటు విద్యా ర్థుల భవిష్యత్ అటు నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశా రు. 44 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయకుండా ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. ఈ చర్చలలో కేజీహెచ్‌వీ నిరుద్యోగులు అనురాధా, వెంగమాంబ, స్వాతి, రాణి, అర్చన, సురేఖ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

బస్తీ దవాఖాన డాక్టర్ కుతేజా ఫాతిమా



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలుగా ఉండాలని చంద్ర కిరణ్ బస్తిలోనీ బస్తీ దవాఖాన డాక్టర్ కుతేజా ఫాతిమా అన్నారు. మంగళవారం చంద్ర కిరణ్ బస్తీలోని బస్తీ దావాఖానాలో ఆమె మాట్లాడుతూ వర్షా కాలం ప్రారంభం అయినందున ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త లు పాటించాలని, వేడి కాచి వడబోసిన నీరును తీసుకోవాలని సూచించారు. ఇంట్లో, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలు వేడి ఆహారం, కూరగాయలు, పండ్లు, పండ్ల రసాలు తీసుకోవాలన్నారు. తమ బస్తీ దవా ఖానాలో బీపీ, షుగర్ వ్యాధులకు మందులను ఉచితంగా అందిస్తున్నామ న్నారు. అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ ఎం అనురాధ, సపోర్టింగ్ స్టాఫ్ పి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యమే కుటుంబానికి రక్ష

- డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ పద్మజ
- ఆరోగ్య మహిళా పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా వైద్య శాఖ కృషి చేస్తుందని కింగ్ కోఠి క్లస్టర్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ పద్మజ అన్నారు. ఇసామియా బజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రారంభించా మన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల ఆరోగ్యమే కుటుంబానికి రక్ష అన్నారు.మహిళల ఆరోగ్యం కోసం ప్రతి మంగళవారం మహిళ ల కు 8 రకాల వైద్య పరీక్షలు నిర్వహించిఅవసరమైన వారికి ఉచితంగా వైద్యం, మందులు అందిస్తామన్నారు. తమ ఆసుపత్రిలో 50 మంది మహిళలకు వైద్యం అందించి ఉచితంగా మందులు అందించామని మెడికల్ ఆఫీసర్ స్నేహక తెలిపారు. ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎనిమిది రకాల వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వారిని ఆయా ప్రభుత్వ ఆస్పత్రులకు తరలించి చికిత్స చేయిస్తాం అన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య మహిళా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ స్నేహక పీహెచ్ఎన్ విజయ మ్మ. స్టాఫ్ నర్స్ ఫ్లోరా. ల్యాబ్ టెక్నీషియన్ సునీల్, ఫార్మసిస్ట్ రాధిక వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ మేయర్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-ఓయూ

గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్య క్షుడు శ్రీమోతె శోభ న్‌రెడ్డిలను వారి క్యాంపు కార్యాలయంలో తార్నాక డివిజన్‌లోని సాయి మిత్ర ఎన్‌క్లేవ్ అపా ర్టుమెంట్ వాసులు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వారి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. వర్షాలకు అపార్టుమెంటు పరిసర ప్రాంతాలు జలమయంగా మారుతూ సెల్లార్‌లోకి నీరు ప్రవహిస్తుందని తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు అపార్టుమెంటు నివాసితులు తెలిపారు వర్షపు నీరు కొన్ని రోజుల పాటు అపార్టుమెంటు పరిసర ప్రాంతాల్లో నిలువ ఉంటుందని తద్వారా వ్యాధులు బారిన పడుతున్నట్లు తెలిపారు. ఈ సమస్యలకు పరిష్కరి ంచాలని ప్రభుత్వం తరపున తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

డిప్యూటీ మేయర్ స్పందిస్తూ జల మండలి అధికారులతో మాట్లాడి వర్షపు నీటి నిలువ సమస్యను డ్రయినేజీ పూడిక తీత పను లను చేపిస్తానని, సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశిం చారు. అపార్టుమెంట్ కమిటీ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, సెక్రటరీ, జాయింట్ సెక్రెటరీ ఇతర కమిటీ సభ్యులు బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులరైజేషన్‌పై ఓయూ వీసీకి వినతి

పరిపాలన భవనం ఎదుట ధర్నా



నవతెలంగాణ-ఓయూ

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొపె.స ర్లు మంగళవారం చలో ఓ యూ వీసీ కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఓయూ పరిపా లన భవనం ఎదుట కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు తమను రెగ్యులరైజ్ చేయాలని ధర్నా చేస్తూ నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ వెంటనే రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓయూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జేఏసీ చైర్మెన్ డా.పరశురాం, కన్వీనర్ డాక్టర్ డి.ధర్మతేజ, కో-కన్వీనర్ తాళ్లపల్లి వెంకటేశం, డాక్టర్ రామ్మోహన్రావు, డాక్టర్ విదిశా పాల్గొన్నారు.

'మిషన్ భగీరథ'లో కాంట్రాక్టు కార్మికుల శ్రమ దోపిడీ ఆపాలి



- కార్మికులకు కనీస వేతనాల జీవోలను అమలు చేయాలి
- కార్మిక సంఘాల జేఏసీ ఏఐటీయుసీ, ఐఎఫ్‌టీయూ డిమాండ్

నవతెలంగాణ-బంజారాహిల్స్

మిషన్ భగీరథలో కాంట్రాక్టు కార్మికుల శ్రమ దోపిడీ ఆపాలని, కార్మికులకు కనీస వేతనాల జీవోలను అమలు చేయాలని కార్మిక సంఘాల జేఏసీ ఏఐటీయుసీ, ఐఎఫ్టీయూ డిమాండ్ చేస్తూ సోమాజిగూడ లోని ఎర్రమంజిల్ ఇంజనీరింగ్ ఇన్‌చీఫ్ కార్యాలయం ముందు మంగళ వారం కార్మికుల భారీ ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి తాగునీరు అనే పథకంతో ప్రతి ష్టాత్మకంగా తీసుకొని మిషన్ భగీరథ సంస్థను ఏర్పాటు చేశారని, గతంలో ఆర్‌డబ్ల్యుఎస్, సీపీడబ్ల్యూఎస్‌గా కొన సాగుతున్న మంచినీటి సరఫరా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకంగా మార్చటం జరిగిందని ఆ క్రమంలో ప్రాజెక్టులు నిర్మించేందుకు కొన్ని పెద్ద సంస్థలకు కాంట్రాక్టులు అప్పజెప్పడం జరిగిందన్నారు. నిర్మాణం పూర్తి అయ్యి నీటి సరఫరా జరుగుతున్న ప్పటికీ కార్మికుల కు నిర్మాణానికి సంబంధించిన వేతనాలే చెల్లిస్తున్నారని కార్మికులు లైన్మెన్లుగా, వాల్వు ఆపరేటర్లుగా టెక్నికల్ కోర్సులు అయినటువంటి ఐటీఐలు పూర్తిచేసుకుని విద్యావంతులు అయిన కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని వారికి కాంట్రాక్టర్లు కనీస వేతనాలను సైతం అందించడం లేదని ఎం.నరసింహ (ఏఐటీయూసీ)కే.సూర్యం (ఐఎఫ్టీయు)లు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుచేసి మిషన్ భగీరథలో పనిచేయుచున్న కాంట్రాక్టు కార్మి కులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా వేతనాలు అందించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, నాయకులు ఎం.రామ్మోహన్, బొడ్డుపల్లి కిషన్, మహేష్‌కుమార్, రఘు, ఐఎఫ్టీయు నాయకులు కిరణ్, భుట్టో, సత్యనారాయణ, చంద్రశేఖర్, రాజప్ప, సుధాకర్ పాల్గొన్నారు

'పురాతన ఇల్లు కూల్చివేసేలా అధికారులు చర్య తీసుకోవాలి'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

పురాతన ఇల్లు కూల్చివేసేలా జీహెచ్ఎంసి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని బాధితులు బేగంబజార్, ఛత్రి ప్రాంతానికి చెందిన ప్రేమ్ ప్రకాష్ సోనీ, కన్నయ్య లాల్ సోనీ కోరారు. మంగళవారం బషీర్ బాగ్ లో విలేకరులతో బాధితులు మాట్లాడుతూ..ఏ క్షణంలోనైనా తమ భవనం (ఇల్లు) కూలిపోవచ్చని తగిన చర్యలు తీసుకోవాలని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన తర్వాత వచ్చి ఎలా జరిగిందో అని అంచనాలు వేయ డం ఎంత వరకు సరైందని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వంద సంవ త్సరాల చరిత్ర కలిగిన పురాతన భవనమని, తమ తల్లి దండ్రులైన లక్ష్మీదేవి, కిషన్ సోనీల నుంచి తమకు వారస త్వంగా లభించిందని వారు తెలిపారు. ఈ భవనం (ఇల్లు) పూర్తిగా శిథిలావస్థకు వచ్చి పెచ్చులుగా ఊడిపోతుందని ఏ క్షణంలోనైన కూలిపోయే అవకాశం ఉందని వారు ఆందో ళన వ్యక్తం చేశారు. వర్షాకాలం మొదలైనందున అధికారు లు వచ్చి సరిగ్గా పరీక్షలు చేసి తగిన చర్యలు తీసుకోవాలని ప్రేమ్ ప్రకాష్ సోనీ, కన్నయ్య లాల్ సోనీ అధికారులను కోరారు.

ఓటరుగా పేరు నమోదు తప్పనిసరి

- జీహెచ్ఎంసీ అసిస్టెంట్ మునిసిపల్ కమిషనర్ ఎంఎస్ శైలజ



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని జీహెచ్ఎంసీ గోషామహల్ సర్కిల్-14 అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్(ఏఎంసీ) ఎంఎస్ శైలజ అన్నారు. మంగళవారం అబిడ్స్ లోని జీహెచ్ఎంసి కార్యాలయంలో ఏఎంసీ చాంబర్‌లో ఆమె మాట్లాడుతూ.. గోషామహల్ సర్కిల్-14 పరిధిలో 235 పోలింగ్ బూతులు కేంద్రాలు ఉన్నాయని, ప్రజలు ఫామ్ -7 తో కొత్త ఓటరుగా పేరు నమోదు చేసుకోవచ్చన్నారు. ఫామ్-8 తో చిరునామా. పోలింగ్ స్టేషన్ బదిలీ, గుర్తింపు కార్డులో మార్పులు చేసుకోవచ్చని ఓటర్లకు సూచించారు. ప్రభుత్వ ప్రయివేటు కళాశాలలో విద్యార్థులకు ఓటర్లుగా పేరు నమోదు చేసుకోవాలని దానిపై అవగాహన కల్పిస్తామన్నారు.

బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- కాటం నరసింహ యాదవ్



నవతెలంగాణ-అంబర్‌పేట

జనాభాకు అనుగుణంగా బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిం చాలని బీసీ కులసంఘాల ఐక్యవేదిక కాటం నరసింహ యాదవ్ అన్నారు. మంగళవారం ఖైరతాబాద్‌లో బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు కా టం నరసింహ యాదవ్ నివాసం ఏర్పాటు చేసిన సమా వేశంలో బీసీల సామజిక రాజకీయ చైతన్యం తద్వారా రాజ్యాధికారం సాధించడానికి బీసీలంతా ఒకటి కావాలని, రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీల జనా భాకు అనుగుణంగా టిక్కెట్లు కేటాయించాలనే అంశంతో ప్రెస్ మీట్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కాటం నరసింహ యాదవ్ మాట్లాడుతూ 52 శాతం జనాభాకు తగట్టుగా రాజ్యాంగపరమైన రిజర్వేషన్స్ కల్పించక పోగా 27శాతం కూడా వర్తింపజేసే పరిస్థితులు లేకపోవడం శోచనీయం. ఏ వర్గాలకు లేని క్రీమి లేయర్‌ను బీసీ వర్గానికి ఆపాదించడం బీసీల న్యాయ పరమైన వాటాకు గండికొట్టడమేనని అన్నారు. బీసీ ఉప ప్రణాళిక, ప్రత్యేక బీసీ బడ్జెట్, బీసీ గణన పై ప్రభుత్వాలు వెంటనే స్పందించాన్నారు.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్లు చిగుమళ్ల బాల ప్రకాష్, పి.యెస్. చారీ, కాటం శ్రీకాంత్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుండ్ల ఆంజనేయులు గౌడ్, సిలివేరు శంకర్ ప్రజాపతి, రాష్ట్ర కోశాధికారి శెట్టి ప్రదీప్ యాదవ్, సభ్యులు టి.శ్రీరాములు, మామిడాల కవిత, టీ. ఆదినారాయణ యాదవ్, సుధాకర్ చారీ, దొడ్డి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మరో పతకం సాధించిన స్విమ్మర్ 'గంధం క్వీని'



నవతెలంగాణ-అంబర్ పేట:

అంతర్జాతీయ అండర్ వాటర్ ఫిన్స్ స్విమ్మింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో తెలంగాణ స్విమ్మర్ 'గంధం క్వీని విక్టోరియా' మరో పతకం సాధించింది. ఈజిప్ట్ రాజధాని కైరోలో ఈనెల 24 నుంచి 27వ తేదీ వరకు జరిగినచాంపియన్ షిప్ పోటీల్లో ప్ర పంచ వ్యాప్తంగా 38 దేశాల నుంచి పాల్గొనగా, భారతదేశం తరపున స్విమ్మర్ గంధం క్వీని 200 మీటర్ల మహిళల విభాగంలో పాల్గొని 2వ స్థానంలో నిలిచి మరో రజత పతకం సొంతం చేసుకుని రికార్డు కెక్కింది. 25న 400మీటర్ల మహిళల విభాగంలో స్విమింగ్ పోటీలో గంధం క్వీని పాల్గొని రజత పతకం సాధించిన విషయం తెలిసిందే. హైదరాబాద్ బర్కత్ పుర ప్రాం తానికి చెందిన స్విమ్మర్ గంధం క్వీని భారతదేశం తరపున అంతర్జాతీయ స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని రజత పతకాలు సాధించడం పట్ల రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో పాటు పలువురు ప్రముఖులు క్వీని కి అభినందనలు తెలియజేశారు.

ఫీజు బకాయిలు విడుదల చేయాలి

- రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-అంబర్ పేట్

పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల ఫీజు బకాయిలు రూ.5 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, లేకపోతే జూలై 1న రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల తరగతుల బహిష్కరణ, జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముట్టడి చేపడతామని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. మంగళవారం కాచిగూడలోని అభినందన్ గ్రాండ్ హెూటల్ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 14 లక్షల మంది విద్యార్థులు గత రెండేండ్లుగా ఫీజు బకాయిల కోసం ఎదురుచూస్తున్నారని వాటిని విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని ఆయన ఆరోపించారు.పీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 1న రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు తరగతులు బహిష్కరణ, జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.డిగ్రీ, పీజీ, ఎంసీఏ, ఎంబీఏ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే విద్యార్థులు తరగతులను బహిష్కరించి శాంతియుతంగా ర్యాలీలు, నిరసన తెలపాలని ఆయన పిలుపునిచ్చారు. హైకోర్టు, సుప్రీంకోర్టు జాతీయ బీసీ కమిషన్ లో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.బీసీ సంక్షేమ శాఖలో అధికారులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నియమించాలని, బీసీలు కాని వారిని నియమిస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు సమానంగా బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ పూర్తి స్థాయిలో ఇవ్వాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో బీసీ సంఘాల నేతలు నీలా వెంకటేష్, జిల్లపల్లి అంజి, జి.కృష్ణ యాదవ్, కె.నర్సింహ్మా, పగిళ్ళ సతీష్, కెఎస్.కుమార్, నందగోపాల్, వేముల రామకృష్ణ, శ్రీదేవి పాల్గొన్నారు.

మానవి

www.navatelangana.com
బుధవారం
28 జూన్ 2023






తులసీ చందు... ప్రశ్నించడమే ఆమె చేస్తున్న నేరం... నిజాన్ని నిర్భయంగా చెప్పడమే ఆమె చేస్తున్న ఘోరం... ప్రజా సమస్యలపై స్పందించమంటూ పాలకులను కోరడమే ఆమె చేస్తున్న పాపం.. అందుకే దేశద్రోహి అయ్యింది. హిందూ వ్యతిరేకి అయ్యింది. మతతత్వ శక్తుల నుండి వేధింపులు ఎదుర్కొంటున్నది. వారు చంపుతామంటూ బెదిరిస్తున్నా 'జర్నలిజం ఎప్పుడూ మౌనంగా వుండదు' అంటూ ధైర్యంగా నిలబడ్డది. 'నిజాన్ని నిర్భయంగా చెప్పడమే తప్పైతే ఆ తప్పు మళ్ళీ చేద్దాం' అంటూ జర్నలిజానికి అసలైన నిర్వచనంగా నిలిచిన ఆమెకు అండగా నిలబడదాం రండీ...

నిజాలు చెప్పే గొంతుపై నిర్బంధాలా..?

ఒక్క తులసి మాత్రమే కాదు ఇక్కడ ప్రశ్నించే గొంతులన్నీ దేశద్రోహులే. గత తొమ్మిదేండ్ల నుండి దేశంలో ఇలా ఎన్నో గొంతులు అణిచి వేయబడుతూనే వున్నాయి. మతోన్మాద బీజేపీ పార్టీ అధికారికంగా జీతాలు ఇచ్చి ఓ ముఠాను ఈ ట్రోలింగ్ కోసం ఏర్పాటు చేసుకుంది. వాస్తవాలను బయట పెట్టిందని కర్నాటక రాష్ట్రానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ గౌరీ లంకేష్‌ను ఏకంగా హత్య చేసి తమ అక్కసును వెళ్ళగక్కారు. మరీ ముఖ్యంగా మహిళలపై ఈ ముఠా వేధింపులు రోజురోజుకు ఎక్కువవుతున్నాయి. సోషల్ మీడియా వేదికగా అసభ్య పదజాలంతో దూషిస్తున్నారు. మహిళల ఫొటోలను మార్ఫింగ్ చేసి జుగుప్సాకరంగా ప్రవర్తిస్తున్నారు. మహిళలు బయటకు వచ్చి ప్రజా సమస్యలపై గొంతు విప్పడాన్ని మదమెక్కిన పురుషహంకారం, పిచ్చెక్కిన మత ఉన్మాదం సహించలేకపోతుంది. జాతీయ మీడియా ప్రతినిధులతో పాటు ఎంతో మంది సామాజిక కార్యకర్తలు ఈ ముఠా దాడులకు గురవుతూనే ఉన్నారు. ఇందులో మన రాష్ట్ర మహిళలు కూడా ఎంతో మంది ఉన్నారు.

టార్గెట్ చేసి మరీ...

కొంత కాలం కిందట సామాజిక సమస్యలపై పని చేస్తున్న ముస్లిం మహిళలను సోషల్ మీడియా సాక్షిగా అత్యంత దారుణంగా వేధించారు. సుల్లీ భాయ్, బుల్లీ భాయ్ పేరిట వారి ఫొటోలు పెట్టి అసభ్యమైన కామెంట్లు పెట్టారు. అందులో హైదరాబాద్ పాతబస్తీకి చెందిన కార్యకర్త ఖలీదా పర్వీన్ కూడా ఉన్నారు. అలాగే ప్రముఖ సామాజిక, మహిళా ఉద్యమ కార్యకర్తలు దేవి, సజయ, సంధ్య ఇలా ఎంతో మంది ఈ ట్రోల్ ముఠా దాడులను నిరంతరం ఎదుర్కొంటూనే ఉన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న ప్రధానిని మన దేశంలో మైనార్టీలపై చూపుతున్న వివక్ష గురించి ప్రశ్నించినందుకు వాల్ స్ట్రీట్ జర్నల్ జర్నలిస్ట్ సబ్రీనా సిద్ధికీని సైతం పాకిస్తానీ అంటూ వేధిస్తున్నారు.



అసభ్య పదజాలంతో...

ఇప్పుడు తులసీ వంతు.... ఇప్పుడే కాదు గత ఏడాది నుండి ఈమెపై ఇలాంటి దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఆమె తన ఛానల్ ప్రారంభించిన కొత్తలో జీహెచ్ఎంసీ ఎన్నికల సందర్భంగా 'మతం వస్తుంది మిత్రమా మేలుకో' అంటూ ఓ వీడియోను పోస్ట్ చేసింది. ఇక అప్పటి నుండి ఆమెపై ట్రోలింగ్ ముఠా దాడి మొదలయింది. మానసికంగా వేధించారు. దాంతో వెనక్కు తగ్గుతుందని భ్రమించారు.

కానీ తులసి వాటిని ఎదుర్కొంటూ ఓ జర్నలిస్టుగా గొంతులేని వారికి గొంతుగా నిలబడింది. దాంతో ఉన్మాదులు మరింతగా రెచ్చిపోయారు. "దానికి సన్మానం చేయాలి. సన్మానం అంటే పూలదండలతో కాదు, దాని మర్మావయంలో నాలుగు గునపాలు గుచ్చాలి"... ఇలా బయటకు చెప్పుకోలేని అత్యంత ఘోరమైన పదజాలంతో దూషిస్తున్నారు.

ఉత్తమ ఛానల్‌గా గుర్తింపు

తులసికి తెలుగు మీడియాలో 15 ఏండ్ల అనుభవం ఉంది. ఐదు సార్లు లాడ్లీ మీడియా అవార్డు అందుకుంది. యునిసెఫ్ వంటి అనేక ప్రతిష్టాత్మక అవార్డులను సైతం ఆమెకు దక్కాయి. ప్రస్తుతం తన యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రజాసమస్యలను ప్రపంచానికి చాటిచెబుతున్నది. ఆ యూట్యూబ్ వీడియోలకు అరుణ్ సాగర్ యంగ్ జర్నలిస్ట్ అవార్డు, పుట్ల హేమలత అవార్డును కూడా అందుకున్నది. అకాడెమీ వారి గ్రాఫీ సెలెక్ట్ ప్రోగ్రామ్ ద్వారా ఆమె యూట్యూబ్ ఛానెల్ దేశంలో రాబోయే 50 ఉత్తమ ఛానెల్‌లలో ఒకటిగా ఎంపిక చేయబడింది.

ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం

తన యూట్యూబ్ ఛానెల్ ద్వారా మతోన్మాదంపై ప్రశ్నలు లేవనెత్తడంతో మతోన్మాదులు కొందరు గత ఏడాది కూడా ఇలాగే ట్రోల్ చేయడంతో 2022, జనవరి 6న సైబర్ క్రైమ్స్ డిపార్ట్‌మెంట్‌లో తులసి ఫిర్యాదు చేసింది. తన ఫొటోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారని కూడా చెప్పింది. దీనికి స్పందించిన కేటీఆర్ "సోషల్ మీడియా సంఘ వ్యతిరేక ప్రవర్తనకు అడ్డాగా మారడం అవమానకరం, అది కూడా గౌరవనీయులైన జర్నలిస్టులకు వ్యతిరేకంగా... ఈ దుర్మార్గులపై కఠిన చర్యలు తీసుకోవాలని" అంటూ ట్వీట్ కూడా చేశారు. కానీ ఫలితం శూన్యం. మళ్ళీ వాళ్ళు తమ దాడిని మొదలుపెట్టారు. ఇప్పుడైతే ఏకంగా చంపేస్తామంటూ బెదిరిస్తున్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

ప్రశ్నించే గొంతులను కాపాడుకోవల్సిన బాధ్యత మనందరిపై వుంది. మంచిని సమాధి చేసి చెడుకు ప్రాణం పోయాలని చూస్తున్న వారిని తరిమికొట్టాలి. తులసిని కాపాడుకోవడం అంటే ఓ వ్యక్తిని కాపాడుకోవడం కాదు. దేశ ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం. మీడియా స్వేచ్ఛను కాపాడుకోవడం అని అందరూ గుర్తెరిగి ఈ సామూహిక ఉద్యమంలో భాగస్వాములు కావాలి. అభ్యుదయవాదులు, ప్రజాస్వామిక వాదులు తులసికి అండగా నిలబడాలి. మతతత్వ శక్తుల చర్యలకు వ్యతిరేకంగా ఐక్యంగా నిలబడి ఉద్యమించాలి.

- సలీమ

సామూహికంగా ఎదుర్కొందాం



ట్రోలింగ్ కొత్త కాదు. ఎవరి స్థాయిలో వాళ్ళు ఎదుర్కొంటూనే వున్నాము. అత్యంత ఘోరమైన పదాలు వాడుతున్నారు. లం... ముం... అనే పదాలను వాడి నీచంగా ట్రోల్ చేస్తున్నారు. నాపైనా ఇలాంటి దాడులు జరుగుతూనే వున్నాయి. గతంలో ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేదు. కేసు పెట్టిన తర్వాత చర్యలు తీసుకోకపోతే వాళ్ళు మరింత రెచ్చిపోతారు. అందుకే ముందు తులసి కూడా కేసు పెట్టడానికి వెనకడుగు వేసింది. అందుకే వీటిని నియంత్రించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలి. బీజేపీ ప్రభుత్వం ట్రోలింగ్ చేసేందుకు ఓ ప్రత్యేక ముఠాను ఏర్పాటు చేసుకుందన్న విషయం అందరికీ తెలిసిందే. కాబట్టి మనం కూడా దీన్ని ఓ సమూహంగా ఎదుర్కొందాం.

- సి.వనజ, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్

ఓ వ్యవస్థనే ఏర్పాటు చేసుకున్నారు



ప్రస్తుతం ట్రోలింగ్ చేయడానికి ఓ పెద్ద వ్యవస్థను వాళ్ళు ఏర్పాటు చేసుకున్నారు. దీని కోసం యువతనే ఎక్కువగా ఉపయోగించుకుంటున్నారు. వాళ్ళను గ్రూపులుగా విభజించి కొందరితో పాజిటివ్ పోస్టులు, కొందరితే నెగిటివ్ పోస్టులు, మరికొందరిని వ్యక్తులను దూషించే పోస్టులు పెట్టడానికి నియమించుకున్నారు. ఇక్కడ దుర్మార్గమైన విషయం ఏమిటంటే ఇవన్నీ ప్రభుత్వ ధనంతో జరుగుతున్నాయి. చెబుతున్న వాస్తవాల గురించి ఏమీ మాట్లాడలేక వ్యక్తులపై దాడులు చేస్తున్నారు. ఇటువంటి వ్యవస్థను ఎదుర్కోవాలంటే మనం మరింత ఐక్యంగా ఉండాలి.

- ప్రొ॥పద్మజాషా

చూస్తూ ఊరుకోలేను



అడిగితే దేశ ద్రోహి, ధర్మ ద్రోహి, హిందూ వ్యతిరేకిని అయ్యాను. వారి మాటలతో నన్ను మెజార్టీ ప్రజలకు దూరం చేయాలని చూస్తున్నారు. దేశంలో ఈ రోజు అందరికంటే దయనీయ పరిస్థితి సగటు సామాన్య హిందువులది. గతంలో ప్రభుత్వాలపై కోపమొస్తే గట్టిగా రోడ్లపైకి వచ్చి నిలదీసే వాళ్లు. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. మతోన్మాద పార్టీలను ప్రశ్నిస్తే మీకు చాలా కష్టం కలుగుతోంది. కోట్లాది మంది యువత కండ్ల ముందు మతం మత్తులోకి జారుకుంటూ ఉంటే నేను చూస్తూ ఉండలేకనే నా పరిధిలో నేను చెప్పాల్సినవి చెప్తున్నాను. మత విద్వేషాలు ఏ దేశయువతకైనా అత్యంత ప్రమాదకరం అని నేను చెప్తున్నందుకు నన్ను ద్వేషిస్తున్నారు, బూతులు తిడుతున్నారు. నా ఫొటోలు మార్ఫింగ్ చేస్తున్నారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. కానివ్వండి. ఏదో ఒక రోజు రాలిపోతాను, బలైపోతాను. నా బిడ్డలకు, భర్తకూ అన్యాయం చేసినదాన్నవుతాను. నేను తప్ప ఈ లోకంలో ఎవరూ లేని నా తల్లికి అన్యాయం చేసినదాన్నవుతాను. కానివ్వండి. అలా అయ్యేలోపు కనీసం నా ఆవేదనను, ఏకాకిగొంతును రికార్డు చెయ్యనివ్వండి.

- తులసీ చందు

ఎన్నికలకు సిద్ధంకండి

(మొదటిపేజీ తరువాయి)

కోసం అన్ని స్థాయిల్లోని నేతలూ కలిసికట్టుగా, ఐక్యంగా పని చేయాల్సిందేనని సూచించారు. కర్నాటక ఎన్నికల వ్యూహంలో అనుసరించిన విధానాన్ని సమావేశంలో ఆయన వివరించారు.

రాబోయే రోజుల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ : రేవంత్ రెడ్డి

ముఖ్యమంత్రి కేసీఆర్ అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యాచరణపై పార్టీ అధిష్టానంతో చర్చించినట్టు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాచరణను ప్రారంభించినట్టు ఆయన ప్రకటించారు. 'రాబోయే 120 రోజుల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించాం. ఎన్నికల కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించాం. మ్యానిఫెస్టో రూపకల్పన త్వరగా పూర్తి చేయాలనీ, అభ్యర్థుల ఎంపికలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలనే దానిపై చర్చ జరిగింది' అన్నారు. పార్టీ సీనియర్ నేతలు, రాష్ట్ర నాయకులకు కొన్ని సూచనలు చేశారని చెప్పారు. కర్నాటకలో అవలంభించిన వ్యూహాల్లో కొన్నింటిని ఇక్కడా అమలు చేస్తామన్నారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి విజయం సాధించాలని అధిష్టానం సూచించినట్టు చెప్పారు. ఏవైనా చిన్న చిన్న పొరపాట్లు ఉంటే.. వీలైనంత త్వరగా సరిచేసుకుంటామన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే : మాణిక్ రావు ఠాక్రే

కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్ రావు ఠాక్రే మాట్లాడుతూ తెలంగాణలో నేతలందరూ కలిసికట్టుగా పని చేస్తారని తెలిపారు. 100శాతం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలకు సిద్ధం కావాలని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారన్నారు. రాష్ట్రంలో చేపట్టే కార్యక్రమాలపై చర్చించినట్టు తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు కోపంగా ఉన్నారన్నారు. తెలంగాణ ఏర్పడి పదేండ్లయినా ప్రజల జీవితాల్లో మార్పు రాలేదన్నారు. తెలంగాణ ప్రజలను కేసీఆర్ కుటుంబం లూటీ చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్‌తోనే తెలంగాణ వికాస్ ఉంటుందని చెప్పారు. బీఆర్ఎస్ అన్ని రాష్ట్రాల్లో బీజేపీతో జత కడుతుందని తెలిపారు. మహారాష్ట్రలోనూ, కాంగ్రెస్ గట్టిగా ఉన్న చోట బీజేపీకి లబ్దిచేకూరేలా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని మాణిక్‌రావు ఠాక్రే విమర్శలు గుప్పించారు.

బీఆర్ఎస్‌తో ఎలాంటి పొత్తులు ఉండబోవని రాహుల్ స్పష్టం : మధుయాష్కీ

బీఆర్ఎస్‌తో ఎలాంటి పొత్తులు ఉండబోవని రాహుల్ స్పష్టం చేశారని మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ తెలిపారు. జాతీయస్థాయిలోనూ ప్రతిపక్షపార్టీలతో బీఆర్ఎస్‌ను భాగస్వామ్యం చెయ్యబోమని అధిష్టానం స్పష్టం చేసిందన్నారు. 'కుటుంబ పాలన కావాలంటే కేసీఆర్‌కు ఓటు వేయండి. ప్రజల పాలన కావాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయండి" అనే నినాదంతో ఎన్నికలకు వెళుతున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో నేతలు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జానా రెడ్డి, జగ్గారెడ్డి, షబ్బీర్ అలీ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఉపా రద్దుకు ఐక్య పోరు...

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నించే వారు, ఇంకోవైపు ఉగ్రవాదులపై ఒకే రకమైన చట్టాన్ని ప్రయోగించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఉపా చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయబోమంటూ రాజకీయ పార్టీలు ప్రకటించాలన్నారు. స్వతంత్ర జర్నలిస్టు తులసిచందుకు రక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో 'ఉపా చట్టాన్ని రద్దు చేయాలి'అని కోరుతూ రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సమన్వయకర్తగా వ్యవహరించారు.

పౌరహక్కుల వేదికను ఏర్పాటు చేయాలి : చెరుపల్లి

ఉపా చట్టానికి కాంగ్రెస్ ప్రభుత్వం పునాది వేస్తే బీజేపీ సర్కారు దాన్ని మరింత దూకుడుగా అమలు చేస్తున్నదని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు చెప్పారు. మోడీ ప్రభుత్వం మొదటి ఐదేండ్లలో రాజ్యాంగ వ్యవస్థల్లో ఆర్ఎస్ఎస్ వారిని నియమించిందని అన్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చాక రాజద్రోహం, దేశద్రోహం చట్టాలను ప్రశ్నించే వారిపైనా, మేధావులపైనా, రచయితలపైనా నమోదు చేస్తున్నదని విమర్శించారు. ప్రజల తరఫున మాట్లాడే వారిపై కేసులు పెడుతున్నారని చెప్పారు. ప్రశ్నించే గొంతులను నొక్కేందుకే ఈ చట్టాలను వినియోగిస్తున్నారని విమర్శించారు. సుప్రీం కోర్టు చెప్పినా కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు. 1978లో నాటి సీఎం జలగం వెంగళరావు ప్రజలపై దుర్మార్గంగా వ్యవహరిస్తే పుచ్చలపల్లి సుందరయ్య పౌరహక్కుల వేదిక పెట్టారని గుర్తు చేశారు. ప్రజలను చైతన్యపరిచేందుకు అలాంటి పౌరహక్కుల వేదిక ఇప్పుడు ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. అప్పుడే పాలక పార్టీల మెడలు వంచడం సాధ్యమవుతుందని చెప్పారు. పాలకులకు వర్గ స్వభావం ఉంటుందని, ఎన్నికల్లో పొత్తులున్నా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడితే వారిపై కేసులు, పీడీ యాక్టులు నమోదవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రశ్న అంటే పాలకులకు భయం : కూనంనేని

ఇస్లామిక్ ఉగ్రవాదులు, అంతర్జాతీయ ఉగ్రవాదులు, దేశంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించే ఉద్యమకారులు, కవులు, కళాకారులు, పాత్రికేయులపై ఒకే రకమైన ఉపా, దేశ ద్రోహం లాంటి చట్టాలను ఎలా ప్రయోగిస్తారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. తాము దుర్వినియోగం కావడం పట్ల ఆ చట్టాలు, న్యాయం, ధర్మం సిగ్గుపడుతున్నాయంటూ ప్రభుత్వాల తీరును ఎండగట్టారు. దొంగలు, దోపిడీదారులు, లైంగికదాడులకు పాల్పడే వారు పాలకులుగా, నాయకులుగా చలామణీ అవుతున్నారని విమర్శించారు. అన్యాయాన్ని ప్రశ్నించే మేధావులు, విద్యావంతులు, దేశభక్తులు మాత్రం బెయిల్ రాకుండా జైళ్లలో మగ్గుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో చీకటి నిర్బంధాలు, అణచివేతలు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రశ్న అంటే పాలకులకు భయమని అన్నారు. మనిషిని బంధించొచ్చు కానీ వారిలోని భావాన్ని, సూర్య కిరణాలను, గాలిని బంధిస్తారా? అని నిలదీశారు. రాజ్యాంగాన్ని పరిరక్షించి, అమలు చేయాల్సిన పాలకులే అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అణచివేత నుంచే తిరుగుబాటు మొదలవుతుందని హెచ్చరించారు. అధికార పార్టీతో ఎన్నికల అవగాహన ఉన్నప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారానికి, పాలనలోని తప్పులను ఎత్తిచూపి, వాటిని సరిదిద్దాలని చెప్పే ధైర్యం కమ్యూనిస్టులకు మాత్రమే ఉందన్నారు.

అధికారంలోకి వచ్చే పార్టీలు 'ఉపా' అమలు చేయొద్దు : హరగోపాల్

అధికారంలోకి వచ్చే పార్టీలు ఉపా చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయబోమంటూ రాజకీయ పార్టీలు స్పష్టంగా ప్రకటించాలని ప్రొఫెసర్ హరగోపాల్ డిమాండ్ చేశారు. ఉపా రద్దు అధికారంలో కేంద్రానికి ఉన్నందున ఒత్తిడి పెంచేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. దుర్మార్గమైన 'ఉపా' చట్టాన్ని క్షేత్రస్థాయిలోని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, తద్వారా రాజకీయ పార్టీలను వారు నిలదీసే అవకాశముంటుందని అభిప్రాయపడ్డారు. ఉద్యమం నుంచి వచ్చిన రాజకీయ పార్టీ ప్రజల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తుందని తాము భావించామని చెప్పారు. కానీ అందుకు విరుద్ధంగా బీఆర్ఎస్ పాలన కొనసాగుతున్నదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిపై ఉపా కేసులు పెట్టడం అన్యాయమని అన్నారు.

రాజకీయ ఎజెండాగా మారాలి : కె శ్రీనివాస్

ఒకవైపు సమరశీల పోరాటాలు, నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేస్తున్న వారిపై 'ఉపా' చట్టాలను ప్రయోగిస్తుంటే మరోవైపు రాజకీయ ప్రత్యర్థులపైన ఈడీ, సీబీఐ వంటి దాడులు జరుగుతున్నాయని ఆంధ్రజ్యోతి సంపాదకులు కె శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్న జర్నలిస్టు తులసిచందువంటి వారిపై సామాజిక మాధ్యమాలైన ట్రోలింగ్ ద్వారా దాడులు చేస్తున్నారని చెప్పారు. ఈ నల్లచట్టాలు ప్రభుత్వ దుందుడుకు తనానికి ప్రతీక అని విమర్శించారు. వామపక్ష పార్టీలు 2024 ఎన్నికల్లో ప్రత్యామ్నాయ ఎజెండాను మ్యానిఫెస్టోలో ప్రకటించాలని సూచించారు. 'ఉపా' రద్దు అంశం రాజకీయ ఎజెండాగా మారాలని అభిప్రాయపడ్డారు.

సీఎంను కలిసి వినతిపత్రమివ్వాలి : నాయకులు

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు వెంకన్న, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు, ఆరెస్పీ రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజేష్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నాయకులు విమలక్క, పీవోడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి సంధ్య, పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ ఉపా చట్టాన్ని ఉపసంహరించేదాకా జాతీయ స్థాయిలో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సీఎం, సీఎస్, హోంమంత్రి, డీజీపీని కలిసి వినతిపత్రాలను సమర్పించాలని, అవసరమైతే హెచ్ఆర్సీని కలవాలని చెప్పారు. రాష్ట్ర సదస్సుతోపాటు జిల్లాస్థాయిలోనూ సదస్సులు నిర్వహించాలని కోరారు. వచ్చేనెల 15న సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద కళాకారులతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, కళలు, గళాల గర్జన సభ నిర్వహిస్తామని వివరించారు. నిర్బంధ వ్యతిరేక వేదిక ఆధ్వర్యంలో వచ్చేనెల ఒకటిన సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామని, 30న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహిరంగ సభను జరుపుతామని అన్నారు. జర్నలిస్టు తులసిచందుపై ట్రోలింగ్ రావడం ఈ సమావేశం ఖండిస్తూ ఆమెకు సంఘీభావం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, ఎన్ బాలమల్లేష్, ఈటి నరసింహ, వీఎస్ బోస్, హైదరాబాద్, మేడ్చల్, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల కార్యదర్శులు ఛాయాదేవి, సాయిలుగౌడ్, సత్యం, వెంకటేశ్వర్లు, పాలమూరు అధ్యయన వేదిక నాయకులు రాఘవాచారి, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

టమాటా @100



న్యూఢిల్లీ : దేశంలో టమాటా ధరలు వేగంగా పెరుగుతున్నాయి. కిలో టమాటా ధర త్వరలో రూ.100 మార్కు దాటే అవకాశం ఉందని తెలుస్తోంది. నైరుతి రాక ఆలస్యం, పలుచోట్ల వర్షాలు తక్కువగా పడుతుండటంతో క్రమంగా టమాటాలు, పప్పు దినుసుల ధరలు పెరుగుతున్నాయి. గతేడాదితో పోలిస్తే ఈమారు టమాట సాగు తక్కువగా ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. గతేడాది చిక్కుడుకు మంచి ధర పలకడంతో అనేకమంది రైతులు ఈ పంటసాగువైపు మళ్లారు. దీనికి తోడు వర్షపాతం తక్కువగా ఉండటంతో అనేక ప్రాంతాల్లో పంటలు ఎండిపోయాయి. ఉల్లి, బంగాళదుంప మినహా ఇతర కూరగాయల ధరలు పెరిగాయని మార్కెట్ వర్గాలు తెలిపాయి. మధ్యప్రదేశ్‌లో ఇప్పటికే కూరగాయల ధరలు సామాన్యులను ఇబ్బందులు పాలు చేస్తున్నాయి. భోపాల్‌లో గతవారంతో పోలిస్తే కిలో టమాటా 10 రూపాయల మేర పెరిగి రూ.100కు చేరుకుంది.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన లింబాద్రి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఐటీ, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కె తారక రామారావును తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (టీఎస్‌సీహెచ్ఈ) చైర్మెన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి మంగళవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. లింబాద్రిని రెగ్యులర్ చైర్మెన్‌గా రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నియమించిన విషయం తెలిసిందే. ఆయనకు మంత్రి కేటీఆర్ శుభాకాంక్షలు ప్రకటించారు. రాష్ట్రంలో ఉన్నత విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. తప్పకుండా కృషి చేస్తామని మంత్రికి లింబాద్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్‌గా నియమితులైన ఎస్‌కే మహమూద్ కూడా పాల్గొన్నారు.

పోరాట జెండాతోనే పేదలకు జాగాలు

(మొదటిపేజీ తరువాయి)



ఇచ్చాం. పేదలు వేసుకున్న గుడిసెల దగ్గరే రాత్రిపూట మేమూ బస చేశాం. వారు పెట్టింది తిన్నాం.. అక్కడే పండుకున్నాం. గుడిసె కేంద్రాలలో ఉంటున్న పేదలకు ఆస్తులు లేవు. అందుకే సొంత ఇంటి జాగాను ప్రభుత్వం ఇచ్చి.. అక్కడే రెండు పడకల గదుల నిర్మాణం చేపట్టాలని కోరుతున్నాం.

తెలంగాణలో సొంత ఇంటి జాగా కోసం ఉద్యమాలు చేయాల్సి వస్తుందని మీరు ఊహించారా ?

తెలంగాణ రాష్ట్రం వస్తే నీళ్లు, నిధులు, నియామకాలు వస్తాయని అనుకున్నాం. మౌలిక వసతులు ఏర్పడి ఆర్థికంగా పేదలు బలోపేతం అవుతారని ఊహించాం. కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు కనిపించడం లేదు. 125 గజాల జాగా కోసం ఉద్యమాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇంకా 100 సంవత్సరాల వరకు చెక్కుచెదరకుండా ఉండే సెక్రటేరియట్‌ను కూల్చారు. దాని స్థానంలో వందల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసి నూతన సచివాలయం నిర్మించారు. పేదల సొంతింటి నిర్మాణం మరిచారు. దేశ ప్రధాని మోడీ సొంత ఇంటి నిర్మాణం కోసమే రూ.467 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇదంతా చూస్తుంటే పేదల సంక్షేమంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి చిత్తశుద్ధి ఉందో స్పష్టమవుతోంది.

ప్రభుత్వ నిర్బంధాన్ని ఎలా ఎదుర్కొంటారు ?

ప్రపంచంలో ఏ చరిత్ర తిరిగేసినా ఉద్యమాలు లేకుండా విజయాలు సాధించలేదు. పోలీసులు తుపాకులతో వచ్చినా ప్రజలను ఏమీ చేయలేరు. హక్కులు అడిగితే ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతోంది.

(మొదటిపేజీ తరువాయి)



ప్రజల కోసం, మహిళల కోసం పనిచేయడం లేదు. ఎన్నికల కోసం వచ్చే వారిని నిలదీయాలి. పేదలకు రాష్ట్రం 5లక్షలు, కేంద్రం రూ.10 లక్షలిచ్చి సొంత ఇంటి నిర్మాణం జరిగేలా చూడాలి. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడంతోపాటు మహిళలను చైతన్యం చేసే దిశగా పోరాడుతున్నాం.

మహిళా సమస్యల పట్ల మీరు ఎలా ఉద్యమిస్తారు ?

రాష్ట్రంలో మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అకారణంగా దాడులకు గురవుతున్నారు. ముఖ్యంగా వివక్ష ఎక్కువగా ఉంది. అందుకే స్త్రీలు అక్షరాస్యత పెంపొందింపజేసుకొని వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేయాల్సిన అవసరముంది. మహిళా చైతన్యం ద్వారానే మహిళా సమస్యలు పరిష్కారమౌతాయి.

కాలేజీ స్థలం మార్కెట్‌కివ్వొద్దు : హైకోర్టు

నవతెలంగాణ-హైదరాబాద్

దేవరకొండలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీకి చెందిన సర్వే నెంబర్ 751/2, 757/2 చెందిన 1.34 ఎకరాల స్థలాన్ని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు ఇవ్వాలంటూ నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను నిలిపివేయాలని హైకోర్టు ఆదేశించింది. దేవరకొండ మున్సిపాల్టీకి అప్పగించాలని కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్‌పై ఆదే ప్రాంతానికి చెందిన రవికుమార్ హైకోర్టులో సవాల్ చేసిన పిల్‌ను చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ బెంచ్ మంగళవారం విచారించింది. ప్రొసీడింగ్స్ అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూ ముఖ్యకార్యదర్శి, ఇంటర్ విద్యా కమిషనర్, కలెక్టర్, దేవరకొండ మున్సిపల్ కమిషనర్, ఆర్డీవో, తహసీల్దార్, కాలేజీ ప్రిన్సిపాల్స్ కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది.

ఆక్వా మెరైన్ కేసులో నోటీసులు

నవతెలంగాణ-హైదరాబాద్

కొత్వాల్‌గూడలోని ఆక్వా మెరైన్ పార్క్‌ను ఏర్పాటును సవాల్ చేస్తూ దాఖలైన కేసులో హైకోర్టు ప్రతివాదులైన మున్సిపల్, పశు సంవర్ధక, మత్స్యశాఖల ముఖ్య కార్యదర్శులు, హెచ్ఎండీఏ కమిషనర్లకు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. విచారణను ఆగస్టు నాలుగో తేదీకి వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారాంజీలతో కూడిన డివిజన్ బెంచ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. పర్యావరణ అధ్యయనం చేయకుండా అక్వా మెరైన్ పార్క్ ఏర్పాటు వల్ల తీవ్ర సమస్యలు తలెత్తుతాయంటూ సినిమా యాక్టర్లు శ్రీదివ్య, రేణుదేశాయ్ ఇతరులు పిల్ దాఖలు చేశారు. వారి తరఫు న్యాయవాది వాదిస్తూ, పర్యావరణ అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తే జలసంపదకు వాటిలోని చరాలకు, వన్యప్రాణులకు తీవ్ర ముప్పు ఏర్పడుతుందని చెప్పారు. పర్యాటకులను ఆకట్టుకునేందుకు ఏర్పాటు చేస్తే తప్పేముందని పిటిషనర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. విచారణను ఆగస్టు మొదటి వారానికి వాయిదా వేసింది.



భారత్ గ్రూప్ దశ మ్యాచులు		
తేది	ప్రత్యర్థి	వేదిక
అక్టోబర్ 8	ఆస్ట్రేలియా	చెన్నై
అక్టోబర్11	అఫ్గనిస్థాన్	ఢిల్లీ
అక్టోబర్ 15	పాకిస్థాన్	అహ్మదాబాద్
అక్టోబర్ 19	బంగ్లాదేశ్	పుణె
అక్టోబర్ 22	న్యూజిలాండ్	ధర్మశాల
అక్టోబర్ 29	ఇంగ్లాండ్	లక్నో
నవంబర్ 2	క్వాలిఫయర్ 2	ముంబయి
నవంబర్ 5	దక్షిణాఫ్రికా	కోల్‌కత
నవంబర్ 11	క్వాలిఫయర్ 1	బెంగళూర్

మ్యాచులు మధ్యాహ్నం 2 గంటలకు ఆరంభం

షెడ్యూల్ వచ్చేసింది

ఐసీసీ 2023 వన్డే వరల్డ్‌కప్ షెడ్యూల్ ఎట్టకేలకు విడుదలైంది. మెగా ఈవెంట్ 100 రోజుల కౌంట్‌డౌన్ సందర్భంగా ఐసీసీ షెడ్యూల్‌ను ప్రకటించింది. 46 రోజుల ప్రపంచ క్రికెట్ పండుగ అక్టోబర్ 5న అహ్మదాబాద్‌లో డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లాండ్, రన్నరప్ న్యూజిలాండ్ పోరుతో ఆరంభం కానుండగా.. నవంబర్ 19న అదే స్టేడియంలో టైటిల్ పోరుతో ముగియనుంది. భారత్, పాకిస్థాన్ అభిమానులు ఎదురుచూస్తున్న దాయాదుల సమరం అక్టోబర్ 15న మొతెరాలో జరుగనుంది. 2023 వన్డే వరల్డ్‌కప్ వేటలో పది జట్లు బరిలోకి దిగుతున్నాయి.

- అక్టోబర్ 15న భారత్, పాక్ మహా పోరు
- అక్టోబర్ 5న ఇంగ్లాండ్, కివీస్ ఢీతో వేట షురూ
- నవంబర్ 19న అహ్మదాబాద్‌లో ఫైనల్
- ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ-ముంబయి

48 మ్యాచులు, 46 రోజులు, 12 వేదికలు, 10 జట్లు.. ఐసీసీ 2023 వన్డే వరల్డ్‌కప్ వేటకు నగారా మోగింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రపంచకప్ షెడ్యూల్ రానే వచ్చింది. భారత్ ఆతిథ్యం ఇస్తున్న 2023 వన్డే వరల్డ్‌కప్ షెడ్యూల్‌ను మంగళవారం ముంబయిలో జరిగిన ఓ కార్యక్రమంలో ఐసీసీ, బీసీసీఐ ప్రకటించాయి. ప్రపంచకప్ చరిత్రలో తొలిసారి ట్రోఫీని గగనతలంలోకి తీసుకెళ్లి అభిమానుల్లో జోష్ తీసుకొచ్చిన బీసీసీఐ.. మెగా ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తుంది. ప్రపంచకప్ షెడ్యూల్ విడుదల చేసిన ఐసీసీ.. వరల్డ్‌కప్ 100 రోజుల కౌంట్‌డౌన్‌ను షురూ చేసింది.

రోహిత్‌సేన తొమ్మిది నగరాల్లో

ఆతిథ్య టీమ్ ఇండియా ప్రపంచకప్ మ్యాచులను తొమ్మిది వేదికల్లో ఆడనుంది. గ్రూప్ దశలో పది జట్లు ఇతర తొమ్మిది జట్లతో ఓ మ్యాచ్‌లో తలపడాలి. గ్రూప్ దశలో టాప్-4లో నిలిచిన జట్లు సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. అక్టోబర్ 8న ఆస్ట్రేలియాతో పోరుతో భారత్ వరల్డ్‌కప్ వేట ఆరంభించనుంది. ఆసీస్‌తో భారత్ మ్యాచ్ చెన్నైలో జరుగనుంది. ఇక అఫ్గనిస్థాన్‌తో మ్యాచ్‌ను ఢిల్లీలో, పాకిస్థాన్‌తో మ్యాచ్‌ను అహ్మదాబాద్‌లో, బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌ను పుణెలో, న్యూజిలాండ్‌తో మ్యాచ్‌ను ధర్మశాలలో, ఇంగ్లాండ్‌తో మ్యాచ్‌ను లక్నోలో, దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌ను కోల్‌కతలో ఆడనుంది. క్వాలిఫయర్ జట్లతో మ్యాచులను ముంబయి, బెంగళూర్‌లో ఆడనుంది.

అహ్మదాబాద్‌లోనే అన్నీ!

భారత స్వదేశీ సీజన్ షెడ్యూల్, ఐపీఎల్‌తో పాటు తాజాగా ఐసీసీ ప్రపంచకప్ షెడ్యూల్ సైతం అహ్మదాబాద్ చుట్టూ తిరుగుతోంది. ప్రపంచకప్‌లో కీలక మ్యాచులను అహ్మదాబాద్‌కు కేటాయించారు. అక్టోబర్ 5న టోర్నీ ఆరంభ మ్యాచ్ అహ్మదాబాద్‌లోనే జరుగనుంది. ఆరంభ వేడుకలకు ముస్తాబు కానున్న మొతెరా స్టేడియం నవంబర్ 19న టైటిల్ పోరుకు సైతం ఆతిథ్యం ఇవ్వనుంది. వీటికి తోడు ప్రపంచకప్‌లోనే అత్యంత ఆసక్తి రేపుతున్న భారత్, పాకిస్థాన్ మ్యాచ్ సైతం అహ్మదాబాద్‌లోనే షెడ్యూల్ చేశారు. గతంలో ప్రధాన మ్యాచులకు ముంబయి, కోల్‌కత, చెన్నై ఆతిథ్యం వహించగా.. ఇప్పుడు ఆ మూడు వేదికల స్థానంలో అహ్మదాబాద్ ఒక్కటే నిలిచింది.

పాక్ కోరటంతో..!

అక్టోబర్ 15న భారత్, పాకిస్థాన్ మ్యాచ్ జరుగనుంది. రాజకీయ కారణాలతో మొతెరా స్టేడియంలో ఆడలేమని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) అభ్యంతరం వ్యక్తం చేసినా.. ఐసీసీ తిరస్కరించింది. చెన్నై, బెంగళూర్‌లలో అఫ్గనిస్థాన్, ఆస్ట్రేలియాలతో ఆడేందుకు సైతం పాకిస్థాన్ నిరాకరించింది. స్పిన్ అనుకూల పిచ్‌లపై ఆసీస్, అఫ్గాన్‌లతో ఆడమని చెప్పినా.. ఐసీసీ మరోసారి పాక్ అభ్యంతరాలను సున్నితంగా తోసిపుచ్చింది. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ముసాయిదా షెడ్యూల్‌కు కట్టుబడి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రపంచకప్‌లో ఐదు వేదికల్లో పోటీపడనున్న పాకిస్థాన్.. వేట సన్నద్ధతను హైదరాబాద్ కేంద్రంగా ఆరంభించనుంది. హైదరాబాద్‌లోనే తొలి రెండు మ్యాచులు ఆడనున్న పాకిస్థాన్ టోర్నీకి వారం రోజుల ముందు నుంచే ఉప్పల్ స్టేడియంలో సాధన చేయనుంది. ప్రధాన టోర్నీకి సంబంధించి అభ్యంతరాలను ఐసీసీ తిరస్కరించినా.. వార్మప్ మ్యాచులపై పీసీబీ విన్నపాన్ని ఐసీసీ ఆలకించింది. ప్రధాన టోర్నీ ఆరంభంలోనే ఆసియా జట్లతో తలపడనున్న పాకిస్థాన్.. వార్మప్ షెడ్యూల్‌లో ఆసియా యేతర జట్లతో తలపడేందుకు మొగ్గు చూపింది. పాక్ కోరిక మేరకు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌తో వార్మప్ మ్యాచులు షెడ్యూల్ చేశారు. పాక్ తొలి రెండు మ్యాచులతో పాటు రెండు వార్మప్ మ్యాచ్‌లు హైదరాబాద్‌లోనే జరుగనున్నాయి.

మూడు మ్యాచుల ముచ్చటే!

టీమ్ ఇండియా మ్యాచ్‌కు ఆతిథ్యం అందించే భాగ్యం భాగ్యనగరానికి దక్కలేదు. ప్రపంచకప్ ప్రధాన టోర్నీకి పది స్టేడియాలు వేదికలుగా నిలువనున్నాయి. వీటిలో హైదరాబాద్‌కు మాత్రమే మూడు మ్యాచులు దక్కగా.. మిగతా తొమ్మిది స్టేడియాలు ఐదేసి మ్యాచుల చొప్పున దక్కించుకున్నాయి. పాకిస్థాన్ జట్టు రెండు క్వాలిఫయర్ జట్లతో హైదరాబాద్‌లోనే ఆడనుండగా.. న్యూజిలాండ్ సైతం ఓ క్వాలిఫయర్ జట్టుతో ఇక్కడ పోటీపడనుంది. దీంతో ఓవరాల్‌గా హైదరాబాద్ మూడు ప్రపంచకప్ మ్యాచులకు వేదికగా నిలువనుంది.

వేదికలు పది

ప్రతిష్టాత్మక ప్రపంచకప్ మ్యాచులకు దేశవ్యాప్తంగా పది స్టేడియాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. న్యూఢిల్లీ, ముంబయి, ధర్మశాల, అహ్మదాబాద్, చెన్నై, బెంగళూర్, హైదరాబాద్, కోల్‌కత, పుణె, లక్నోలు ప్రధాన టోర్నీ వేదికలుగా నిలిచాయి. ప్రపంచకప్ గ్రూప్ దశలో 45 మ్యాచులు జరుగనుండగా.. మూడు నాకౌట్ మ్యాచులు. హైదరాబాద్ మినహా ప్రతి స్టేడియంలో ఐదేసి మ్యాచులు జరుగనున్నాయి. నవంబర్ 15, 16న ముంబయి, కోల్‌కతలు సెమీఫైనల్స్‌కు వేదిక కానున్నాయి.

ఇదిలా ఉండగా, మహా రాష్ట్రలోనే ఏకంగా పది ప్రపంచకప్ మ్యాచులకు బీసీసీఐ రంగం సిద్ధం చేసింది. ముంబయి వాంఖడే స్టేడియం, పుణె ఎంసీఏ స్టేడియం ఐదేసి మ్యాచులకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి.

హైదరాబాద్‌లో వరల్డ్‌కప్ మ్యాచులు	
తేది	జట్లు
అక్టోబర్ 6	పాకిస్థాన్ , క్వాలిఫయర్ 1
అక్టోబర్ 9	న్యూజిలాండ్, క్వాలిఫయర్ 1
అక్టోబర్ 12	పాకిస్థాన్ , క్వాలిఫయర్ 2

మూడింట వార్మప్

ఈసారి ప్రపంచకప్ ఆతిథ్య వేదిక జాబితాలో మొహాలి, ఇండోర్, తిరువనంతపురం చోటు దక్కించుకోలేదు. కానీ వార్మప్ మ్యాచుల కేటాయింపుతో మూడు వేదికలకు ఊరట దక్కింది. ప్రధాన టోర్నీలో మూడే మ్యాచులకు వేదిక కానున్న హైదరాబాద్‌లో రెండు వార్మప్ మ్యాచులు సైతం జరుగనున్నాయి. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌తో వార్మప్ మ్యాచులను పాకిస్థాన్ జట్టు హైదరాబాద్‌లోనే ఆడనుంది. ఇక తిరువనంతపురం, గువహటిలో భారత జట్టు వార్మప్‌లు ఆడనుంది. సెప్టెంబర్ 30న ఇంగ్లాండ్‌తో వార్మప్‌ను గువహటితో, అక్టోబర్ 3న క్వాలిఫయర్ 1తో వార్మప్‌ను తిరువనంతపురంలో ఆడనుంది. ప్రపంచకప్ ఆరంభానికి వారం రోజుల ముందు వార్మప్ మ్యాచులు షెడ్యూల్ చేశారు. సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 3 వరకు మూడు స్టేడియాల్లో వార్మప్ మ్యాచులు జరుగనున్నాయి.

100 రోజులు, 18 దేశాలు

ఐసీసీ ప్రపంచకప్ ట్రోఫీ టూర్ సైతం మంగళవారంతో మొదలైంది. 100 రోజుల పాటు 40 నగరాలు, 18 దేశాల్లో ప్రపంచకప్ ట్రోఫీ చుట్టిరానుంది. ఈ మేరకు ఐసీసీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. ప్రధాన టోర్నీలో పోటీపడుతున్న పది దేశాలతో పాటు క్వాలిఫయర్స్‌లో పోటీపడిన దేశాల్లోనూ క్రికెట్ ప్రపంచకప్ ట్రోఫీ ఓ లుక్కేయనుంది. అక్టోబర్ 5న ఆరంభ మ్యాచ్ సమయానికి ప్రపంచకప్ అహ్మదాబాద్‌కు చేరుకోనుంది.

ఆంధ్రకు విహారి బై!

రంజీల్లో మధ్యప్రదేశ్ తరపున బరిలోకి..



హైదరాబాద్ : ఆంధ్ర రంజీ జట్టుతో హనుమ విహారి రెండో ఇన్నింగ్స్ ముగిసినట్టే. దేశవాళీ సీజన్‌లో ఆంధ్ర తరపున గత రెండు సీజన్లలో ప్రాతినిధ్యం వహించిన హనుమ విహారి.. రానున్న రంజీ సీజన్లో మధ్యప్రదేశ్ తరపున బరిలోకి దిగేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాడు. గతంలో 2016-17, 2020-21 సీజన్లలో హనుమ విహారి ఆంధ్రకు ప్రాతినిధ్యం వహించాడు. 2010లో హైదరాబాద్ రంజీ జట్టు తరపున ఫస్ట్ క్లాస్ కెరీర్ మొదలుపెట్టిన హనుమ విహారి.. 2015-16 వరకు హైదరాబాద్‌లోనే కొనసాగాడు. ఇటీవల భారత జట్టులో చోటు కోల్పోయిన హనుమ విహారి.. తిరిగి టెస్టు జట్టులో చోటు సాధించేందుకు రంజీ సీజన్‌పై కన్నేశాడు. అందుకే ఆంధ్రను కాదని మధ్యప్రదేశ్ తరపున ఆడేందుకు సిద్ధమవుతున్నాడు. ఆంధ్ర క్రికెట్ సంఘం నుంచి నిరభ్యంతర పత్రం కోసం విహారి ఎదురు చూస్తున్నట్టు సమాచారం. 'హనుమ విహారి ఎన్‌ఓసీ కోసం దరఖాస్తు చేసినది నిజమే. గత రెండు రోజులుగా విహారితో చర్చలు జరుగుతున్నాయి. హనుమ విహారి అభ్యర్థనపై ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది' అని ఆంధ్ర క్రికెట్ సంఘం అధికారి ఒకరు తెలిపారు. బ్యాటింగ్ విభాగంలో హనుమ విహారిపై గురి పెట్టిన మధ్యప్రదేశ్.. బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేసేందుకు తమిళనాడు పేసర్ టి. నటరాజన్‌ను సైతం జట్టులోకి ఆహ్వానించినట్టు తెలుస్తోంది.

చైనీస్ తైపీ, కొరియా చిత్తు

- టీమ్ ఇండియా ఏకపక్ష విజయాలు
- ఆసియా కబడ్డీ చాంపియన్‌షిప్స్

న్యూఢిల్లీ : ఆసియా కబడ్డీ చాంపియన్‌షిప్స్‌లో భారత్‌కు ఎదురు లేదు. డిఫెండింగ్ చాంపియన్ టీమ్ ఇండియా వరుస మ్యాచుల్లో ఏకపక్ష విజయాలు నమోదు చేసింది. చాంపియన్‌షిప్ ఆరంభ మ్యాచ్‌లో ఆతిథ్య దక్షిణ కొరియాను చిత్తు చేసిన భారత్.. రెండో మ్యాచ్‌లో చైనీస్ తైపీని మట్టికరిపించింది. దక్షిణ కొరియాపై 76-13తో గెలుపొందిన భారత్.. చైనీస్ తైపీపై 53-19తో విజయం సాధించింది. దక్షిణ కొరియాతో మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు ప్రథమార్థంలో నాలుగు పాయింట్లు మాత్రమే సాధించగా.. భారత్ 40 పాయింట్లు కొల్లగొట్టింది. ద్వితీయార్థంలో దక్షిణ కొరియా కాస్త ప్రతిఘటన చూపించటంతో 9 పాయింట్లు దక్కించుకుంది. 63 పాయింట్ల తేడాతో దక్షిణ కొరియాను చిత్తు చేసిన భారత్ టైటిల్ వేటను ఘనంగా మొదలు పెట్టింది. తర్వాతి చైనీస్ తైపీతో మ్యాచ్‌లో భారత్ 34 పాయింట్ల తేడాతో గెలుపొందింది. ఏడు సంవత్సరాల విరామం అనంతరం జరుగుతున్న ఆసియా చాంపియన్ షిప్స్‌లో భారత్ తన తర్వాతి మ్యాచ్‌లో నేడు జపాన్‌తో తలపడనుంది. 2017 ఆసియా చాంపియన్‌షిప్ ఫైనల్లో పాకిస్థాన్‌పై గెలుపొంది భారత్ విజేతగా అవతరించింది.

నవచిత్రం


రంగబలి రిలీజ్‌కి రెడీ..

హీరో నాగ శౌర్య కొత్త దర్శకుడు పవన్ బాసంశెట్టి దర్శకత్వంలో నటిస్తున్న చిత్రం 'రంగబలి'. ఎస్‌ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రంలో యుక్తి తరేజ కథానాయికగా నటిస్తోంది. మంగళవారం ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. హీరో తన ఊరు పై ఉన్న అభిమానానికి కారణాన్ని చెప్పడంతో ట్రైలర్ ఆసక్తికరంగా ప్రారంభమవుతుంది. స్నేహితులతో తిరుగుతూ కాలం గడిపేస్తున్న హీరో ఓ డాక్టర్‌తో ప్రేమలో పడతాడు. అలాగే స్థానికంగా ఉన్న నాయకుడికి ఫాలోవర్‌గా ఉంటాడు. అయితే వారి మధ్య శత్రుత్వం ఏర్పడి గ్రామంలో గందరగోళ పరిస్థితులు నెలకొంటాయి. ఆ తర్వాత ఏం జరిగింది? అనేది ఆద్యంతం ఆసక్తికరమని ట్రైలర్ చెప్పకనే చెప్పింది. ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో నాగశౌర్య మాట్లాడుతూ,'ఈ సినిమాపై చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. దర్శకుడు పవన్ చెప్పింది చెప్పినట్లుగా తీశాడు. యుక్తి తరేజ చాలా బాగా నటించింది. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది' అని అన్నారు. 'ఈ కథలో 'రంగబలి' అనేది మెయిన్ సెంటర్. దానికి తగ్గట్టు ఈ చిత్రానికి ఆ టైటిల్ పెట్టాం. జూలై 7న సినిమా వస్తోంది. ఈ సినిమా అందరికీ కచ్చితంగా నచ్చుతుందనే నమ్మకంతో ఉన్నాం' అని దర్శకుడు పవన్ చెప్పారు.


నాగశౌర్య, యుక్తి తరేజ, పవన్

కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం

సుధాకర్ కోమాకుల నటించిన హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'నారాయణ అండ్ కో'. చిన్నా పాపిశెట్టి దర్శకత్వంలో పాపిశెట్టి ఫిల్మ్ ప్రొడక్షన్స్, సుఖ మీడియా బ్యానర్‌ల పై పాపిశెట్టి బ్రదర్స్‌తో కలిసి సుధాకర్ కూడా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం ఈనెల 30న విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ, 'ట్రైలర్ అద్భుతంగా ఉంది. చివరి పంచ్ చాలా బాగుంది. వైబ్ చాలా బావుంది. ఆడియన్స్‌కి కూడా నచ్చుతుందనే నమ్మకం ఉంది' అని తెలిపారు. 'దర్శకుడు చిన్నా ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. చాలా మంచి ఫన్ ఎంటర్ టైనర్ అనిపించి మొదలుపెట్టాం. నలుగురు సంగీత దర్శకులు మంచి మ్యూజిక్ ఇచ్చారు. అందరూ కలసి చేసిన చక్కని ఎంటర్ టైనర్ ఇది. సకుటుంబ సపరివార సమేతంగా చూడదగ్గ సినిమా' అని హీరో సుధాకర్ కోమాకుల చెప్పారు. ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ,'నాకు తెలిసిన ఒక నిర్మాత ఈ సినిమా చూసి చాలా నచ్చింది, అవుట్ రేట్‌కి కొనాలని అనుకుంటున్నానని నాతో అన్నారు. టీం చాలా కష్టపడి చేసిన సినిమా ఇది. వాళ్ళ లాభాలు చూడాలని దర్శక,నిర్మాత చిన్నా ఒక బోల్డ్ నిర్ణయం తీసుకున్నాడు. ఒక నిర్మాతకు అంతలా నచ్చిందంటే సినిమాలో ఏ రేంజ్ వినోదం ఉందో అర్థం చేసుకోవచ్చు' అని అన్నారు.


ఆర్తి పూరి, అనిల్ రావిపూడి, సుధాకర్ కోమాకుల

ఫ్యాన్స్‌కి డబుల్ ధమాకా


సాయిధరమ్ తేజ్, పవన్‌కళ్యాణ్

'ఓజి' 50శాతం షూటింగ్ పూర్తి చేసుకుందనే అప్‌డేట్‌తో ఇప్పటికే ఖుషీలో ఉన్న పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్‌కి మరో అప్‌డేట్ మరింత కిక్ ఇచ్చింది. పవన్‌కళ్యాణ్, సాయిధరమ్ తేజ్ తొలిసారి నటిస్తున్న చిత్రం 'బ్రో'. సముద్రఖని దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్ర టీజర్‌ను త్వరలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ రిలీజ్ చేసిన పోస్టర్‌లో మామాఅల్లుళ్ళు పక్కా మాస్ గెటప్‌లతో అందర్నీ అలరిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టి.జి.వెంకటేష్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని జూలై 29న రిలీజ్ చేస్తున్నారు. అలాగే పవన్‌కళ్యాణ్, సుజిత్ కాంబినేషన్‌లో రూపొందుతున్న 'ఓజి' చిత్రాని డి.వి.వి.ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై దానయ్య డి.వి.వి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు.


ఆద్యంతం నవ్వించే సినిమా

హీరో శ్రీవిష్ణు, 'వివాహ భోజనంబు' ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'సామజవరగమన'. హాస్య మూవీస్ బ్యానర్ పై ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి రాజేష్ దండా ఈ చిత్రాన్ని నిర్మించారు. అనిల్ సుంకర సమర్పించిన ఈ చిత్రం ఈనెల 29న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.
ఈ నేపథ్యంలో హీరో శ్రీవిష్ణు మంగళవారం మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.
'మేం వేసిన ప్రివ్యూస్‌కి చాలా పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. కేవలం నవ్వించాలని ఉద్దేశంతో తీసిన చిత్రమిది. ఫ్యామిలీ, యూత్‌కి చాలా నచ్చుతుంది. ప్రివ్యూస్ చూసిన ప్రేక్షకులు నాన్ స్టాప్‌గా నవ్వుతూనే ఉన్నారు. ఇది అవుట్ అండ్ అవుట్ క్లీన్ ఎంటర్‌టైనర్. కడుపుబ్బా నవ్విస్తుంది. చాలా రిలీఫ్‌గా ఉంటుంది. ఇందులో మాటలు కూడా కొత్తగా ఉంటాయి. హాస్య మూవీస్, ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో పని చేయడం చాలా కంఫర్ట్‌బుల్‌గా అనిపించింది. చాలా క్రియేటివ్ ఫ్రీడమ్ ఇస్తారు. అలాగే అనుకున్నదాని కంటే భారీగా తీశారు. హీరోయిన్‌గా చేసిన రెబా మోనికా జాన్ తెలుగుకి కొత్త. హీరోయిన్ పాత్రలో కూడా చాలా ఫన్ ఉంటుంది. తను చాలా చక్కగా నటించింది. కథాపరంగా చూస్తే, తెలుగు సినిమాల్లో ఇప్పటివరకూ రాని పాయింటే చెబుతున్నాం. చాలా డిఫరెంట్‌గా, కొన్ని ఊహించని మలుపులు కూడా ఉంటాయి. ప్రేక్షకులకు ఖచ్చితంగా నచ్చుతుందనే నమ్మకం ఉంది. ఆ నమ్మకంతోనే ఫ్యామిలీస్‌కి మూడు రోజుల ముందే సినిమా చూపించాం. అందుకే ఈ సినిమా కోసం ఆహ్వాన యాత్ర చేశాం. ప్రస్తుతం 'హుషారు' ఫేం హర్షతో యువీలో ఒక సినిమా చేస్తున్నా. అలాగే 'రాజరాజ చోర'కి ప్రీక్వెల్ చేస్తున్నాను' అని శ్రీ విష్ణు తెలిపారు.



శ్రీ విష్ణు

భిన్న ప్రేమకథ

డైరెక్టర్ కె దశరథ్ నిర్మాతగా వ్యవహరిస్తూ కథ అందించిన చిత్రం 'లవ్ యు రామ్'. ఈ చిత్రానికి డివై చౌదరి దర్శకత్వం వహించడంతో పాటు నిర్మాత కూడా. రోహిత్ బెహల్, అపర్ణ జనార్ధనన్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమా ఈనెల 30న విడుదల కానున్న నేపథ్యంలో దర్శక, నిర్మాత డివై చౌదరి విలేకరుల సమావేశంలో 'లవ్ యు రామ్' గురించి తెలిపిన విశేషాల సమాహారం..
'ఇప్పటివరకూ చూసిన ప్రేమ కథలకు 'లవ్ యు రామ్' చాలా భిన్నంగా ఉంటుంది. ప్రేమించడమే జీవితం అని నమ్మే ఒక అమ్మాయి, నమ్మించడమే జీవితం అనుకునే అబ్బాయి మధ్య జరిగే అందమైన ప్రేమకథ. ఈ సినిమాలో నిజమైన ప్రేమని చెప్పాం. ప్రతి ఒక్కరూ ఏదో ఒకటి ఆశించి, కొన్ని అంచనాలతో ప్రేమిస్తారు. ఈ క్రమంలో మంచే మొదట కనిపిస్తుంది. అయితే ఒకసారి ప్రయాణం మొదలైన తర్వాత తనలోని ఒక్కొక్క లేయర్ బయటికి వస్తే ప్రేమించిన అమ్మాయి ఎలా ఫీలౌతుంది?, అమ్మాయి ఆ ప్రేమని వదులుకుందా లేదా అతనిలో మార్పుని తెచ్చిందా? అనేది చాలా అందంగా చూపించాం. నేను, దశరథ్ చిన్నప్పటి నుంచి స్నేహితులం. నిజానికి ఈ చిత్రానికి దశరథ్ దర్శకత్వం చేయాలి. అయితే ఇందులో ఖచ్చితంగా దశరథ్ బ్రాండ్ ఉంటుంది. సినిమాలో చిన్న బిట్స్‌గా నాలుగు ఇంగ్లీష్ సాంగ్స్ వస్తాయి. అలాగే ఒక హిందీ పాట కూడా ఉంది. పాటల పరంగా ఇప్పటికే చాలా పెద్ద హిట్ అయ్యింది. వేద ఈ చిత్రానికి చాలా అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ప్రస్తుతం మూడు వెబ్ సిరిస్‌లు రెడీ అవుతున్నాయి' అని చెప్పారు.


డి.వై.చౌదరి

దొరల పెత్తనంపై తిరుగుబాటు


జగపతిబాబు

జగపతి బాబు, మమతా మోహన్ దాస్, విమల రామన్, ఆశిష్ గాంధీ ముఖ్య పాత్రల్లో నటించిన సినిమా 'రుద్రంగి'. ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ నిర్మించిన ఈ చిత్రానికి 'బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్' చిత్రాలకు డైలాగ్స్ రాసిన అజయ్ సామ్రాట్ దర్శకత్వం వహించారు. జూలై 7న ఈ సినిమా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.
'రుద్రంగి అనే ఊరిలో భీమ్ రావ్ దొర అణిచివేతకు ప్రజా తిరుగుబాటు ఎలా సమాధానం చెప్పింది అనేది ట్రైలర్‌లో కనిపించింది. దొరల పెత్తనంలో ఒకప్పటి తెలంగాణ సామాజిక పరిస్థితులను చూపించారు. నాటి తెలంగాణలో దొరల ఆగడాలు ఎలా ఉన్నాయి?, వాటిని ఎదిరించి ప్రజలు చేసిన సాహసోపేత పోరాటం ప్రధానాంశంగా ఉంటుంది. భీమ్‌రావ్ దొరగా జగపతిబాబు, జ్వాలాభాయ్‌గా మమతా మోహన్ దాస్, మల్లేష్‌గా ఆశిష్ గాంధీ పాత్రలు ఆకట్టుకుంటాయి. ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. సినిమాలో భారీతనం, దర్శకత్వ ప్రతిభను ట్రైలర్ చెప్పకనే చెప్పింది. తెలంగాణ చారిత్రక నేపథ్య కథతో ఇలాంటి భారీ పీరియాడిక్ యాక్షన్ చిత్రాన్ని నిర్మాతగా రసమయి నిర్మించడం ఓ సాహసమే అయితే, ఆయన ఈ చిత్రం కోసం ఆయన పాడిన పాట సినిమాకే హైలెట్ అవుతుంది' అని చిత్ర బృందం తెలిపింది.

అలా ఇలా ఎలా..?

కాకా మూవీ మేకర్స్ పతాకంపై కొల్లకుంట నాగరాజు నిర్మాతగా దర్శకుడు పి.వాసు తనయుడు శక్తి వాసుదేవన్ హీరోగా రాజ్ శంకర్, పూర్ణ, నాగబాబు, బ్రహ్మానందం, అలీ, సీత, సితార, నిషా కొఠారి ప్రధాన పాత్రలో రాఘవ దర్శకత్వం వహించిన యాక్షన్ ఎంటర్టైనర్ 'అలా ఇలా ఎలా'. ఆదిత్య మ్యూజిక్ ద్వారా మార్కెట్‌లోకి విడుదలవుతున్న ఈ చిత్ర ఆడియో లాంచ్ హిందూపూర్‌లో భారీ జనసందోహం సమక్షంలో అంగరంగ వైభోగంగా జరిగింది. జులై 21న ఈ చిత్రం భారతదేశం అంతటా ఎస్‌కెఎమ్‌ఎల్ మోషన్ పిక్చర్స్ ద్వారా విడుదల అవుతుంది. నిర్మాత మాట్లాడుతూ, 'నేను నిర్మాతగా మారి ఈ చిత్రాన్ని నిర్మించాను. ఈ చిత్ర ఆడియో విడుదల వేడుక హిందూపూర్‌లో జరగడం చాలా సంతోషంగా ఉంది' అని తెలిపారు. '83 రోజులు మంచి మంచి లొకేషన్స్‌లో చిత్రీకరించాం. మా దర్శక, నిర్మాతలు ఎక్కడా రాజీపడలేదు' అని హీరో శక్తి వాసుదేవన్ అన్నారు. ఎస్ కె ఎమ్ ఎల్ మోషన్ పిక్చర్స్ అధినేత ఆదినారాయణ మాట్లాడుతూ, 'సినిమా చూసాను. మణిశర్మ సంగీతం, హీరో శక్తి నటన అద్భుతం. ఇదొక సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రం. స్క్రీన్‌ప్లే చాలా బాగా వచ్చింది' అని అన్నారు.


పూర్ణ, శక్తి వాసుదేవన్

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

సరుకు రవాణానే సవాల్

- టెక్నాలజీలోనూ వెనుకబాటు
- పరిమితంగా మూలధనం లభ్యత
- ఎంఎస్ఎంఇలకు అడ్డంకులు



న్యూఢిల్లీ : దేశంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ ఎంఇ) ప్రధానంగా సరుకు రవాణా, టెక్నాలజీ సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఈ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించడానికి పలు సంస్కరణలు అవసరమని నిపుణులు పేర్కొంటున్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ గణంకాల ప్రకారం.. దేశ జిడిపిలో ఎంఎస్ఎంఇలు 27 శాతం వాటాను కలిగి ఉన్నాయి. ఈ రంగంపై దాదాపు 11.1 కోట్ల మంది ఆధారపడ్డారు. ఎంఎస్ఎంఇ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా ఆ రంగం సమస్యలపై బిజినెస్ స్టాండర్డ్ ఓ కథనం వెలువ రించింది. దేశంలో ఎంఎస్ఎంఇలు ఎదుర్కొంటున్న రవాణ సవాళ్లు చాలా కాలంగా ఆ రంగం వృద్ధికి అవరోధంగా ఉన్నాయి. కరోనా కాలంలో ఎంఎస్ఎంఇ రంగం తీవ్రంగా ప్రభావితమైందని పరిశ్రమ వర్గాలు చెబు తున్నాయి. ఎంఎస్ఎంఇలకు మరో పెద్ద సవాలు ఇ-కామర్స్ పరిష్కారాలని అభిప్రాయపడుతున్నాయి. "ఎంఎస్ఎంఇలకు మూలధనం, వనరుల లభ్యత పరిమితంగా ఉంది. ఈ రంగానికి వ్యయ సామర్థ్యం కీలకమైన అంశం. మార్కెట్ పోటీతత్వాన్ని బలోపేతం చేయడానికి, లాభదాయకతను పెంచడానికి చిన్న పరిశ్రమలు తమ థర్డ్ పార్టీ లాజిస్టిక్ పార్టనర్ల కార్యాచరణ సామర్థ్యంపై ఎక్కువగా ఆధారపడతాయి." అని గతి లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పిరోజ్‌షా సర్కారీ పేర్కొన్నారు. క్లిష్టమైన సరఫరా చెయిన్ సిస్టం, సరైన గిడ్డంగులు లేక, రవాణా అవస్థాపనలు తరచుగా వ్యయ సామర్థ్యాన్ని సాధించడంలో ఆటంకం కలిగిస్తున్నాయని సిఎబిటి లాజిస్టిక్ ఫౌండర్ శైలేష్ కుమార్ తెలిపారు. "టెక్నాలజీలు, డేటా-ఆధారిత సాంకేతికతలు సరఫరా చెయిన్ నిర్వ హణలో ఎక్కువ సామర్థ్యం, పారదర్శకతను తీసుకువచ్చాయి. ఈ డేటా అన లిటిక్స్ యుగంలో ఎంఎస్ఎంలు వృద్ధి మార్కెట్‌లను గుర్తించడానికి, డెలివరీ పనితీరును అంచనా వేయడానికి డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయో గించుకుంటున్నాయి. సాంకేతిక మౌలిక సదుపాయాలు, సాఫ్ట్‌వేర్, నైపుణ్యం కలిగిన సిబ్బందిలో పెట్టుబడి పెట్టడం పరిమిత వనరులతో చిన్న వ్యాపారా లకు ఆర్థికంగా సవాలుగా ఉంది." అని శైలేష్ కుమార్ పేర్కొన్నారు.

ఎంఎస్ఎంఈల కోసం కొత్త బీమా ప్లాన్లు

- ఐసీఐసీఐ లాంబార్డ్ వెల్లడి

ముంబయి:సాధారణ బీమా కంపెనీల్లో ఒక్కటైన ఐసీఐసీఐ లాంబార్డ్ కొత్తగా చిన్న మధ్య తరహా సంస్థ (ఎంఎస్ఎంఈ)ల కోసం మూడు వినూత్న బీమా పథకాలను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. అంతర్జాతీయ ఎంఎస్ఎంఇ దినోత్సవం సందర్భంగా ఎంఎస్ఎంఇ సురక్షా కవచ్ పాలసీ, ప్రాపర్టీ ఆల్ రిస్క్, ఐ- సెలెక్ట్ లయబిలిటీ పాలసీలను విడుదల చేశామని ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజీవ్ మంత్రి తెలిపారు. విపత్తులు, ప్రమాదాలు, ఆస్తి నష్టాల వల్ల కలిగే నష్టాలను ఇవి పూడ్చుతాయని పేర్కొన్నారు.

గృహ రుణాల దిగ్గజ సంస్థ హెచ్‌డీఎఫ్‌సీ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో విలీనం



ముంబయి : గృహ రుణాల దిగ్గజ సంస్థ హెచ్‌డిఎఫ్‌సి జులై 1 నుంచి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌లో విలీనం కానుంది. ఈ విషయాన్ని మంగళవారం హెచ్‌డిఎఫ్‌సి ఛైర్మన్ దీపక్ పరేక్ వెల్లడించారు. వీటి విలీనానికి జూన్ 30న ఇరు సంస్థల బోర్డులు సమావేశం కానున్నా యని తెలిపారు. కాగా.. జులై 13న స్టాక్ మార్కెట్‌లో డీలిస్టింగ్ కానున్నా యని హెచ్‌డిఎఫ్‌సి వైస్ ఛైర్మెన్, సిఇఒ కెకె మిస్త్రీ వెల్లడించారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌లో హెచ్‌డిఎఫ్‌సి విలీనానికి గతేడాది ఏప్రిల్ 4న సూత్రప్రాయ ఆమోదం లభించింది. అనంతరం ఈ విలీనానికి సెబీ, సిసిఐ, ఆర్‌బిఐ తదితర రెగ్యులేటరీ సంస్థలు అంగీకారం తెలిపాయి. విలీన విలువ 40 బిలియన్ డాలర్లతో భారత కార్పొరేట్ చరిత్రలోనే రికార్డ్‌గా నమోదయ్యింది. విలీన అనంతరం ఇరు సంస్థల ఆస్తుల విలువ రూ.18 లక్షల కోట్లకు చేరనుంది. విలీనం అనంతరం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌లో హెచ్‌డిఎఫ్‌సికి 41 శాతం వాటా ఉంటుంది.

టాటా ఎఐఎ వినూత్న డిజిటల్ ప్రచారం

ముంబయి: ప్రయివేటు రంగంలోని జీవిత బీమా సంస్థ టాటా లైఫ్ ఇన్సూరెన్స్ (ఎఐఎ) వినూత్న డిజిటల్ ప్రచారాన్ని ప్రారంభించినట్లు పేర్కొంది. తమ పిల్లల కలలను నిజం చేయడానికి తండ్రులు పడే కష్టాన్ని 'జాదూ పాకెట్ కా సీక్రెట్' (మ్యాజిక్ పాకెట్ రహస్యం) పేరుతో నూతన క్యాంపెయిన్‌ను ఆవిష్కరించినట్లు పేర్కొంది. నటుడు రజత్ కపూర్‌తో రూపొందించిన ఈ చిత్రంలో టాటా ఎఐఎ ఫార్చ్యూన్ గ్యారెంటీ ప్లస్ సేవింగ్స్ ప్లాన్‌కు ప్రచారం కల్పించనున్నారని తెలిపింది. ఈ పాలసీ వ్యవధిలో గ్యారంటీ రెగ్యులర్ ఆదాయాన్ని అందిస్తుందని వెల్లడించింది.

విదేశీ పెట్టుబడిదారులతో అసోచామ్ సంప్రదింపులు

హైదరాబాద్: పలు విదేశీ పెట్టుబడిదారులతో అసోచామ్ ప్రతినిధులు భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు జరిగిన సమావేశంలో షార్జా ఎయిర్‌పోర్ట్ ఇంటర్నేషనల్ ఫ్రీ జోన్, షార్జ ప్రభుత్వం, యుఎఇ వర్గాలతో అసోచామ్ ప్రతినిధులు పాల్గొన్నారు. భారతదేశం-యుఎఇ సిఇపిఎ ప్రయోజనాలను అర్థం చేసుకోవడానికి, ఇతర గల్ఫ్ దేశాలు, ఆఫ్రికా, యూరప్ మొదలైన వాటిలోకి ప్రవేశించడానికి ఈ భేటీ దోహదం చేయనుందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. భారతీయ కంపెనీలు తమ కార్య కలాపాలను విదేశీ మార్కెట్‌లలోకి ఎలా విస్తరించవచ్చో అర్థం చేసుకోవడానికి ఈ సమావేశాలు హైదరాబాద్ పరిశ్రమలకు సహాయపడ్డాయని తెలిపాయి. 70కి పైగా కంపెనీల ప్రతినిధులు ఈ భేటీలో పాల్గొన్నారని అసో చామ్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఛైర్మన్ రవి కుమార్ రెడ్డి కటారు తెలిపారు.

అస్సాంలో ముస్లిం స్థానాలకు కత్తెర

- ఈసీ ముసాయిదాపై నిరసన • 300 మంది అరెస్ట్

గువహతి :అస్సాంలో నియోజకవర్గాల పునర్విభజన పేరిట ముస్లిం జనాభా అధికంగా ఉండే అసెంబ్లీ స్థానాలను కుదిస్తూ కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రతిపాదించిన ముసాయిదాను బారక్ లోయ ప్రజలు తీవ్రంగా నిరసించారు. ఈసీ నిర్ణయాన్ని తప్పుపడుతూ పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. దీంతో ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు 300 మందికి పైగా నిరసనకారులను అరెస్ట్ చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజక వర్గాలతో పాటు స్థానిక సంస్థలలో వార్డులను కూడా పునర్విభజించేందుకు ఎన్నికల కమిషన్ ముసాయిదాను ప్రకటించింది. దీనిని వ్యతిరేకిస్తూ బారక్ ప్రజాస్వామ్య కూటమి బంద్‌కు పిలుపునిచ్చింది. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, ఆల్ ఇండియా యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ మద్దతు తెలిపాయి. లోయలో దుకాణాలు, వ్యాపార సముదాయాలను మూసివేశారు. అధికార బీజేపీ అజెండాకు అనుగుణంగానే ఎన్నికల కమిషన్ ముసాయిదాను ప్రతిపాదించిందని ప్రతిపక్ష పార్టీలు విమర్శించాయి. ముస్లింల జనాభా ఎక్కువగా ఉన్న పలు అసెంబ్లీ స్థానాలను రద్దు చేయాలని, వాటిని హిందువులు అధికంగా నివసిస్తున్న వేర్వేరు కొత్త నియోజకవర్గాలలో కలపాలని ఎన్నికల కమిషన్ ప్రతిపాదించింది. బారక్ లోయలో 15 అసెంబ్లీ స్థానాలు ఉండగా వాటిని 13కు తగ్గించాలని ముసాయిదాలో ప్రతిపాదించారు. అలాగే బార్పేటలో స్థానాలను ఎనిమిది నుండి ఆరుకు తగ్గిస్తారు. ఇవన్నీ ముస్లింలు ఎక్కువగా నివసిస్తున్న స్థానాలే. అయితే ఎస్సీలు, ఎస్టీలకు రిజర్వ్ చేసిన స్థానాల సంఖ్యను పెంచుతారు. ముసాయిదా ప్రతిపాదన బారక్ లోయ ప్రజలకు, ముస్లింలకు వ్యతిరేకంగా పన్నిన కుట్ర అని కాంగ్రెస్ ఎమ్మెల్యే కమలాక్ష్య డీ పురుకాయస్థ విమర్శించారు. పునర్విభజన ప్రక్రియలో ఎలాంటి మార్గదర్శకాలు పాటించలేదని ఆయన చెప్పారు. గతంలో పునర్విభజన చేపట్టినప్పుడు బారక్ లోయ జనాభా 20 లక్షలు ఉండేదని, ఇప్పుడది 45 లక్షలకు పెరిగిందని అంటూ అలాంటప్పుడు సీట్లు తగ్గించడమేమిటని ప్రశ్నించారు.

155 ఇంజినీరింగ్ కాలేజీల్లో 86,106 సీట్లు

కన్వీనర్ కోటాలో 62,079 సీట్లు

- 137 ప్రయివేటు కాలేజీలకు అనుబంధ గుర్తింపు
- సీఎస్ఈ, అనుబంధ కోర్సుల్లోనే 30,807 సీట్లు
- నేటినుంచి ధ్రువపత్రాల పరిశీలన, వెబ్ఆప్షన్ల నమోదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 155 ఇంజినీరింగ్ కాలేజీల్లో 86,106 సీట్లు అందుబాటులో ఉన్నాయి. 16 ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, అనుబంధ కాలేజీల్లో 4,713 సీట్లు, రెండు ప్రయివేటు వర్సిటీల్లో 1,302 సీట్లు కలిపి మొత్తం 6,015 సీట్లున్నాయి. ప్రస్తుత విద్యాసంవత్సరానికి 137 ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీలకు ఓయూ, జేఎన్టీయూ హైదరాబాద్, కేయూలు అనుబంధ గుర్తింపును ప్రకటించాయి. వాటిలో 80,091 సీట్లున్నాయి. ఓయూ పరిధిలో 14 ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో 8,210 సీట్లు, జేఎన్టీయూహెచ్ పరిధిలో 122 ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో 70,801 సీట్లు, కేయూ పరిధిలో ఒక కాలేజీలో 1,080 సీట్ల చొప్పున ఉన్నాయి. రాష్ట్రంలో 155 ఇంజినీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో 62,079 సీట్లు అందుబాటులో ఉన్నాయి. 137 ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీల పరిధిలో 24,027 సీట్లు యాజమాన్య కోటాలో ఉండనున్నాయి. కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ), అనుబంధ కోర్సుల్లోనే 30,807 సీట్లున్నాయి. ఇందులో సీఎస్ఈ కోర్సులో 15,897 సీట్లు, సీఎస్ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ (ఏఐఅండ్ఎంటీ) కోర్సులో 7,854 సీట్లు, సీఎస్ఈ (డాటా సైన్స్) కోర్సులో 4,515 సీట్లు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) కోర్సులో 9,734 సీట్లు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈఈఈ) కోర్సులో 3,854 సీట్లు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) కోర్సులో 3,696 సీట్లు, మెకానికల్ ఇంజినీరింగ్ కోర్సులో 2,667 సీట్లు, సివిల్ ఇంజినీరింగ్ కోర్సులో 3,087 సీట్లు ఉన్నాయి.

54,029 మంది స్లాట్ బుకింగ్

ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం 54,029 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి ధ్రువపత్రాల పరిశీలన కోసం స్లాట్ బుకింగ్ చేసుకున్నారని సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఎంసెట్ ప్రవేశాల కన్వీనర్ వాకాటి కరుణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపునకు వచ్చేనెల ఐదో తేదీ వరకు గడువుందని పేర్కొన్నారు. బుధవారం నుంచి ధ్రువపత్రాల పరిశీలనతోపాటు వెబ్ఆప్షన్ల నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. వచ్చేనెల ఆరు వరకు ధ్రువపత్రాల పరిశీలన, ఎనిమిదో తేదీ వరకు వెబ్ఆప్షన్ల నమోదుకు గడువుందని వివరించారు. ఇతర వివరాల కోసం www.://tseamcet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

ఇంజినీరింగ్ కాలేజీలు, సీట్ల వివరాలు

విశ్వవిద్యాలయం	అనుబంధ గుర్తింపు		కన్వీనర్ కోటా వివరాలు	
	కాలేజీలు	సీట్లు	కాలేజీలు	సీట్లు
1. ఓయూ	14	8,210	14	5,747
2. జేఎన్టీయూహెచ్	122	70,801	122	49,561
3. కేయూ	1	1,080	1	756
మొత్తం	137	80,091	137	56,064
విశ్వవిద్యాలయ, అనుబంధ కాలేజీలు, ప్రయివేటు వర్సిటీలు			18	6,015
మొత్తం			155	62,079

ఎక్కువ సీట్లున్న ఇంజినీరింగ్ కోర్సుల వివరాలు

కోర్సు కోడ్	విశ్వవిద్యాలయాల్లో సీట్లు	ప్రయివేటు కాలేజీల్లో సీట్లు
సీఎస్ఈ	720	15,897
ఈసీఈ	660	9,734
సీఎస్ఎం	300	7,854
సీఎస్‌డీ	120	4,515
ఈఈఈ	600	3,854
ఐఎన్ఎఫ్	240	3,696
సీఐవీ	480	3,087
ఎంఈసీ	480	2,667
ఏఐడీ	--	1,554
సీఎస్‌సీ	60	1,344

కనీస పెన్షన్ రూ.9 వేలు చెల్లించాలి

- ఆలిండియా ఈపీఎఫ్ పెన్షనర్ సంఘాల సమన్వయ కమిటీ డిమాండ్
- మహారాష్ట్రలో 3వ జాతీయ మహాసభ ప్రారంభం



నవతెలంగాణ - మహారాష్ట్ర

ఆలిండియా ఈపీఎఫ్ పెన్షనర్ సంఘాల సమన్వయ కమిటీ మూడో జాతీయ మహాసభలు మహారాష్ట్రలోని అకోలా జిల్లాలో ఉన్న షెగాంవ్ పట్టణంలో మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ మహాసభలకు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ల సంఘం (టీఏపీఆర్‌పీఏ) తరపున 32 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతుల నారాయణరెడ్డి, పాలకుర్తి కృష్ణమూర్తి నేతృత్వంలో ఎం జనార్ధన్‌రెడ్డి, ఎస్ బ్రహ్మచారి, బి రామారావు, లింగా అరుణ తదితరులు ఆ మహాసభలకు సంబంధించిన చర్చల్లో పాల్గొన్నారు. పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ.తొమ్మిది వేలు చెల్లించాలని, ఈపీఎఫ్ కార్పస్ ఫండ్‌ను ప్రయివేటీకరించొద్దని, ఈపీఎస్ స్కీంకు 2014లో చేసిన సవరణలన్నింటినీ రద్దు చేసి హయ్యర్ పెన్షన్‌కు ఆప్షన్ సౌకర్యం కల్పించాలని, ప్రొ రెటా పద్ధతిలో పెన్షన్‌ను లెక్కించొద్దని, 60 ఏండ్ల సగటు వేతనానికి బదులుగా ఉద్యోగ విరమణ సమయంలో వేతనంలో సగం పెన్షన్‌గా నిర్ధారించాలని, నిత్యావసర సరుకులు, ప్రయాణ రాయితీలు, ఆరోగ్య సదుపాయాలను కల్పించాలని, ప్రాంతీయ కార్యాలయాల్లో సిబ్బందిని నియమించాలని, పీఎఫ్‌నకు చెల్లించిన మిగిలిన 50 శాతం సొమ్మును పెన్షన్ ఫండ్‌కు జమ చేయాలని మహాసభల్లో తీర్మానాలను ఆమోదించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యాచరణను రూపొందించాలని నిర్ణయించారు.

కొత్త ఎస్సైలు, కానిస్టేబుళ్లకు అక్టోబరులో శిక్షణ

- పీటీసీలను సిద్ధంగా ఉంచాలని అధికారులకు డీజీపీ ఆదేశాలు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో కొత్తగా నియమితులవుతున్న ఎస్సైలు, కానిస్టేబుళ్లకు సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో శిక్షణను ప్రారంభించనున్నట్టు రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ మంగళవారం తెలిపారు. ఇందుకోసం రాష్ట్రంలోని 28 పోలీసు ట్రైనింగ్ కాలేజీ(పీటీసీ)లను సిద్ధంగా ఉంచాలని ఆ కాలేజీల ప్రిన్సిపాళ్లను డీజీపీ ఆదేశించారు. ఈ విషయమై సీనియర్ పోలీసు అధికారులతో పాటు రాష్ట్ర ట్రైనింగ్ ఐజీ తరుణ్ జోషి, పీటీసీ కాలేజీల ప్రిన్సిపాళ్ళతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో తాజాగా 14,881 మంది ఎస్సైలు, కానిస్టేబుళ్లకు సంబంధించిన నియామక ప్రక్రియ చివరి దశకు చేరుకున్నదని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత రెండు విడతలుగా ఇప్పటి వరకు దాదాపు 28 వేల మంది ఎస్సైలు, కానిస్టేబుళ్ల నియామకాలు జరిపామని ఆయన చెప్పారు. శాంతి భద్రతలు సవ్యంగా ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని త్రికరణశుద్ధిగా విశ్వసించిన ప్రభుత్వం అందుకు సంబంధించి పోలీసు శాఖకు అన్ని విధాలా సహాయ, సహకారాలను, నిధులను కేటాయిస్తున్నదని తెలిపారు. తాజాగా రిక్రూట్ అవుతున్న ఎస్సైలు, కానిస్టేబుళ్ల శిక్షణ కోసం పీటీసీలలో అవసరమైన మౌలిక సదుపాయాలను, శిక్షణా, సాంకేతిక పరిజ్ఞానాన్ని, పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని డీజీపీ అధికారులను కోరారు. అలాగే, అన్ని కాలేజీలకు వైట్ కలర్ వేయటంతో పాటు అవసరమైన మరుగుదొడ్లను కూడా అన్ని సౌకర్యాలతో సిద్ధంగా ఉంచాలని ఆయన సూచించారు. ఇందుకు అవసరమైన నిధులను కేటాయిస్తున్నామని తెలిపారు. కొన్ని కాలేజీలలో సిబ్బంది కొరత ఉంటే వెంటనే ఆ సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.

మార్గదర్శి కేసు జులై 20కి వాయిదా

నవతెలంగాణ-హైదరాబాద్

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రయివేటు లిమిటెడ్‌పై ఏపీ సీఐడీ నమోదు చేసిన కేసుకు వివరాలను అధికారులు మీడియాకు వెల్లడించకుండా ఉత్తర్వులు ఇవ్వాలనే పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ జులై 20కి వాయిదా వేసింది. ఏపీ సీఐడీ కేసును తెలంగాణ హైకోర్టు విచారణ చేయవచ్చునో లేదో అనే అంశంపై సుప్రీంకోర్టులో ఉన్న కేసు విచారణ జులై 18న విచారణ జరగనుందని, అప్పటి వరకు ఇక్కడి కేసులో ఉత్తర్వులు జారీ చేయవద్దని ఏపీ సీఐడీ కోరింది. మార్గదర్శి కేసు వివరాల్ని సీఐడీ ఆఫీసర్లు మీడియాకు వెల్లడించకుండా ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ రామోజీరావు, శైలజ, మార్గదర్శి చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి విచారణ చేపట్టారు. మార్గదర్శి అక్రమ మార్గాలద్వారా చట్ట వ్యతిరేకంగా తరలించిన డబ్బంతా ఖాతాదారులదేనని ఏపీ గవర్నర్‌మెంట్ స్పెషల్ ప్లీడర్ గోవిందరెడ్డి చెప్పారు. ఏవిధమైన మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయనక్కర్లేదన్నారు. ఇప్పటికే అనేక పిటిషన్లు వేసిన మార్గదర్శికి హైకోర్టు ఏవిధమైన ఉత్తర్వులు ఇవ్వలేదన్నారు. దర్యాప్తు కొనసాగించకుండా మీడియాకు వివరాలు ఎందుకు వెల్లడిస్తున్నరని, మీడియా ట్రయిల్ కరెక్టు కాదని హైకోర్టు ఏపీ సీఐడీని ఉద్దేశించి వ్యాఖ్యానించింది. మీడియాకు ఎందుకు వివరాలు వెల్లడిస్తున్నారో చెప్పాలని ప్రతివాదులను ఆదేశించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశించింది. విచారణను జూలై 20కి వాయిదా వేసింది.

తెలంగాణలో దళితులు, మైనార్టీలకు పెద్దపీట

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దాడులు : మేడే రాజీవ్ సాగర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో దళితులు, మైనార్టీలకు తమ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ తెలిపారు. ఆయా వర్గాల పట్ల బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఉన్నత విద్యామండలిలో నిర్వహించిన కార్యక్రమంలో చైర్మెన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి, వైస్ చైర్మెన్ ఎస్.కె.మహమూద్ లను శాలువతో సత్కరించిన రాజీవ్ సాగర్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చనేందుకు పేద దళిత కుటుంబంలో పుట్టిన లింబాద్రి ఉదాహరణ అని కొనియాడారు. దేశంలోని దళితులు, మైనార్టీలపై దాడులు ఆగాలన్నా... వారి ప్రాధాన్యత పెరగాలన్నా కేసీఆర్ లాంటి మహోన్నత నాయకుడు దేశానికి నేత కావాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఓయూ జెఏసీ చైర్మెన్ మందాల భాస్కర్, మాల మహానాడు నాయకులు బత్తుల రాంప్రసాద్, విజయ్ కుమార్, భారత జాగృతి ఓయూ నేత శేఖర్, లింగం, గోవింద్, శ్రీనివాస్, సారంగపాణి, కృష్ణ తదితరులు ఉన్నారు.

కోచింగ్ కోసం దరఖాస్తుకు మరో ఐదురోజులే

స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీధర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు చెందిన రాష్ట్ర స్టడీసర్కిల్‌లో సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ (పదినెలల రెసిడెన్షియల్) కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు జూలై రెండు ఆఖరి తేదీ (ఐదు రోజులే)గడువు అని స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఇప్పటి వరకు 2,300 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.అత్యధికంగా (174మంది) నల్గొండ జిల్లా నుంచి, సూర్యాపేట (150), ఖమ్మం (130), కరీంనగర్ (103), నిజామాబాద్ (103) జిల్లాల నుంచి దరఖాస్తు చేసుకున్నట్టు పేర్కొన్నారు. 70కిపైగా దరఖాస్తులు భద్రాద్రి ,జోగులాంబ, మహబూబ్‌నగర్, మహబూబాబాద్, మంచిర్యాల, నాగర్క ర్నూల్, పెద్దపల్లి, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్ జిల్లాల నుంచి వచ్చాయని తెలిపారు. అతి తక్కువ దరఖాస్తులు మేడ్చల్ (23), మెదక్ (28), జనగాం (30), యాదాద్రి (31) జిల్లాల నుంచి నమోదయ్యాయని పేర్కొన్నారు. రాత పరీక్షను హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్‌లలో జూలై 9న నిర్వహిస్తా మని తెలిపారు. 100 ప్రశ్నలు కలిగిన జనరల్ స్టడీస్ పరీక్ష, 40 ప్రశ్నలు కలిగిన సి-శాట్ పరీక్ష మొత్తం 140 ప్రశ్నలు కల ఈ పరీక్షను రాసేందుకు మూడు గంటల సమయమిస్తున్నామని తెలిపారు.

రాత పరీక్షను దరఖాస్తు చేసిన అభ్యర్థులు తమకు అనుకూలమైన, ఎంపిక చేసుకున్న నగరం/పట్టణం లో రాయవచ్చని తెలిపారు. ఈ పరీక్ష ద్వారా వందమందిని ఎంపిక చేస్తా మని అందులో 75 సీట్లు షెడ్యూల్డ్ కులాల వారికి, 15 సీట్లు వెనుక బడిన తరగతుల వారికి 10 సీట్లు షెడ్యూల్డ్ తెగల వారికి కేటాయించను న్నట్టు తెలిపారు. మొత్తం సీట్లలో 33.33 శాతం మహిళలకు, 5శాతం వికలాంగు లకు చెందుతాయని తెలిపారు. 2022-23వ సంవత్సరంలో 18 మంది ప్రిలిమ్స్‌కు ఉత్తీర్ణులై మెయిన్స్ పరీక్ష రాశారనీ, అందులో ముగ్గురు ఇంటర్వ్యూ కు ఎంపిక అయి ఢిల్లీ వెళితే ఒకరికి 885వ ర్యాంకు వచ్చిందని (ఐఆర్ఎస్ ఇన్‌కం టాక్స్) వివరించారు.

ఆ అభ్యర్థికి (ఐఆర్ఎస్ కస్టమ్స్) పోస్టు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.ఈ ఏడాది మెయిన్స్ కోచింగ్ కొర కు 21 మంది ఎంపికయ్యారని తెలిపారు. వారికి స్టడీ సర్కిల్‌లో కోచింగ్ ఏర్పాటుతో పాటు ఆన్‌లైన్ సబ్‌స్క్రిప్షన్లను కూడా ఏర్పాటు చేసి ఒక్కో మెయి న్స్ విద్యార్థిపై రూ. ఒకటిన్నర లక్షల ఖర్చు చేస్తున్నామని ఆయన తెలిపారు. www.tsstudycircle.co.in నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వర్షాకాలం...జాగ్రత్తలు తీసుకోండి

- పురపాలకశాఖపై మంత్రి కేటీఆర్ సమీక్ష



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాల్టీల పరిధిలో వర్షాకాల సన్నద్ధత ఏర్పాట్లు చేసుకోవాలని ఆ శాఖ మంత్రి కే తారకరామారావు అధికారుల్ని ఆదేశించారు. దీనికి సంబంధించి ఆయా పురపాలికల ప్రణాళికల్ని పరిశీలించారు. మంగళవారం నాడాయన పుర పాలక శాఖలోని వివిధ విభాగాల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలోని మున్సిపాల్టీల పరిధితో పాటు హైదరాబాద్ నగరంలో వర్షాకాలంలో ఎదురయ్యే ఏలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ప్రాణ నష్టం జరగకుండా చూడాలన్నారు. ఇప్పటికే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎమ్‌సీ) తోపాటు అన్ని పురపాలికల్లో నాలాల సేఫ్టీ ఆడిట్‌ని పూర్తి చేశామన్నారు. జీహెచ్ఎంసీ చేపట్టిన ఎస్ఎన్‌డీపీ ప్రాజెక్టు పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. చెరువుల్లో నీటి నిల్వ స్థాయిల్ని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలో ప్రారంభించిన వార్డు కార్యాలయాల పనితీరును సమీక్షించారు. పౌరులు విస్తృతంగా ఇక్కడి సేవల్ని వినియోగించుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ పలువురు నగర పౌరులతో ఫోన్లో మాట్లాడారు. జీహెచ్ఎమ్‌సీకి వివిధ సమస్యలపై ఫిర్యాదు చేసిన వారతో ఆయా సమస్యల పరిష్కారం జరిగిన తీరు, ఎదురైన అనుభవాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. జలమండలి ప్రాజెక్టులు, ఉచిత నీటి సరఫరా, ఫిర్యాదుల పరిష్కారం అంశాలనూ సమీక్షించారు. కార్యక్రమంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పాలకులు, అధికారులు ప్రజలకు సేవకులుగా ఉండాలి

- జవాబుదారీతనం అవసరం : ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి మోహన్‌కందా

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

'పాలనలో జవాబుదారీతనం అనేది మాజీ ప్రధాని పీవీ పాలనలో బాగా కనిపించింది. పాలకులు, అధికారులు ప్రజల సేవకులుగా ఉండాలి. ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. పై స్థాయిలో ఉన్న అధికారులు అధికార దర్పం కంటే సామాన్య ప్రజలకు ఎంత మేరకు సేవ చేయగలుగుతున్నామో ఆలోచించుకోవాలి' అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి మోహన్ కందా అన్నారు. హైదరాబాద్‌లోని అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో మంగళవారం 'పాలన-విలువలు' అనే అంశంపై ఆయన స్మారకోపన్యాసం చేశారు. ఒక వైపు ప్రపంచంలోని ఇతర దేశాలతో అభివద్ధిలో పోటీ పడుతున్నామని మన నేతలు చెప్పుతున్నారని, మరో వైపు ఇప్పటికీ భిక్షాటన చేస్తున్న వారు దేశంలో అనేక మంది ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ అంశాలను అటు పాలకులు ఇటు అధికారులు గుర్తు ఉంచుకోవాలని అన్నారు. చిన్న పిల్లలను అమ్ముకోవడాలు, మానభంగాలు, ఆత్మహత్యలు, పేదరికం, వరకట్న వేధింపులు, మత వైషమ్యాలు, దోపిడీలు, దాడులు అనేవి దేశాభివృద్ధిని దెబ్బతీస్తాయని, వీటిని పరిష్కరించాలని పాలకులకు ఆయన సూచించారు. దేశ అంతర్గత భద్రత, వ్యక్తిగత భద్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడినప్పుడే పాలనలో పారదర్శకత, విలువలతో కూడిన నాణ్యమైన పాలన ప్రజలకు అందించినట్టుగా అవుతుందని అన్నారు. వీటిపై దృష్టిసారించాలని సూచించారు . ఈ కార్యక్రమానికి విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య కె. సీతారామరావు అధ్యక్షత వహించి ప్రసంగించారు. తెలంగాణ వైతాళికుల జీవిత విశేషాలు, సమాజానికి వారు చేసిన సేవలను భవిష్యత్ తరాలకు అందించాలనే లక్ష్యంతోనే విశ్వవిద్యాలయంలో క్రమం తప్పకుండా స్మారకోపన్యాసాలు నిర్వహిస్తున్నామని వివరించారు. మాజీ ప్రధాని పీవీ హయాంలో తెచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయని, పాలనా సంస్కరణలు ఆయన హయంలోనే వచ్చాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఇంచార్జ్ అకాడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ సుధారాణి, యూజీసీ-డీఈబీ అఫైర్స్ ఇంచార్జ్ డైరెక్టర్ డా.పల్లవి కాబ్డే, సికా డైరెక్టర్ పి.మధుసూదన్‌రెడ్డి, డీన్‌లు షకీలా ఖానం,.వడ్డానం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తులసీచంద్‌కు సంఘీభావం

- సబ్రీనా సిద్ధిఖీపై ట్రోల్స్ సరికాదు: టీడబ్ల్యూజేఎఫ్

నవతెలంగాణ-హైదరాబాద్

ఇండిపెండెంట్ జర్నలిస్టు తులసిచంద్‌ను అసాంఘీక శక్తులు బెదిరించడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఖండించింది. ప్రజా సమస్యలను వెలికితీయడం, కుల, మత, మూఢాచారాలకు వ్యతిరేకంగా తులసీ చేస్తున్న ప్రయత్నాన్ని, కృషిని అభినందించకుండా చంపేస్తామంటూ అవాకులు, చెవాకులు పేలడాన్ని తప్పుబట్టింది. మంగళవారం ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య ఒక ప్రకటన విడుదల చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్ మూకలు నిజాయితీ కలిగిన స్వతంత్ర జర్నలిస్టు తులసీచంద్‌పై కక్షసాధింపు చర్యలకు పాల్పడటాన్ని సహించబోమని హెచ్చరించారు. ప్రతి జర్నలిస్టు ప్రజాసమస్యల పరిష్కారం కోసం వార్తలు, కథనాలు సమాజానికి అందిస్తుంటారనీ, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతుంటారని గుర్తు చేశారు. వాటిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ప్రెస్‌కౌన్సిల్‌కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. అలాచేయకుండా ఇష్టారాజ్యంగా ఫోన్‌కాల్స్ చేయడం ద్వారా వ్యక్తులను అసభ్యంగా దూషించడం, ట్రోల్ చేస్తూ అవమానించడాన్ని ఎంతమాత్రం ఉపేక్షించేది లేదని అన్నారు. చట్టాన్ని ఉపయోగించుకోకుండా, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తామంటే ఫెడరేషన్ సహించదని ప్రకటించారు. తులసీచంద్‌పై వేధింపులకు పాల్పడటాన్ని ఖండిస్తూ ప్రజాసంఘాలు, రాజకీయపార్టీలు స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

మోడీని ప్రశ్నించొద్దా..?

అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్రమోడీ విలేకర్లతో మాట్లాడిన సందర్భంగా వాల్‌స్ట్రీట్ జర్నల్ రిపోర్టర్ సబ్రీనా సిద్ధిఖీ ప్రశ్నించినందుకుగాను ఆమెను సంఘ వ్యతిరేక శక్తులు ట్రోల్ చేయడాన్ని ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పి.ఆనందం, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య ఖండించారు. సబ్రీనా సిద్ధిఖీ భారతదేశంలో స్వేచ్ఛ, మానవహక్కుల గురించి ప్రధాని మోడీని ప్రశ్నించగా, ఆయన సమాధానం చెప్పారని అన్నారు. మోడీకి లేని అభ్యంతరం మిగతా వారికి ఎందుకని ప్రశ్నించారు. మీడియా ఎప్పుడూ ప్రజల తరపునే పనిచేస్తుందని, వారికే ప్రాతినిధ్యం వహిస్తుందని గుర్తు చేశారు.

తెలంగాణ ఉద్యమ ఆధారాలు, ఫొటోలు పంపండి

- స్పెషల్ కమిషనర్ అశోక్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్

తెలంగాణకు ఎన్నో సంవత్సరాల చరిత్ర, నాగరికత , సాంస్కృతిక వారసత్వం ఉన్నది. రాష్ట్ర సాధన ఉద్యమానికి ప్రత్యేకత వుంది . అనేక ఒడిదుడుకులను అధిగమించి కె. చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో శాంతియుత పద్ధతిలో అన్ని తరగతుల ప్రజలను సంఘటితం చేసి 2014 జూన్ రెండున తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. కొత్తగా ఏర్పాటైన తెలంగాణ రాష్టంలో గత తొమ్మిదేండ్ల కాలంలోనే అభివద్ధి, సంక్షేమంలో అగ్రగామిగా పురోగమిస్తూ దేశానికి ఆదర్శంగా నిలిచింది. ఇటీవలనే దశాబ్ది ఆవిర్భావ వేడుకలను వాడవాడలా ఘనంగా జరుపుకున్నాము. రాష్ట్ర సాధన ఉద్యమం, వివిధ సంఘటనలు , ప్రజల ఆకాంక్షకు సంబంధించిన ఆధారాలు ఫోటోలను సేకరించాలని ప్రభుత్వం సంకల్పించినట్టు సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ కె అశోక్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ చరిత్ర , రాష్ట్ర సాధన ఉద్యమమునకు సంబంధించిన ఆధారాలు, ఫోటోలు, వీడియోలను, ఇతర సమకాలిక అంశాలను జూలై ఐదవ తేదీలోపు స్పెషల్ కమిష నర్, సమాచార , పౌర సంబం ధాల శాఖ , మాస బ్ ట్యాంక్ , ఏసీ గార్డ్స్ హైదరాబాద్ - 500 028నకు పంపాలని సూచించా రు. ఔత్సాహికులు ఈ అవకా శాన్ని వినియోగించుకోవాలనీ, ఈ కార్యక్రమంలో భాగస్వాము లు కావాలని ఆయన మంగళ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మిగతా వివరాల కొరకు జి.బిమల్‌దేవ్, అసిస్టెంట్ డైరక్టర్ (ఫోటో), మొబైల్ నెంబరు 9949351523 , మెయిల్ ఐడి : adphoto.ts@gmail.comను సంప్రదించవచ్చన్నారు.

నవతెలంగాణ

పూజారుల నియామకంలో కులానికి పాత్ర లేదు

చెన్నై : ఆలయ పూజారుల నియామకాల్లో 'కులం ప్రాతిపదికగా వుండే పూర్వీకుల వంశ క్రమం' ఎలాంటి పాత్ర పోషించదని మద్రాసు హైకోర్టు సోమవారం తీర్పు చెప్పింది. వేదాల గురించి, వేద కర్మల గురించి బాగా తెలిసి వుండడమే ఇటువంటి నియామకాలకు వుండాల్సిన ఏకైక ప్రామాణికమని పేర్కొంది. సేలం లోని శ్రీ సుగవనేశ్వరర్ స్వామి ఆలయంలో అర్చక పదవుల ఖాళీల భర్తీకి చేసిన ప్రకటనను సవాలు చేస్తూ 2018లో ముత్తు సుబ్రమణియ గురుకుల్ రిట్ పిటిషన్ వేశారు. ఆలయంలో అనుసరించే ఆగమ సిద్ధాంతాలను నియామకాల్లో తప్పనిసరిగా పాటించాలని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. పైగా ఈ విషయంలో పిటిషనర్, ఇతరుల వారసత్వపు హక్కును ఈ ఉద్యోగ ప్రకటన ఉల్లంఘిస్తోందని పేర్కొన్నారు. ప్రాచీన కాలం నుండి ఆలయంలో వారసత్వ సేవలను అందిస్తున్న తమకే ఈ పదవి రావాలని పిటిషనర్ భావించారు. దానిపై జస్టిస్ ఎన్.ఆనంద్ వెంకటేష్ తీర్పు చెబుతూ, ఆలయంలో పూజారుల నియామకం ఆగమ సిద్ధాంతం ప్రకారమే జరుగుతుందన్నారు. అయితే, సుప్రీం కోర్టు రూలింగ్స్‌ను ఉటంకిస్తూ, పూజారి కులం అనేది మతంలో అంతర్భాగం కాదని ఆ ఉత్తర్వు పేర్కొంది. కులం, జాతితో సంబంధం లేకుండా, ఏ వ్యక్తిని అయినా అర్చకుడిగా నియమించవచ్చునని ఆ ఉత్తర్వులు పేర్కొన్నాయి. అయితే ఈ పదవికి అవసరమైన పరిజ్ఞానం ఆ వ్యక్తి కలిగివుండడం తప్పనిసరని స్పష్టం చేసింది.

ఎస్‌సీఓ సెక్రటేరియట్‌లో 'న్యూఢిల్లీ హాల్' ప్రారంభం

బీజింగ్ : చైనా రాజధాని బీజింగ్‌లోని షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ) సెక్రటేరియట్‌లో న్యూఢిల్లీ హాల్‌ను భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మంగళవారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. న్యూఢిల్లీ హాల్‌ను మినీ ఇండియా గాను, దేశ సంస్కృతిపై మంచి అవగాహనను పెంపొందిస్తుందని జైశంకర్ తెలిపారు. వచ్చే నెలలో ఎస్‌సీఓ సమ్మిట్ మొదటిసారిగా భారత్ అధ్యక్షతన జరగనుంది. ఎనిమిది దేశాలు సభ్యులుగా ఉన్న ఎస్‌సీఓ గ్రూప్ సెక్రటేరియట్ బీజింగ్‌లో ఉంది. చైనా, రష్యా, కజకిస్థాన్, కిర్గి, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్, భారత్, పాకిస్థాన్ సభ్య దేశాలు. ఇప్పటి వరకూ ఆరు వ్యవస్థాపక దేశాలు చైనా, రష్యా, కజకిస్థాన్, కిర్గి, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్‌కు మాత్రమే ఎస్‌సీఓ సెక్రటేరియట్‌లో ప్రత్యేక హాళ్లు ఉన్నాయి. భారత్ తాజాగా తన ప్రత్యేక హాల్‌ను ప్రారంభించింది. భారత దేశ సంప్రదాయం, నిర్మాణ నైపుణ్యం ప్రతిబింబించే విధంగా ఈ హాల్‌ను రూపొందించినట్లు మంత్రి చెప్పారు. సమావేశాలతో పాటు వీడియో కాన్ఫరెన్స్‌లు, సినిమా స్క్రీనింగ్‌లు, యోగా క్లాసులు, డ్యాన్స్‌లు, మ్యూజిక్ క్లాసులు వంటి వివిధ ప్రయోజనాలకు అనుగుణంగా మల్టీ ఫంక్షనల్ స్పేస్‌గా హాల్‌ను ఏర్పాటు చేశారు.

బీజేపీ కుంభకోణాలపై విచారణ

- ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

బెంగళూరు : గత బీజేపీ ప్రభుత్వ పాలనలో జరిగిన కుంభకోణాలపై విచారణ జరిపించాలని కర్నాటకలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మంగళవారం అధికారికంగా ప్రకటించారు. బిట్‌కాయిన్ స్కాం, నీటి పారుదల ప్రాజెక్టులు, టెండర్లు, ప్రభుత్వ శాఖల్లో 40 శాతం కమిషన్, కోవిడ్-19 మహమ్మారి సమయంలో వైద్య పరికరాలు, ఔషధాలు కొనుగోలు.. వంటి స్కామ్‌లపై విచారణ జరిపేందుకు పలు ఏజెన్సీలను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అలాగే మెడికల్ కాలేజీలకు కమిషన్ ఆధారంగా స్టేటస్‌లు ఇవ్వడం, పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ నియామకాల కుంభకోణంపై కూడా విచారణ చేస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

ఫైల్‌నేమ్ : బైయానియల్ పోల్స్

- జులై 24న పది రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు

న్యూఢిల్లీ : పది రాజ్యసభ స్థానాలకు జులై 24న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల కమిషన్ (ఇసి) మంగళవారం ప్రకటించింది. జులై 28 నుంచి ఆగష్టు 18 లోపు 10 మంది రాజ్యసభ సభ్యుల ఆరేళ్ల పదవీకాలం పూర్తవతుందని ఇసి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. పదవీకాలం పూర్తవుతున్న ఎంపిల్లో కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్, టిఎంసి నాయకులు డెరెక్ ఓ' బ్రెయిన్, బిజెపి ఎంపి సభ్యులు వినయ్ డి టెండూల్కర్ (గోవా), జుగల్సాన్హా లోఖనందవాలా, దినేష్‌చంద్ర అనవదియా (గుజరాత్) ఉన్నారు. అలాగే, టిఎంసి సభ్యులు డోలా సేన్, సుస్మితాదేవ్, శాంతా ఛెత్రి, సుఖేందు శేఖర్ రాయ్ (పశ్చిమ బెంగాల్), కాంగ్రెస్ సభ్యులు ప్రదీప్ భట్టాచార్య కూడా ఆగష్టుతో పదవీ విరమణ చేయనున్నారు. జులై 24న సాయంత్రం ఐదు గంటల వరకూ ఎన్నికలు జరగనున్నాయని, ఒక గంట తరువాత ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని ఇసి తన ప్రకటనలో తెలిపింది.

మణిపూర్‌కు తరలిస్తున్న ఆయుధాలు స్వాధీనం

నాగాలాండ్ : సరిహద్దు రాష్ట్రమైన నాగాలాండ్ నుంచి మణిపూర్‌కి తరలిస్తున్న ఆయుధాలను కోహిమా నగరంలో ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించి అస్సాం రైఫిల్స్ కోహిమా పోలీస్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు రక్షణ శాఖ ప్రజా సంబంధాల అధికారి మంగళవారం ఓ ప్రకటనను విడుదల చేశారు. స్వాధీనం చేసుకున్న వాటిల్లో రెండు పిస్టల్స్, నాలుగు మ్యాగ్‌జైన్స్, యుద్ధంలో ఉపయోగించే మందుగుండు సామాగ్రి, పేలుడు పదార్థాలు వంటివి ఉన్నాయి అని పేర్కొన్నారు. కాగా, మణిపూర్‌లో అల్లర్లను పెంచేందుకు నాగాపూర్ మీదుగా అక్రమంగా ఆయుధాలను తరలించేందుకు దుండగులు ప్రయత్నిస్తున్నట్లు రైఫిల్స్ బలగాలకు సమాచారం అందింది. ఈ సమాచారం మేరకు జూన్ 26న తెల్లవారుజామున 2 గంటల సమయంలో అస్సాం రైఫిల్స్, కోహిమా పోలీసులు సంయుక్తంగా స్పెషల్ ఆపరేషన్‌ని నిర్వహించాయి. ఓ ప్రయాణీకుల వాహనాన్ని గుర్తించి, దానిపై నిఘా పెట్టారు. ఈ తనిఖీల్లో మందుగుండు సామాగ్రి, పేలుడు పదార్థాలను పోలీసులు కనుగొన్నారని పిఆర్‌ఓ ప్రకటన పేర్కొంది.

1022 భూసేకరణపై యథాతథస్థితి : హైకోర్టు

నవతెలంగాణ-హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని ఓంకారేశ్వర స్వామి ఆలయానికి చెందిన 1022 ఎకరాల భూమిని హైదరాబాద్ ఫార్మా సిటీ కోసం సేకరణ ఉత్తర్వుల అమలును యథాతథంగా (స్టేటస్‌కో) ఉంచాలని హైకోర్టు ప్రభుత్వానికి మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. నంది వనపర్తి, సింగారం గ్రామాల్లోని దేవాలయ శాఖకు చెందిన 1022 ఎకరాలను ఫార్మా సిటీకి ఇచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ కార్పొరేషన్ (టీఎస్‌ఐఐసీ) గతంలో సింగిల్ జడ్జి నుంచి అనుమతి పొందించింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ అదే గ్రామానికి చెందిన భక్తులు జంగయ్య, దేవోజీ దాఖలు చేసిన అప్పీల్‌ను మంగళవారం జస్టిస్ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ విచారించింది. కౌంటర్ దాఖలు చేయాలని దేవాదాయ శాఖ, టీఎస్‌ఐఐసీ, ఆలయ కమిటీలను ఆదేశించింది. విచారణను జులైకి వాయిదా వేసింది.

కోర్టు ఉత్తర్వులను ఖాతరు చేయరా?


- జీహెచ్‌ఎంసీ కమిషనర్, అధికారులకు నోటీసులు

వతెలంగాణ-హైదరాబాద్

తమ ఆదేశాల్ని ఎందుకు అమలు చేయలేదని జీహెచ్‌ఎంసీ అధికారులను హైకోర్టు ప్రశ్నించింది. జులై 11న జరిగే విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ లోకేశ్‌కుమార్, డిప్యూటీ కమిషనర్ రవితేజ, అసిస్టెంట్ టౌన్ ప్లానర్ రాజ్‌కుమార్‌లకు ఫారమ్-1 నోటీసులు జారీ చేసింది. తదుపరి ఆదేశాల వరకు ఏ విధమైన చర్యలు చేపట్టవద్దని కోర్టు ఆదేశించినా జీహెచ్‌ఎంసీ అధికారులు తమ డెక్కన్ కిచెన్‌ను కూల్చివేశారంటూ జూబ్లీహిల్స్ ఫిల్మ్‌నగర్‌లో డబ్ల్యూ3 హాస్పిటాలిటీ సర్వీసెస్ ప్రయివేటు లిమిటెడ్ కోర్టుధిక్కార పిటిషన్ దాఖలు చేసింది.

భర్త ఆస్తుల్లో భార్యకు సమాన వాటా

మద్రాస్ హైకోర్టు తీర్పును స్వాగతించిన ఐద్వా



న్యూఢిల్లీ : భర్త సంపాదించే అన్ని ఆస్తుల్లోనూ భార్యకు సగ భాగం ఉంటుందని మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును ఆల్ ఇండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ (ఐద్వా) స్వాగతించింది. కుటుంబం కోసం కష్టపడి, ఉద్యోగావకాశాలను త్యాగం చేసేది గృహిణి అని తీర్పు తెలిపిందని ఐద్వా పేర్కొంది. భర్త సంపాదిస్తున్న సమయంలో ఇంట్లో ఉంటున్నా.. ఆయన సంపాదించిన అన్ని ఆస్తుల్లో నూ 50 శాతం వాటాకు భార్య అర్హురాలని జస్టిస్ కృష్ణ రామాస్వామి ఇచ్చిన తీర్పు సంపాదించే భర్త ఇంటికి ఎంత అవసరమో.. గృహిణి కూడా అంతే అవసరమని గుర్తించిందని ఐద్వా హర్షం వ్యక్తం చేసింది.

హైకోర్టు తీర్పు ఇచ్చిన కేసులో భర్త 1983 నుంచి 1994 వరకూ ఉపాధి కోసం భారత్ నుంచి అబుదాబి వెళ్లారు. భార్య దేశంలోనే ఉండి కుటుంబాన్ని ముగ్గురు పిల్లల్ని చూసుకునేది. ఇందు కోసం తన ట్యూటర్, టైలర్ పని కూడా మానివేసింది. భర్త సంపాదించి పంపిన నగదును జాగ్రత్త చేసి, తన అభరణాలు తాకట్టు పెట్టి మొత్తంగా నాలుగు ఆస్తులను కొనుగోలు చేసింది. అయితే అబుదాబి నుంచి తిరిగి వచ్చిన భర్త తన ఆస్తులను స్వాధీనం చేసుకున్నాడు. భార్య తనకు ఏజెంట్ మాత్రమేనని, ఆస్తుల్లో ఆమెకు ఏ మాత్రం వాటా చెందదని వాదించాడు. ఈ కేసులో హైకోర్టు పై విధంగా తీర్పు ఇచ్చింది. భార్య లేదా భర్త ఎవరి పేరు మీద ఆస్తులు కొన్నా అవి ఉమ్మడి ప్రయత్నాలు మీద మాత్రమే కొనగలరని హైకోర్టు తెలిపింది. ఐద్వా ఈ తీర్పును స్వాగతించింది. కుటుంబానికి భార్య భాగస్వామి సమాన సహకారాన్ని గుర్తించే చట్టం కోసం గత 15 ఏండ్లుగా ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్న విషయాన్ని ఐద్వా గుర్తు చేసింది. అలాగే ఇంటిలోనే మహిళకు న్యాయం జరిగిలే చట్టాన్ని ఐద్వా మరోసారి డిమాండ్ చేసింది.

నర్సింగ్ కౌన్సిల్‌కూ ఎన్నికలు నిర్వహించాలి

డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు టీఎన్ఎస్ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మెడికల్ కౌన్సిల్ ఎన్నికలతో పాటే నర్సింగ్ కౌన్సిల్‌కు ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ నర్సింగ్ సమితి (టీఎన్ఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం తెలంగాణ రాష్ట్ర మౌలిక సదుపాయాల సంస్థ చైర్మెన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ కు టీఎన్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కురుమేటి గోవర్ధన్, అధ్యక్షులు ధనుంజయ్ వినతిపత్రం సమర్పించారు. 1964లో అమల్లోకి వచ్చిన నర్సుల చట్టం ప్రకారం...కౌన్సిల్‌కు ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ 52 ఏండ్లు గడిచినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్నికల ద్వారా గెలిచిన అభ్యర్థులతో వృత్తిపరమైన సమస్యలు పరిష్కరించుకునే విధంగా విధివిధానాలను రూపొందించుకునే అవకాశముందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు నిర్వహించలేదనీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కూడా ఆ చట్టాన్ని ఎందుకు అమలు చేయడం లేదో అర్థం కావడం లేదని పేర్కొన్నారు.

హెచ్ఆర్‌సీ ఆదేశాలను ధిక్కరిస్తున్న అధికారులు

నర్సింగ్ కౌన్సిల్‌కు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఆదేశాలిచ్చినా అధికారులు వాటిని ధిక్కరిస్తున్నారని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ నెల 22న తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌కు ఎన్నికలు జరపాలంటూ హెచ్ఆర్‌సీ ఆదేశించిందని గుర్తుచేశారు. నర్సింగ్ కౌన్సిల్‌కు ఎన్నికలు నిర్వహించేందుకు మాత్రం ఆదేశాలెందుకివ్వలేదని ప్రశ్నించారు.

ఈటల దంపతులవన్నీ అబద్ధాలే

ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఈటల దంపతులు మాట్లాడినవన్నీ అబద్ధాలేనని రాష్ట్ర ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ ఎల్పీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈటల దంపతుల వ్యాఖ్యలను ఖండించారు. రోడ్డు విస్తరణలో భాగంగా హుజూరాబాద్‌లోని అమరవీరుల స్థూపాన్ని కూల్చాలని మున్సిపాల్టీ తీర్మానించిందనీ, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కూడా దాన్ని ఆమోదించారని తెలిపారు. ఆ స్థూపానికి శిలాఫలకమే లేదనీ, దానిపై ఈటల పేరుండే ప్రశ్నే ఉత్పన్నం కాదని స్పష్టం చేశారు. రూ.20 కోట్లు ఖర్చు చేసి తాను ఈటలను హత్య చేసేందుకు ప్లాన్ చేశానని ఆరోపించడం నిరాధారమని తెలిపారు. ఉద్యమకారుడు బాలరాజును హత్య చేయించింది, ప్రవీణ్ కుమార్‌ను పోలీసులతో హింసించి గుండెపోటుతో చనిపోయేలా చేసింది కూడా ఈటల కాదా? అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ఓడిపోతానని తెలిసే ఈటల తనను అంతమొందించేందుకుకుట్ర పన్నారని కౌశిక్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు.

ముదిరాజ్‌లంటే ఎందుకంత చిన్నచూపు?

ఈటల సతీమణి ముదిరాజ్‌లను ఉద్దేశించి, చిన్నకులంగా సంబోధించి అవమానించిందని కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముదిరాజ్‌లంటే చిన్నచూపు ఉన్నందుకే ఆమె తన కోడలు, అల్లుడిని ముదిరాజ్ నుంచి కాకుండా ఇతర కులాల నుంచి తెచ్చుకున్నారని విమర్శించారు. ఒకప్పుడు ఇల్లు సరిగా లేని ఈటల రాజేందర్‌కు వందల కోట్ల రూపాయలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఆయన్ను ఓడించేంత వరకు విశ్రమించేది లేదని తెలిపారు.

మూతపడిన పాఠశాల తిరిగి ప్రారంభం

ఫలించిన సర్పంచ్, గ్రామస్థుల కృషి

- మల్లారెడ్డిపేట పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేత



నవతెలంగాణ-మునిపల్లి

సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని మల్లారెడ్డిపేట పాఠశాల ఎట్టకేలకు తిరిగి ప్రారంభమైంది. విద్యార్థులు లేరనే కారణంతో ఇటీవల పాఠశాలను మూసివేశారు. పాఠశాలను తిరిగి ప్రారంభించాలని కోరుతూ సర్పంచ్ శివ జ్యోతి ఆధ్వర్యంలో ఈనెల 20న విద్యాదినోత్సవం రోజున గ్రామస్తులు ధర్నా చేశారు. ఈ విషయం నవతెలంగాణ పత్రికలో ప్రచురితం కాగా.. మండల విద్యాధికారి దశరథ్ స్పందించారు. అక్కడ పనిచేసిన ఉపాధ్యాయుడు అరవింద్‌ను మరో పాఠశాలకు తాత్కాలిక సర్దుబాటు చేసినందున.. గ్రామస్థుల కోరిక మేరకు చీలపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ప్రవీణ్ కుమార్‌ను మల్లారెడ్డిపేటలో నియమించి పాఠశాలను తిరిగి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్ మంగళవారం విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలు, పెన్నులు, పలకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివజ్యోతి, మంజీర రైతుసంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, గ్రామ పంచాయతీ పాలకవర్గ వార్డు సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్, కమిషనర్లకు నోటీసులు

నవతెలంగాణ-హైదరాబాద్

హైదరాబాద్ పాతబస్తీలో చార్మినార్ నుంచి హరిబౌలి రోడ్డు వెడల్పు చేసేందుకు 2005లో జారీ చేసిన నోటిఫికేషన్‌కు బదులు తిరిగి కొత్తగా నోటిఫికేషన్ చేస్తామని చెప్పి ఎందుకు చేయలేదో చెప్పాలంటూ గత హైదరాబాద్ కలెక్టర్ ఎల్. శర్మన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, వెంకటేశ్వర్లు జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్‌లకు హైకోర్టు కోర్టు ధిక్కార నోటీసులు జారీ చేసింది. జులై 31న జరిగే విచారణకు స్వయంగా హాజరై వివరణ ఇవ్వాలంది. రోడ్డు వెడల్పు చేసే చర్యల్లో భాగంగా చేపట్టిన భూసేకరణ నోటిఫికేషను సవాలు చేస్తూ కొంత మంది పిటిషన్లు దాఖలు చేస్తే దానిని హైకోర్టు కొట్టివేసింది. దీనిపై పిటిషనర్లు అప్పీల్ దాఖలు చేశారు. దీనిపై డివిజన్ బెంచ్ విచారణ చేపట్టిన సందర్భంగా భూసేకరణ నోటిఫికేషన్లు ఉపసంహరించుకుని తాజాగా నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రభుత్వ ప్లీడర్ చెప్పారు. దీంతో డివిజన్ బెంచ్ అప్పీల్ పిటిషన్‌పై విచారణ మూసేసింది. అయితే, ప్రభుత్వం తిరిగి నోటిఫికేషన్ ఇవ్వడంలేదని, పాత నోటిఫికేషన్ ప్రకారమే భూసేకరణ చేపడుతున్నారని, ఇదికోర్టు ఇచ్చిన హామీని ఉల్లంఘించి కోర్టుధిక్కరణకు పాల్పడుతున్నారంటూ సయ్యద్ జియాఉద్దీన్ హుస్సేనీ తిరిగి హైకోర్టును ఆశ్రయించారు.

హైదరాబాద్ ఐఐటీ వీసీ, రిజిస్ట్రార్‌కు కోర్టు ధిక్కార నోటీసు

నవతెలంగాణ-హైదరాబాద్

కోర్టు ఉత్తర్వులను ఎందుకు అమలు చేయలేదో జులై 14న జరిగే విచారణకు స్వయంగా హాజరై వివరణ ఇవ్వాలని హైదరాబాద్‌లోని ఐఐటీ వీసీ, రిజిస్ట్రార్‌లకు కోర్టు ధిక్కార నోటీసును హైకోర్టు జారీ చేసింది. ముంబైకి చెందిన ధైర్య ఓంప్రకాశ్ ఝుంఝున్వాలా 2020లో ఐఐటీ, హైదరాబాద్‌లో బీటెక్ సీటు వస్తే రూ.1,60,000 కట్టి కాలేజీలో చేరారు. ఆ తర్వాత ముంబై ఐఐటీలో సీటు రావడంతో అక్కడ చేరారు. తాను కట్టిన ఫీజును తిరిగి ఇవ్వాలని పలుమార్లు కోరినా చెల్లించలేదని హైకోర్టును ఆశ్రయించారు. రూ.1,59,000లను 2020 నుంచి 12 శాతం వడ్డీతో కలిపి చెల్లించాలనీ, కోర్టు ఖర్చుల కింద మరో రూ.10వేలు కూడా చెల్లించాలని ఈ ఏడాది ఏప్రిల్ హైకోర్టు తీర్పు చెప్పింది. ఈ తీర్పు అమలు చేయలేదని ఓంప్రకాష్ దాఖలు చేసిన కోర్టు ధిక్కార పిటిషన్‌ను సోమవారం చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ విచారించింది. ప్రతివాదులైన కేంద్ర ఉన్నత విద్యా శాఖ కార్యదర్శి, ఐఐటీ వీసీ, రిజిస్ట్రార్‌లు కోర్టు ఉత్తర్వుల్ని ఎందుకు అమలు చేయలేదో చెప్పాలని ఆదేశించింది. విచారణ జులై 14కి వాయిదా వేసింది.

కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

- జేఏసీ ఆధ్వర్యంలో కేయూ వద్ద ధర్నా

నవతెలంగాణ-కేయూ క్యాంపస్



రాష్ట్రంలోని 13 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మెన్ డాక్టర్ శ్రీధర్ కుమార్‌లోథ్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 13 విశ్వవిద్యాలయాల్లో 1356 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు పనిచేస్తున్నారని, వారందరినీ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.

డిగ్రీ కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకులు, పాలిటెక్నిక్ కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసిన ప్రభుత్వం... యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల్ని చేయకపోవడం బాధాకరమని అన్నారు.

తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులనులందర్నీ రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి ఆర్‌డి ప్రసాద్, కో-చైర్మెన్ జరుపుల చందూలాల్, డాక్టర్ డి.బిక్షపతి, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ కల్పన, స్వప్న, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ మధుసూదన్, డాక్టర్ బి.ప్రియాంక, డాక్టర్ సుకన్య, డాక్టర్ విజయ్‌కుమార్, శశిధర్, డాక్టర్ శ్రీధర్ రావు, రాజన్ బాబు, కవిత తదితరులు పాల్గొన్నారు.

నోబెల్ బహుమతి గ్రహీత, లిథియం బ్యాటరీ సహ సృష్టికర్త జాన్ గూడెనఫ్ కన్నుమూత



ఆస్టిన్ : నోబెల్ బహుమతీ గ్రహీత, లిథియం-అయాన్ బ్యాటరీ సహ సృష్టికర్త జాన్ గూడెనఫ్ వందేళ్ల వయస్సులో మంగళవారం కన్ను మూశారని టెక్సాస్ యూనివర్శిటీ ప్రకటించింది. పునర్వి నియోగపరచదగిన విద్యుత్‌తో సాంకేతిక పరిజ్ఞానాన్ని మార్చిన లిథియం అయాన్ బ్యాటరీని అభివృద్ధిపరచడంలో గూడెనఫ్ కృషి చేసినందుకు 2019లో రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతిని అమెరికన్, జపాన్ శాస్త్రవేత్తలతో పంచుకున్నారు. ఆస్టిన్‌లో ఆదివారం ఆయన కన్నుమూశారని యూనివర్శిటీ ప్రకటించింది. మరణానికి గల కారణమేంటనేది వెల్లడించలేదు. దాదాపు 40ఏళ్ల నుండి టెక్సాస్‌లో ఆయన ఫ్యాకల్టీ సభ్యునిగా వున్నారు. జర్మనీలోని జెనాలో 1922లో జన్మించిన గూడెనఫ్ అమెరికాలో పెరిగారు. చికాగో యూనివర్శిటీ నుండి రసాయన శాస్త్రంలో పిహెచ్‌డి అందుకున్నారు. నోబెల్ అందుకున్న అతిపెద్ద వయస్కుడిగా ఆయన పేరుగాంచారు. '97ఏళ్ళ వరకు జీవిస్తే మీరేదైనా చేయగలరు' అని ఆయన ఒక సందర్భంలో వ్యాఖ్యానించారు. 65ఏళ్ళకే రిటైరవమని తనపై ఒత్తిడి రాలేదని అందుకు తాను సర్వదా కృతజ్ఞుడినని ఒకసారి చెప్పుకొచ్చారు. సెల్‌ఫోన్లు, కంప్యూటర్లు, పేస్‌మేకర్లు నుండి ఎలక్ట్రిక్ కార్ల వరకు లిథియం బ్యాటరీని ఉపయోగించవచ్చు. రీచార్జ్ పోర్ట్‌తో ఈనాడు ఎక్కడికన్నా తీసుకెళ్ళగలిగలా ఫోన్లు, టాబ్లెట్లు, వున్నాయంటే అందుకు సాంకేతిక రంగంలో విప్లవాన్ని తీసుకువచ్చిన గూడెనఫ్ పరిశోధనలే కారణం. లిథియం అయాన్ బ్యాటరీలే మొట్టమొదటి పోర్టబుల్, రీచార్జిబుల్ బ్యాటరీలు. ఇవి అభివృద్ధి చెందడానికి దశాబ్ద కాలంపైగా పట్టింది.

బేతవోలు రామబ్రహ్మంకు సాహిత్య అకాడమీ భాషా సమ్మాన్ అవార్డు



న్యూఢిల్లీ : పశ్చిమగోదావరి జిల్లా నల్లజర్ల గ్రామానికి చెందిన ప్రొఫెసర్ బేతవోలు రామబ్రహ్మంకు సాహిత్య అకాడమీ భాషా సమ్మాన్ అవార్డు వరించింది. ఇటీవల న్యూఢిల్లీలోని రవీంద్ర భవన్‌లో అకాడమీ అధ్యక్షులు మాధవ్ కౌశిక్ అధ్యక్షతన సాహిత్య అకాడమీ ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంప్రదాయ, మధ్యయుగ సాహిత్యంలో ప్రొఫెసర్ బేతవోలు రామబ్రహ్మం చేసిన అమూల్యమైన కృషికి గుర్తింపుగానూ ఆయనకు భాషా సమ్మాన్‌ను ఆమోదించారు. భాషా సమ్మాన్ నగదు బహుమతిగా రూ.లక్ష నగదు, రాగి ఫలకం, ప్రశంసా పత్రం అందజేయనున్నారు. దీనికి జ్యూరీ సభ్యులుగా ప్రొఫెసర్ కెఎస్ రవికుమార్, ప్రొఫెసర్ వీరేష్ బడిగేర్, డాక్టర్ ముక్తేవి భారతి వ్యవహరించారు.

వాగ్నర్‌పై క్రిమినల్ కేసు ఉపసంహరణ ఎఫ్ఎస్‌బీ వెల్లడి

దేశ ప్రజలకు పుతిన్ కృతజ్ఞతలు


మాస్కో : వాగ్నర్ గ్రూపుపైపెట్టిన క్రిమినల్ కేసును రష్యాకి చెందిన ఎఫ్ఎస్‌బీ సెక్యూరిటీ సర్వీస్ ఉపసంహరించుకుందని మంగళవారం రష్యన్ వార్తా సంస్థలు తెలిపాయి. "ప్రత్యక్షంగా నేరానికి పాల్పడేందుకు ఉద్దేశించిన చర్యలను భాగస్వాములు విడనాడినందున" కేసును తొలగించినట్లు రియా వార్తా సంస్థ తెలిపింది.

శనివారం రాత్రి పొద్దు పోయిన తర్వాత కుదిరిన ఒప్పందం మేరకు ఈ తిరుగుబాటులో పాల్గొన్న వారిని ప్రాసిక్యూట్ చేయబోమని క్రెమ్లిన్ తెలిపింది. తిరిగి వారు వారి స్థావరానికి వెళ్ళేందుకు అనుమతిస్తామని తెలిపింది. తిరుగుబాటుకు పాల్పడిన వారిని పుతిన్ రాజద్రోహులుగా పేర్కొంటున్నప్పటికీ ప్రిగోజిన్‌ను, ఆయన అనుచరులను ప్రాసిక్యూట్ చేయరాదని క్రెమ్లిన్ నిర్ణయించింది. సాధారణంగా ప్రభుత్వ వ్యతిరేక నిరసనల్లో పాల్గొనే వారి పట్ల క్రెమ్లిన్ చాలా కఠినంగా వ్యవహరిస్తుంది. సుదీర్ఘకాలం జైలుశిక్షలను ఎదుర్కొంటున్న ప్రతిపక్ష నేతలు కూడా వున్నారు. కానీ ప్రిగోజిన్ మాత్రం ప్రాసిక్యూషన్‌ను తప్పించుకున్నారు.

సాయుధ తిరుగుబాటుకు ప్రయత్నం జరిగిన నేపథ్యంలో ఐక్యతను ప్రదర్శించినందుకు అధ్యక్షుడు పుతిన్ దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియచేశారు. పరిస్థితిని మరీ అధ్వాన్నంగా మార్చి రక్తపాతానికి దారి తీయకుండా సహకరించిన కిరాయి సైనికులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దేశాన్ని కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పునరుద్ఘాటించారు.

కాగా తాను కుట్రకు పాల్పడాలని భావించలేదని, వాగ్నర్ విధ్వంసం కాకుండా నివారించాలన్నదే తన అభిమతమంటూ ప్రిగోజిన్ 11 నిముషాల పాటు గల ఒక ఆడియోను సోమవారం విడుదల చేశారు. "అన్యాయం జరుగుతున్నందున మేం మా ప్రదర్శన ప్రారంభించాం." అని చెప్పారు. తానెక్కడుందీ, తన ప్రణాళికలు ఏమిటి అన్న వివరాలు వెల్లడించలేదు.

కడెం ప్రాజెక్టు వరద గేట్ల ట్రయల్ రన్



నవతెలంగాణ-కడెం

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని కడెం ప్రాజెక్టు వరద గేట్ల ట్రయల్ రన్‌ను మంగళవారం మధ్యాహ్నం సీఈ టి.శ్రీనివాస్, ఎస్ఈ సుశీల్ కుమార్ పరిశీలించారు. ప్రాజెక్టు వరద గేట్ల పనితీరుపై ప్రాజెక్టు ఇతర అధికారులతో కలిసి ట్రయల్ రన్ చేశారు. అనంతరం ప్రాజెక్టు వద్ద జరుగుతున్న 2వ నెంబర్ కౌంటర్ వేట్ మరమ్మతుల పనులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇన్‌చార్జి ఈఈ విఠల్, డీఈ బోజదాస్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల పైసలతో మహారాష్ట్రలో కేసీఆర్ హంగామా : బీజేపీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రజల పైసలతో సీఎం కేసీఆర్ మహారాష్ట్రలో హంగామా చేస్తున్నారని బీజేపీ అధికార ప్రతినిధులు సంగప్ప, విఠల్, కట్టా సుధాకర్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లో వారు మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ కార్లలో ప్రజల సొమ్ముతో డీజిల్ పోసుకొని బీఆర్ఎస్ జెండా కట్టుకుని పోవడానికి సిగ్గులేదా? అని ప్రశ్నించారు. 14 మంది మంత్రులు ఆయన వెంట వెళ్తే రాష్ట్రంలో పాలన పరిస్థితేంటని నిలదీశారు. మంత్రుల్లో కొందరు కేసీఆర్ కుటుంబానికి బానిసలుగా మారారని విమర్శించారు. బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాపై మంత్రి ప్రశాంత్‌రెడ్డి చేసిన ఆరోపణలను ఖండించారు. తెలంగాణ ఉద్యమంలో 1300 మందికిపైగా అమరులైతే కేవలం 600 కుటుంబాలకు మాత్రమే ఆర్థిక సాయం చేశారన్నారు. మిగతా అమరుల కుటుంబాలను ఎందుకు గుర్తించలేదని ప్రశ్నించారు. జానకీపురం సర్పంచ్ నవ్యపై ఎమ్మెల్యే రాజయ్య వేధింపులకు పాల్పడితే కేసీఆర్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. కేసీఆర్ బీసీలకు రూ. లక్ష సాయం పేరుతో మోసం చేస్తున్నారని విమర్శించారు. బీసీల్లో ఎన్నో కులాల వారుండగా కొందరికే లక్ష రూపాయల ఆర్థిక సహాయం ఇస్తారని ప్రశ్నించారు.